




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 141 వెల : 4 మంగళవారం 06 మే 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటికీ పరిచయం చేయాలి



- ☛మిస్ వరల్డ్ పోటీలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- ☛మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ఈ ప్రపంచ స్థాయి పోటీల నిర్వహణ
- ☛కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశం
- ☛ప్రపంచ వ్యాప్తంగా పాల్గొననున్న 116 దేశాలకు చెందిన యువతులు
- ☛దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు 3 వేల మంది మీడియా ప్రతినిధులు
- ☛అతిథులను తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలన్న సీఎం

**హైదరాబాద్, మే 05:** తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటికీ పరిచయం చేయాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ఈ ప్రపంచ స్థాయి పోటీల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారికి తెలంగాణ ఆతిథ్యం ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ నెల 10 వ తేదీ నుంచి తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కాబోతున్న మిస్ వరల్డ్ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోటీదారులతో పాటు దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు 3 వేల మంది మీడియా ప్రతినిధులు, అతిథులకు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలన్నారు. పోటీలు పూర్తయ్యేంత వరకు ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. పర్యాటక శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. అధికారులందరూ వివరాలు 2లో



## తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా...

- ☛రోడ్డు కనెక్టివిటీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- ☛రూ.3,900 కోట్ల విలువైన పనులకు ప్రారంభం
- ☛నీటి సంరక్షణ పథకాలతో రైతులకు మేలు
- ☛ఈ దశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి
- ☛కాగజ్‌నగర్ వేదికగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మే 05:** తెలంగాణలో రోడ్ల అభివృద్ధి బాధ్యత తనదని.. అయితే నీటి సంరోణ ద్వారా భవిష్యత్ తరాలకు మనం నీటి నిల్వలు అందించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బాధ్యతను స్వీకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి గడ్కరీ కోరారు. విదర్భ ప్రాంతంలో నీటి నిల్వల ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించామని అన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో

## తెలంగాణలో పలుచోట్ల భూకంప్రనలు



**హైదరాబాద్, మే 05:** తెలంగాణలో పలుచోట్ల భూకంప్రనలు చోటు-చేసుకున్నాయి. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్ పై 3.2 నమోదు అయినట్లు-అధికారులు తెలిపారు. వివరాలు 2లో

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణాలు

- ☛ఇవన్నీ ప్రభుత్వ హత్యగానే గుర్తించాలి
- ☛ఎక్కడా ముందుకు సాగని ధాన్యం కొనుగోళ్లు
- ☛అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనాలి
- ☛అందాలపోటీపై ఉన్న శ్రద్ధ రైతులపైనా పెట్టండి
- ☛బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**/సిద్దిపేట,మే5:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మరణాలకు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి బాధ్యులని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గు చేటుని వివరాలు 2లో



## ప్రధాని మోడీకి పుతిన్ ఫోన్

- ఉగ్రవాదంపై పోరులో అండగా ఉంటామని హామీ
- మోడీతో రక్షణశాఖ కార్యదర్శి అత్యవసర భేటీ

**/న్యూఢిల్లీ,మే5:** భారత్-పాక్ ఉద్రిక్తల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్ ద్వారా సంభాషించారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన పుతిన్, ఉగ్రవాదంపై భారత్ జరుపుతోన్న పోరాటంలో తమ పూర్తిమద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇరుదేశాల మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలపేతం చేసేందుకు కట్టు-బడి ఉన్నామని మోదీ, పుతిన్ పునరుద్ఘాటించారు. మే 9న రష్యా విక్టరీ డేను నిర్వహించుకోనుంది. దీనిపై అధ్యక్షుడికి మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ ఏడాది వివరాలు 2లో

## ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది

- ☛ఉద్యోగాల నియమకాలు..కొత్త బస్సుల కొనుగోళ్ల చేశాం
- ☛అనేక బకాయిలను కూడా చెల్లించి మేలు చేశాం
- ☛ఇప్పుడు సమ్మెతో మళ్లీ వెనకపడేయవద్దు
- ☛ఆర్టీసీ కార్మిక సంఘాలకు మంత్రి పొన్నం సూచన



**/హైదరాబాద్,మే5:** కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని ,ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సీసీఎస్, పీఎఫ్ పైసలు వాడుకున్నారని విమర్శించారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసి గాడితో పడుతున్న సమయంలో ఆర్టీసీ సమ్మె ప్రతిపాదన సరికాదని అన్నారు. సోమవారం

## గవర్నర్‌తో బిసి సంఘాల భేటీ

- బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదించినందుకు గవర్నర్‌కు ధన్యవాదాలు



**/హైదరాబాద్, మే 05:** బిసి సంఘాల నేతలు సోమవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను రాజ్‌భవన్‌లో కలిశారు. అసెంబ్లీ ఆమోదించిన బిసి రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపినందుకు గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోని బిసి సంఘాల ప్రతినిధుల బృందం గవర్నర్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో జరిగిన కులగనణ, అసెంబ్లీలో బిసి రిజర్వేషన్లపై వివరాలు 2లో

## మాక్ డ్రిల్స్ నిర్వహించండి..

☛ రాష్ట్రాలకు కేంద్రం సూచన



**న్యూఢిల్లీ,మే5:** పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్థాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల దృష్ట్యా కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. అన్ని రాష్ట్రాల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని కేంద్రం సూచించింది.బుధవారం అన్ని రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించాలని ఆదేశించింది. భద్రతా సన్నద్ధతపై పౌరులకు అవగాహన కల్పించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పేర్కొంది. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో తెలపాలని సూచన చేసింది. స్వీయ రక్షణపై విద్యార్థులు, పౌరులకు అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది. వైమానిక దాడులపై అవగాహన కల్పించాలని తెలిపింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## తెలంగాణలో పలుచోట్ల భూకంప్రనలు

(మొదటి పేజీ తరువాయి)

కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో భూమి కంపించినట్లు- సమాచారం అందుతోంది. ఈ భూకంప్రనలు కరీంనగర్, వేములవాడ, సిరిసిల్ల సుల్తానాబాద్ లో వచ్చినట్లు- తెలుస్తోంది. అలాగే నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, కడెం, జన్నారంలో కూడా భూమి కనిపించినట్లు- తెలుస్తోంది. భూమి ఒక్కసారిగా ప్రకంపించడంతో ఇళ్లలో నుంచి ప్రజలు బయటికి పరుగులు తీశారు. అయితే ఆస్థి, ప్రాణ నష్టం లాంటి సంఘటనలు జరగలే దు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రధాని మోడీకి పుతిన్ ఫోన్

(మొదటి పేజీ తరువాయి)

రెండుదేశాల మధ్య వార్షిక సదస్సు భారత్‌లో నిర్వహించనున్నారు. అందుకోసం మన ప్రధాని ఆహ్వానం పలకగా.. పుతిన్ అంగీకరించారు. ఈ విషయాలను మన విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇదిలావుంటే పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ సంబంధాలు భగ్గుమన్నాయి. అలాగే తదుపరి చర్యలపై కేంద్ర ప్రభుత్వం పలు కీలక భేటీలు నిర్వహిస్తోంది. ఈ సమయంలో ప్రధాని నరేంద్రమోదీతో రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ భేటీ- అయ్యారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ భేటీ- జరిగింది. ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. లక్ష్యా లు, దాడి సమయం అవి నిర్ణయిస్తాయని అప్పుడు సీసీఎస్ వెల్లడించింది. ఇటీవల సన్నద్ధతలో భాగంగా యూపీలోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది. ఇక వరుసగా నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి, తర్వాత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్.. మోదీతో భేటీ- అయ్యారు. ఈ క్రమంలో రక్షణశాఖ కార్యదర్శి సమావేశం కావడం ప్రాధాన్యం సంతరిం చుకుంది. ఉగ్రదాడి తర్వాత భారత్ ఇప్పటివరకు సైనికంగా బదులివ్వకపోయినా.. పాకిస్థాన్‌ను అన్నివైపుల నుంచి దిగ్బంధి స్తోంది. సింధునది జలాలను అడ్డుకోవడం ద్వారా ఇప్పటికే పొరుగుదేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయగా తాజాగా.. బగలిహార్ జలాశయం నుంచి నీటి సరఫరాను భారత్ నిలిపివేసింది. విద్యుదుత్పత్తికి ఉద్దేశించిన ప్రాజెక్టు నుంచి నీరు వదలకపోవడం వల్ల పాక్‌లోని పంజాబ్ ప్రావిన్సుకు సాగునీరు నీరందడం లేదు.

## రసాయన ఎరువుల వాడకం తగ్గాలి

- భూసారాన్ని పెంచితేనే మనుగడ
- ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి
- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో తుమ్మల

**వికారాబాద్,మే5:** వ్యవసాయంలో మరిన్ని మార్పులు రావాలని,రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అధికా ఉత్పత్తి పేరుతో భూసారం దెబ్బతీస్తున్నారని అన్నారు. దీనిపై రైతులు ఆలోచన చేయాలని అన్నారు. భూసారం దెబ్బతింటే ఏ మందూ పనిచేయదని అన్నారు. రైతు వేదికలో..'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే కార్యక్రమాన్ని మంత్రితుమ్మల సోమవారం తుమ్మల ప్రారంభించారు. సభాపతి ప్రసాద్ కుమార్, వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండ రెడ్డిలతో పాటు- ధరూర్ క్లస్టర్ పరిధిలోని రైతులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ సన్నద్ధంలో భాగంగా శాస్త్రవేత్తలు రైతులను సమాయత్తం చేశారు. వరి సాగులోనూ పాక్షికంగా ఆరుతడి విధానం పాటించాలని తుమ్మల అన్నారు.



యూరియా అధికంగా వాడి, మనల్ని పోషించే భూతల్లిని నాశనం చేయొద్దని సూచించారు. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టిం చుకోలేదని విమర్శిం చారు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్ళీ పునరుద్ధరించనుందని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తోంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో దీని సాగు పెరగాలి. ఇప్పుడు అన్ని జిల్లాల్లో ఈ పంట సాగుకు అనుమతి ఉంది. ఆయిల్‌పామ్‌లో మూడేళ్ల పాటు- అంతర పంటలు కూడా వేసుకోవచ్చు. గతంలో ఈ పంట దిగుబడి ఆరేళ్లకు వచ్చేది.. ఇప్పుడు మూడేళ్లకే వస్తోంది. దీని సాగుతో నెలకు రెండుసార్లు జీతం వచ్చినట్లు- రైతులకు ఆదాయం వస్తుంది. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్లీ పునరుద్ధరించనుంది. ఖజానా ఖాళీగా ఉండటం వల్ల కొన్ని ఆలస్యం అవుతున్నాయని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటికీ పరిచయం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలన్నారు. ప్రతి కార్యక్రమానికి ప్రత్యేకంగా ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. మే 10వ తేదీన సాయంత్రం హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్‌వరల్డ్ ప్రారంభోత్సవం నుంచీ 31వ తేదీన జరిగే గ్రాండ్ ఫినాలే వరకు ప్రతి కార్యక్రమం విజయవంతంగా సాగాలన్నారు. మిస్ వరల్డ్ కార్యక్రమానికి వచ్చే విదేశీ అతిథులు బస చేసే హెూటళ్లతో పాటు హైదరాబాద్‌లో వారు పర్యటించనున్న చార్మినార్, లాడ్‌బజార్, చౌమహల్లా ప్యాలెస్, సెక్రటేరియట్ తెలంగాణ తల్లి వంటి ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు. వారికి అవసరమైన రవాణా, వసతులు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఉండాలన్నారు. మహిళా సాధికారతను చాటిచెప్పేలా రాష్ట్రంలో ఐకేపీ మహిళలు నిర్వహిస్తున్న డ్వాక్రా బజార్ సందర్శనతో పాటు, ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ సెమీఫైనల్స్ తిలకించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. హైదరాబాద్లో మిస్ వరల్డ్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు అంతరాయం రాకూడదన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా గ్రేటర్ సిటీ పరిధిలో ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్ఎంసీతో పాటు హైడ్రా విభాగాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ రంగాల్లో ప్రముఖులను ప్రభుత్వం తరఫున మిస్ వరల్డ్ 2025 ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, కస్తూరిబా పాఠశాలలకు చెందిన విద్యార్థులను కూడా ఒకరోజు మిస్ వరల్డ్ వేడుకలు చూపించాలన్నారు. వేడుకలు జరిగే రోజుల్లో హైదరాబాద్ అంతటా మిస్ వరల్డ్ సందడి కనిపించేలా తోరణాలు, లైటింగ్, హోర్డింగ్‌లతో పాటు సిటీలోని ముఖ్యమైన జంక్షన్లు, చారిత్రక ప్రదేశాలను అందంగా అలంకరించాలన్నారు. ఈ సమీక్షాలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, రాష్ట్ర డీజీపీ జితేందర్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, ఏడీజీపీ స్టీఫెన్ రవీంద్రతో పాటు అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా...

(మొదటి పేజీ తరువాయి)

రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు.ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు- చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయరహదారులు ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని, తనకు 13 డాక్టరేట్లు ఉన్నాయని.. తాను ఇంజనీరును కానని, అయినా 13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమస్యలు అర్థం చేసుకునే రోజు వచ్చిందని అన్నారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని అన్నారు. భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం చేస్తామని చెప్పారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మిస్తామన్నారు. నాగపుర్ నుంచి విజయవాడ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టినట్లు- తెలిపారు. జగిత్యాల- కరీంనగర్ హైవే విస్తరణ వేగవంతం చేస్తామని, వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులే దేశాభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ సందర్భంగా అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు నిర్మిస్తున్నాం. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టాం. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నాం. నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టాం. తెలంగాణ-మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుంది. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. జగిత్యాల-కరీంనగర్ హైవే విస్తరణ పనులను త్వరలోనే చేపడతాం. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టాం. అంబర్‌పేట్‌లో నిర్మించిన పైవంతెనను ఇవాళే ప్రారంభించు కోనున్నాం. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాలి. వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు. స్మార్ట్ సీటీలు కాదు...స్మార్ట్ విలేజ్‌లను తీర్చి దిద్దుతున్నామని చెప్పారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో రెండులక్షల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ కోసం రాబోయే రోజుల్లో లక్ష కోట్లు- ఖర్చు చేస్తామని చెప్పారు. గడ్చిరోలీ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. రైతులు ఆత్మహత్యచేసుకున్న విదర్భలో తాము పనిచేశామని చెప్పారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలన్నారు. వెనుకబడిన జిల్లాలో అభివృద్ధి కోసం మేం పనిచేస్తున్నాం. అమృత్ సరోవర్ పేరుతో నీటి నిల్వలు పెంచుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే మేం నీటి నిల్వలు పెంచేందుకు సిద్ధం. తెలంగాణలో కూడా అలా నీటి సరస్సులను గుర్తిస్తే మేం అభివృద్ధి చేస్తాం అని గడ్కరీ హామీ ఇచ్చారు. మీ సమస్యలను అర్థం చేసుకునే అవకాశం వచ్చింది. రోడ్డు బాగుంటేనే అమెరికా ధనిక దేశం అయింది. తెలంగాణలో కూడా రోడ్లు బాగుంటేనే ధనిక రాష్ట్రం అవుతుందన్నారు. నీరు, ఇంధనం, రవాణా, కమ్యూనికేషన్, ఏఐతో ఏ ప్రదేశమైనా అభివృద్ధి జరుగుతోంది. .శ్రీనగర్, జమ్మూలో36 టన్నెల్స్ నిర్మిస్తున్నాం. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం, ఆర్ఎస్ఎస్ లో ఉన్నప్పుడు ఆదివాసీలతో కలిసి పనిచేశాం. యువకులకు ఉద్యోగాలు, రైతులకు మద్దతు ధర దక్కాలి. జగిత్యాల వరంగల్ హైవేకు రూ.1000 కోట్లు- కేటాయించాం అని నితిన్ గడ్కరీ అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపీ గోడం నగేశ్, వంశీ, ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, పాల్వాయి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరణాలు

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం నాడు హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను పరామర్శించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ, అన్నదాతల ఆవేదనపై లేకపోవడం సిగ్గుచేటని విమర్శిం చారు. అందాల పోటీలపై పోటీపడి సమీక్షలు నిర్వహిస్తున్న నాయకులకు, కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పకూలుతున్న రైతన్నల గుండె కోత వినిపించడం లేదా? అని ప్రశ్నించారు.సాగునీళ్లు అందించడంలో, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో, కొనుగోలుచేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యం కొనలేదని.. రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తూ రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు. ధాన్యం కుప్పలపైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ 15న జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం దూలూరు వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో జలపతిరెడ్డి అనే రైతు మృతి చెందాడని, ఏప్రిల్ 21న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో హనుమండ్ల ప్రేమలత అనే మహిళా రైతు హఠాన్మరణం చెందిందని, ఏప్రిల్ 22న మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మదనతుర్తి కొనుగోలు కేంద్రంలో బిర్రు వెంకన్న ప్రాణాలు కోల్పోయాడని, ఏప్రిల్ 26న సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు కొనుగోలు కేంద్రంలో ధాన్యం నేర్పుతూ చింతకింది హనుమయ్య కుప్పకూలాడని తెలిపారు. ధాన్యపు రాశులే సాక్ష్యంగా, కొనుగోలు కేంద్రాల్లోనే జరుగుతున్న ఈ రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని ఆరోపించారు. ఇవి సహజ మరణాలు కావు, ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవే అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఈ మరణాలకు బాధ్యులు అని అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం, వారి ప్రాణాల మీదకు తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు నీళ్లు అందించడంలో వైఫల్యం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేయడంలో వైఫల్యం, కాంటాలు పెట్టడంలో వైఫల్యం, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం, బడాయిగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యమని హరీశ్‌రావు అన్నారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటని విమర్శించారు. రైతులు ప్రాణులు కోల్పోతుంటే ఏం ముఖం పెట్టుకొని వేడుకలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈదురుగాలులు, అకాల వర్షాలతో రైతులు దినదినగండంగా గడుపుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని హరీశ్‌రావు అన్నారు. ఒక వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం.. మరోవైపు అకాల వర్షాలతో రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పినందుకు, ఇంకెందుకో తెలియదు గానీ ప్రకృతి పగ పట్టినట్టుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టారని.. పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రం ధాన్యం కొనుగోళ్ల పక్రియ ప్రహసనంగా మారిందని అన్నారు. ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వలేదు.. నాణ్యమైన కరెంటు ఇవ్వలేదు.. నీళ్లు ఇవ్వలేదు.. పండిన పంటను కూడా కొనడం లేదు అని విమర్శించారు. రుణమాఫీ జరిగిన రైతులు వివరాలతో కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు- చేయాలని సూచించారు. 25 శాతం మందికి రుణమాఫీ చేసి పూర్తి రుణమాఫీ జరిగిందని ప్రచారం చేసుకోవడం దుర్మార్గమని అన్నారు. మరికొన్ని చోట్ల దొంగల బెడద కూడా రైతన్నకు నిద్ర లేకుండా చేస్తున్నదని హరీశ్‌రావు అన్నారు. ఇంటిని వదిలి, రోజుల తరబడి రైతులు వరి కుప్పలపై టార్పాలిన్ కవర్లు కప్పి అక్కడే కాపలా కాస్తున్న పరిస్థితి ఉందని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నదాతలకు కన్నీళ్లు పెట్టిస్తున్నదని అన్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే సకాలంలో కొనుగోళ్లు చేపట్టకపోవడం నిరాశలోకి నెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పత్తి రైతులకు ప్రభుత్వం మోసం చేసింని అన్నారు. ఈఈఒ అధికారులతో కలిసి పత్తి రైతులను ముంచి 3500 కోట్ల కుంభకోణం చేశారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రశ్నించిన తర్వాత విజిలెన్స్ ఎంక్వయిరీ వేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం సహా, రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నా పాలకుల్లో మాత్రం ఎలాంటి చలనం లేదని మండిపడ్డారు.

## ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది

(మొదటి పేజీ తరువాయి)

మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన వారిలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ టీఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వర్థామరెడ్డి, ఎన్ఎంయూ జనరల్ సెక్రెటరీ నరేందర్, కార్మిక సంఘ్ జనరల్ సెక్రెటరీ ఎర్ర స్వామి కుమార్ , ఎస్టీఎంయూ జనరల్ సెక్రెటరీ పున్న హరికృష్ణ, తదితరులు ఉన్నారు. ఆర్టీసీ సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఆర్టీసీ సంఘాల నేతలు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లా డారు. ఆర్టీసీ సమస్యలపై ఉద్యోగులు ఎప్పుడైనా తనను కలవవచ్చని.. వారికి తానెప్పుడు అందుబాటులోనే ఉంటానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సమస్యలు పరిష్కరించడానికి తాను, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల కోసం తమ కార్యాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం , ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని..సమస్యలు పరిష్కారమవుతున్నాయని చెప్పారు. సమ్మె చేయొద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వంలో ఆర్టీసీ అభివృద్ధి కోసం 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామని.. ఒక్కరినైనా ఇబ్బంది పెట్టలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు 2013 నుంచి చెల్లించాల్సిన బాండ్ రూ.400 కోట్లు చెల్లించామని తెలిపారు. 2017 ప్రకారం పే స్కేల్ 21 శాతం ఇచ్చామని..సంవత్సరానికి రూ.412 కోట్ల భారం తమ ప్రభుత్వంపై పడుతోందని చెప్పారు. పీఎఫ్ ఆర్గనైజేషన్ సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.1039 కోట్లు చెల్లించామని వెల్లడించారు. నెలవారీ పీఎఫ్ కంట్రిబ్యూషన్ జనవరి-2024 నుంచి క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీఎస్

## గవర్నర్‌తో బిసి సంఘాల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఏకగ్రీవంగా చేసిన బిసి బిల్లు, ఇటీవల కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా జనాభా లెక్కలలో సమగ్ర కులగణను చేపట్టాలని నిర్ణయించడం తదితర అంశాలపై గవర్నర్‌తో జరిగిన భేటీలో ప్రధానంగా చర్చకు వచ్చినట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా వెల్లడించారు. జాతీయ స్థాయిలో కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించాడాన్ని అభినందిస్తూ ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర క్యాబినెట్ గవర్నర్ ద్వారా బిసి ప్రతినిధుల బృందం ధన్యవాదాలు తెలిపినట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో బిసి ఉద్యమం రోజురోజుకు బలపడుతున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వంతో గవర్నర్ తమ విశిష్ట అధికారాలను ఉపయోగించి 42 బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందేలా, దేశంలోని సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేసేలా, కేంద్రంలో ఓబిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేసినట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. గవర్నర్‌ని కలిసిన ప్రతినిది బృందంలో బిసి కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బిసి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, బిసి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్ తదితరులు ఉన్నారు. ఇబిసి సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు వల్లపు రెడ్డి రవీందర్ రెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం గవర్నర్‌ను కలిసి అగ్రవర్ణ పేదల అభ్యున్నతికి ఇబిసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరింది. రాష్ట్రంలో అగ్రకులాల్లో 90 శాతం కుటుంబాలు పేదరికంలో మగ్గుతూ దారిద్రంలో

# పదో తరగతి ఫలితాల్లో తూము శ్రేయాన్ రాష్ట్రస్థాయి ప్రతిభ



**అశ్వాపురం, మే 05(న్యూస్ 9):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామానికి చెందిన తూము శ్రేయాన్ పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచాడు. 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించి భద్రాచలం డివిజన్‌లో టాపర్‌గా నిలిచాడు. సారపాకలోని ప్రగతి స్కూల్‌లో చదివిన శ్రేయాన్ చిన్నప్పటి నుంచే చదువుల్లో చురుగ్గా ఉండేవాడు. తల్లిదండ్రులు సరిత, శ్రీనివాస్‌ల ప్రోత్సాహం, పట్టుదల, క్రమశిక్షణతో ఈ విజయం సాధించాడు. రాష్ట్ర స్థాయిలో రికార్డు స్థాయిలో మార్కులు సాధించడం గ్రామస్థులకు గర్వకారణంగా నిలిచింది. శ్రేయాన్ యొక్క నిరంతర శ్రమ, పట్టుదల, ఉపాధ్యాయుల మార్గదర్శనం విజయానికి తోడ్పడ్డాయి. గ్రామస్థులు, బంధువులు, స్నేహితులు, ప్రగతి స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు శ్రేయాన్‌ను అభినందించారు.

## ఇంక్లైన్ గని పై ఫిట్ సెక్రటరీ వాసర్ల జోసెఫ్ ఆధ్వర్యంలో

**24 గంటలు అత్యవసర సేవలకు అంబులెన్స్ ను వెంటనే ఏర్పాటు చేయాలని గని మేనేజర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది.**



**5బిమే న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ఎవరైనా అస్వస్థతకు గురైనప్పుడు, మరియు ప్రమాదం జరిగినప్పుడు కానీ వెంటనే హాస్పటల్ కు చేరవేయలేక అంబులెన్స్ వచ్చేవరకు వేచి చూడడం జరుగుతుందని ,బాదితుడిని 30 నిమిషాలు ఆలస్యంగా హాస్పిటల్ కి తరలించడం ద్వారా సరైన సమయంలో బాధితునికి చికిత్స చేయలేకపోతున్నారని . చికిత్స అందలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులను దృష్టిలో పెట్టుకొని వెంటనే గనిపై ఏర్పాటు చేసి మూడు షిఫ్టులలో అంబులెన్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు... ఇంకా ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు మోదంపల్లి రాజేశం పల్లె సురేందర్ చంద్రు శ్రీనివాస్ అంబటి శ్రీనివాస్ ఆకారపు వంశీ మీనుగు సురేష్ మాదాసు శ్రావణ్ కోటిలింగం మహేష్ తో పాటుకార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# టిడిపి నాయకులు మేశపం ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలు



**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** తెలుగు దేశం పార్టీ నాయకులు మేశపం ప్రభాకర్ జన్మదిన వేడుకలను బద్రి గారి షాప్ నందు కూటమి నాయకుల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలియచేసారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల ప్రముఖులు పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు ఆత్మీయులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయటం జరిగింది.

# రైతు సమస్యల శాశ్వత పరిష్కారానికే భూ భారతి : కలెక్టర్ విజయేందిర బోయి



**మూసాపేట(మహబూబ్ నగర్) :** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహించే రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా సోమవారం మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట్ మండలం చక్రాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, తుంకినిపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు .రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం వంటి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు.వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ , అధికారులు, రైతులు పాల్గొన్నారు .

# గోదావరిఖని లైబ్రరీలో చదువుతున్న నిరుద్యోగ యువకులకు 50 వేల రూపాయలు పుస్తకాలు కొనిచ్చిన దేవపాక రఘు



**గోదావరిఖని (న్యూస్ 9):** జీనియస్ పబ్లికేషన్స్ అధినేత శ్రీ రఘు దేపాక వారి కుమారుడు మరియు కూతురు గార్ల అన్నప్రాసన కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక గోదావరిఖని ప్రభుత్వ లైబ్రరీలో గ్రూప్స్ మరియు ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న స్థానిక నిరుద్యోగ యువతకోసం యాభై వేలు (50000)రూపాయలు విలువచేసే పుస్తకాలను లైబ్రరీ కీ ఉచితంగా అందచేశారు. ఈసందర్భంగా రఘు దేపాక మాట్లాడుతూ అందరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు. వీలైతే ఇంకా పుస్తకాలు మరిన్నీ పుస్తకాలు అందచేస్తానని తెలిపారు. సీనియర్ పాఠకుడు,సామాజిక వేత్త గడ్డం మధు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జీనియస్ పబ్లికేషన్ ఫౌండర్ రఘు దేపాక , సుఖేష్ గౌడ్,నదీమ్ (ఎకానమీ ఫ్యాకల్టీ ), విష్ణు (కరెంట్ ఎఫైర్స్ మల్టీమీడియా ఫాకల్టీ ),గ్రూప్ 2 ర్యాంకర్ ధన్ సింగ్ రాథోడ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఈర్ల రమేష్ మరియు గడ్డం మధు మరియు గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడ్డం మధు మరియు పాఠకులు జీనియస్ పబ్లికేషన్స్ అధినేత రఘు దీపాక నీ ఘనంగా సన్మానించారు.

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులు ఆందోళన కార్యక్రమం.

**నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలో యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితుల ఇళ్ళు నిర్మాణ కాంట్రాక్టర్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్..**



**దామరచర్ల 05 మే,( న్యూస్ : 9 )** నల్గొండ జిల్లా దామరచర్ల మండలం మోదుగుల కుంట తండా మరియు కపుర తండా గ్రామస్తులు ఆందోళన కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. నల్లగొండ దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో గల యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం కొరకు గతంలో పరిసర గ్రామ ప్రాంతాల నుండి రైతులకు సంబంధించిన పలువురు నుండి భూసేకరణ నిర్వహించడం జరిగింది. ఈ భూసేకరణ కారణంగా నిరాశ్రయులైన వారికి పునరావాసం మరియు పునస్థాపన కల్పించడానికి రిహాబిలేషన్ మరియు రీ సెటిల్మెంట్ చట్టం 2013 ద్వారా గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించబడిన ఈ పరిశ్రమ నిర్మాణం కొరకు భూమి కోల్పోయిన బాధితులకు 2020/2021 వ,సంవత్సరంలో మొత్తం 180 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు మంజూరు చెయ్యగా వాటిని లబ్ధిదారులకు అందించకుండా తండా వాసులైన గిరిజనులతో పాటుగా ఇతరులను మోసం చేయడం జరిగిందని తీవ్రంగా ఆవేదన చెందుతూ.... అగ్రిమెంట్ ప్రకారం హామీ ఇచ్చిన మాజీ గ్రామ సర్పంచ్ తోపాటుగా వారి కుటుంబ సభ్యులు కలసి గ్రామ ప్రజలను మోసం చేసి డబుల్ బెడ్ రూమ్ కాంట్రాక్ట్ దక్కించుకున్నారని తీవ్రమైన ఆరోపణలు చేస్తూ వెంటనే విడుదలైన ఆ 180 ఇండ్లను లబ్ధిదారులకు అందజేసి లబ్ధిదారులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ... ప్రస్తుతం పూర్తయిన 101 ఇళ్లకు ఒక్కొక్క ఇంటి లబ్ధిదారుల నుంచి అక్రమంగా 5,500 రూపాయలను వసూలు చేసిన సదరు కాంట్రాక్టర్ పై సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులు తగిన విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే ఒక్కొక్క లబ్ధి దారునికి రావలసిన మొత్తం నగదు 5,04,000/-.లలో కొంత మంది లబ్దిదారులకు ఒక్కొకరికి 4,00,000/- లుగా అందజేసి మిగిలిన ఒక లక్ష 4 వేల రూపాయలను దోచి వేయడం జరిగిందని న్యాయపరంగా వారికి రావలసిన మిగిలిన మొత్తం1,09,500/-( ఒకొక్క ఇంటికి 5,500ం1,04,000) రావలసిన మొత్తం డబ్బులను తిరిగి అడిగితే మాపై ఎదురు దాడికి తెగబడుతున్నారని, అలాగే మీకు దిక్కున చోట చెప్పుకోండని బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపణలు చేయడం జరిగింది.గతంలో నల్గొండ జిల్లా కలెక్టర్ మరియు మిర్యాలగూడ సబ్- కలెక్టర్,తాహసిల్దార్ తదితర అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న కూడా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్న సంబంధిత గ్రామ ప్రజలు తెలియజేయడం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి సదరు కాంట్రాక్టర్ పై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోని అన్యాయానికి గురైన లబ్ధిదారులకు న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ అంశంపై తగిన న్యాయం జరగకపోతే నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట న్యాయం జరిగే వరకూ ఆందోళన కార్యక్రమాలను నిర్వహించటానికి సైతం వెనకాడబోమని హెచ్చరించడం జరిగింది

# రైతులను రాజును చేయడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్మన్న ఎమ్మెల్యే నాగరాజు గారు.

**రైతులకు శాస్త్రవేత్తలతో అవగాహన కల్పిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గార్లకు కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు గారు.**





**హనుమకొండ జిల్లా.** హనుమకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని నరసింహులగూడెం గ్రామం నందు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన విశ్వ విద్యాలయం వరంగల్ వారి ఆధ్వర్యంలో రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం ద్వారా రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:-...మన ప్రజా ప్రభుత్వం లో రైతును రాజు చేయడం లక్ష్యంగా అన్నదాతలకు అవగాహన కార్యక్రమం రాష్ట్ర వ్యాపంగా నిర్వహిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి గారికి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారికి రైతుల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు చెప్పే అవగాహన అంశాలు విషయాలు తప్పకుండా పాటించాలని అలాగే తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చును తగ్గించండి. అనవసరం మేరకు రసాయనాలను వినియోగించండి. నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి. రశీదులను భద్రపరచండి కష్టకాలంలో నష్టపరిహారానికి ఉపయోగ పడుతుంది. సాగు నీటిని ఆదా చేయండి భావి తరాలకు అందించండి. పంట మార్పిడి పాటించండి సుస్థిరా ఆదాయాన్ని పొందండి. చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి. అనే అంశాలను తప్పకుండా రైతులు పాటించాలని కోరారు...తొలుత ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన విశ్వ విద్యాలయం వారి సూచనలతో పంట మార్పిడి తో అత్యధిక దిగుబడి సాధించిన రైతులు దేవేందర్, భాస్కర్, వీరారెడ్డి గార్లను ఎమ్మెల్యే నాగరాజు గారు శాలువాతో ఘనంగా సన్మానించారు...ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఉమారెడ్డి, అశ్విని, డీఏవో రవీందర్ సింగ్, ఉద్యానవన అధికారి సుస్మిత, టెక్నికల్ అధికారిక కమలాకర్ ఎమ్మార్వో విక్రమ్, ఎంపీడీవో రఘుపతి రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ సునీల్ కుమార్ స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు గడ్డం సాయి, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట్ట మహేష్ గౌడ్, పోలపల్లి బుచ్చిరెడ్డికాంగ్రెస్‌నాయకులుకార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు....

# రైతుల భూ సమస్యలను తీర్చడానికి తీసుకొచ్చిన గొప్ప చట్టం భూ భారతి చట్టమన్న ఎమ్మెల్యే నాగరాజు గారు

**భూభారతి చట్టంలోని అప్పీలు ద్వారా భూ సమస్యలకు పరిష్కారన్న ఎమ్మెల్యే నాగరాజు గారు.ప్రజా ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనలో భాగంగా రైతుల కోసం గ్రామాలకు తరలివచ్చిన అధికారులు**




**వరంగల్ జిల్లా..**భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి, సోమవారం మండలంలోని బండవుతాపురం, కొత్తపల్లి గ్రామాల్లో జరిగిన రెవిన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గారితో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు..భూ భారతి రెవెన్యు సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు గారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ: గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారని వేల ఎకరాల భూములు గల్లంతయ్యాయని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురానున్న భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు..గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి అవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల జూన్ 2 న పట్టా పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే నాగరాజు సభ ముఖంగా తెలిపారు...అలాగే మీకు ఏ సమస్య నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు గారు తెలిపారు...

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయసాగర్, మార్కెట్ ఛైర్మన్ వెంకటయ్య మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దు సత్యం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజిరెడ్డి, గ్రామ పార్టీల అధ్యక్షుడు దశరథం, రెవిన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరలు పాల్గొన్నారు.....

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అకాల వర్షానికి నష్టపోయిన మామిడి తోట తీవ్ర నష్టం.







**రైతులను ఆదుకోవాలి. రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ అందించాలని నంగునూరు మండలంలో దర్గా పల్లిలోఅకాల వర్షానికి నష్టపోయిన మామిడి తోటలను పరిశీలించిన మాజీ మంత్రి హరీశ్ రావు.**

**సిద్దిపేట జిల్లా :** హరీశ్ రావు కామెంట్స్:సిద్దిపేట నియోజకవర్గంలో 1,800 ఎకరాలలో మామిడి పంట నష్టం జరిగింది.వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ శాఖ, రెవెన్యూ శాఖ, అధికారులు ఎన్యుమరేషన్ చేసి తక్షణమే సహాయం అందించాలి. రైతులు ఇప్పటికే పంట నష్టపోయి తీవ్ర ఆందోళనలో ఉన్నారు. వెంటనే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి. రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రిని కోరుతున్నానుముఖ్యంగా పండ్ల తోటలు, మామిడి తోట రైతులు తీవ్రంగా నష్టపోయారు. తీవ్రమైన గాలితో కూడిన వర్షం రావడం వల్ల మామిడి పంట 1800 ఎకరాల్లో నష్టపోయింది.గత నెలలో వరుసగా ఐదుసార్లు అకాల వర్షాలు కురిసాయి. మునుపెన్నడూ చూడని విధంగా తీవ్రమైన గాలితో వర్షం కురిసింది. దీంతో వరి, పండ్లతోటలు సహా అన్ని పంటలు నష్టపోయాయి. తడిసిన ధాన్యాన్నికూడాపూర్తిగాప్రభుత్వమేకొనుగోలు చేయాలి.

# ఇన్విటేషన్ ఫుట్బాల్ కప్ 2025 విజేత సిద్దిపేట

**తమిళనాడు టీం తో హోరాహోరి పోటీ అంతరాష్ట్రీయ ఫుట్బాల్ పోటీలకు వేదికగా సిద్దిపేట ఫుట్బాల్ గ్రౌండ్**

**సిద్దిపేట జిల్లా,** గత రెండు రోజులుగా జరుగుతున్న ఇన్విటేషన్ ఫుట్బాల్ కప్ 2025 విజేత గా సిద్దిపేట ఫుట్బాల్ టీం నిలిచింది. గత రెండు రోజులుగా లీగ్ మ్యాచ్ లు నిర్వహించగా ఆదివారం ఉదయం అండర్-14 తమిళనాడు, సిద్దిపేట ఫుట్బాల్ క్లబ్ కు మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. గంట పాటు జరిగిన మ్యాచ్ లో రెండు జట్లు హోరా హోరిగా పోరాడాయి. మంచి ఆట తీరు కనబర్చిన సిద్దిపేట టీం 2-0 గోల్స్ తో తమిళనాడు టీం ను ఓడించి కప్ గెలుచుకుంది. అలాగే అండర్ 12 తమిళనాడు, రామారెడ్డి టీం లకు మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో రామారెడ్డి



జట్టు 2-1గోల్స్ తేడాతో తమిళనాడు జట్టును ఓడించింది. ఈ సందర్భంగా తమిళనాడు కోచ్ నూర్ బాషా మాట్లాడుతూ సిద్దిపేట లో సౌకర్యాలు అద్భుతగా ఉన్నాయన్నారు. విజేతలకు సిటిజెన్ క్లబ్ అధ్యక్షులు రమేష్ గౌడ్ కప్పులను అందజేశారు. సిద్దిపేట ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి, ఫుట్బాల్ కోచ్ అక్బర్ నవాబ్ మాట్లాడుతూ ఇన్విటేషన్ కప్ విజయవంతంగా నిర్వహించడానికి జిల్లా క్రీడాశాఖ మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, సిటిజెన్ క్లబ్ అధ్యక్షులు రమేష్ గౌడ్ సహకారం మరవలేనిదన్నారు. తమిళనాడు నుండి సిద్దిపేట వారి టీం లతో వచ్చిన ఫుట్బాల్ ప్లేయర్ లకు అభినందనలు తెలియజేశారు.

# తడిసిన ప్రతి రైతు ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది


**ఇతర పార్టీల నాయకుల అబద్ధపు మాటలు రైతులు నమ్మొద్దు కాంగ్రెస్ ది ప్రజా. రైతు పాలన ప్రభుత్వం రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది రైతులు ఎవరు కూడా ఆందోళన పడొద్దు సిద్ధిపేట మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని పరిశీలన సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్**





**సిద్దిపేట జిల్లా :** వర్షానికి తడిసిన ప్రతి రైతు ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో నిన్న ఆదివారం అనుకోకుండా ప్రకృతి వల్ల వర్షం పడటంతో సిద్ధిపేట లోని మార్కెట్ యార్డులో ధాన్యం తడిసిపోవడంతో విషయం తెలుసుకున్న సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ రైతుల వద్దకు వెళ్లి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ మాట్లాడుతూ రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవాలి అని రాజకీయాలు చేయొద్దు అని అన్నారు. రైతులు ఇతర పార్టీలు నాయకులు చేస్తున్న అబద్ధపు మాటలు నమ్మవద్దని రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని అన్నారు. రైతులకు ఏదైనా ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే మంత్రులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరిస్తాం అని అన్నారు. రైతులకు గన్ని బ్యాగులు టార్ఫలిన్ కవర్లు ఇతర సౌకర్యాలు కల్పించేలా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుదృష్టికి తీసుకు వెళ్తా అని అన్నారు. కాంగ్రెస్ ది ప్రజా రైతు ప్రభుత్వ పాలన అని అన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక లక్ష్యంతో పని చేస్తున్నారు అని అన్నారు. తమ ధాన్యం కొనుగోలు చేయరని రైతులు ఎవరు కూడా ఆందోళన పడవద్దు అని అన్నారు. ప్రభుత్వ అధికారులు కూడా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయమని ఎక్కడ చెప్పలేదు అని ప్రతి ధాన్యాన్ని ప్రభుత్వం కచ్చితంగా కొనుగోలు చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గయసుద్దిన్ హర్షద్ మున్నా అనిల్ బ్యాబ్బు నజ్జు పిట్ల అర్జున్ తదితరులు పాల్గొన్నారు..

# చారిత్రక కాల్పనిక నవల



**జరిగిన కథ :** పంచముడైన వీరాయకు క్రూరమైన శిక్షను అమలు చేయడం.. రాజధానిలో సంచలనం సృష్టించింది. విషయం తెలిసిన గణపతిదేవుడు.. తీవ్ర సంఘర్షణకు లోనయ్యాడు. మురారి చేసిన తప్పును ప్రజలకు వివరించమనీ, తన మాటగా క్షమించమని చెప్పమన్నాడు. గణపతిదేవుడు ప్రజలను క్షమించమని కోరడం.. ఇదే మొదటిసారి. చతుష్పథం వద్ద అనుమకొండ నగర దండనాయకుడు మంచన చమూపతి.. ఇందుకు సంబంధించిన ప్రకటన చేశాడు.ఆరోజు కాకతీయ సామ్రాజ్య చరిత్రలో మరపురాని మహోన్నతమైన, చరిత్రాత్మకమైన రోజు. భరతముని తర్వాత సంస్కృతంలో నాట్యకళపై జాయచోడుడు రచించిన 'నృత్త రత్నావళి', గేయ సాహిత్యంపై రచించిన 'గీత రత్నావళి', వాద్య సంగీతంపై రచించిన 'వాద్య రత్నావళి' అనే మూడు మహాగ్రంథాలను ఆవిష్కరించి.. గణపతిదేవునికి అంకితమిచ్చి జాతికి అందించిన మహాపర్వదినం.దండనాయకుడి ప్రకటన విన్న పురవాసులు గగ్గోలు పెట్టారు. అక్కడే నేలపై సాగిలపడి వేడుకున్నారు. చక్రవర్తి అలా క్షమించమని పురవాసులను అడగడం తామెప్పుడూ కనీవినీ ఎరుగమని కన్నీటి పర్యంతమయ్యారు. కేవలం దేవుడు తప్ప మానవమాత్రులు ఎవ్వరూ అలా ప్రజలను ప్రార్థించలేరని ముక్తకంఠంతో అన్నారు.ప్రకటన, దానిపై వచ్చిన ప్రజాస్పందన ఆయనకు చేరాయి. కాస్త స్థిమితపడ్డాడు.అయితే ఈసారి గణపతిదేవుడు కూలంకషంగా ఆలోచించి.. తెగించి ఓ నిర్ణయం తీసుకున్నాడు. రుద్రమదేవి పుట్టిన సమయాన చేసిన వారసత్వపు ప్రకటనకు మరింత పరిపుష్టి చేకూరుస్తూ.. రుద్రమదేవికి 'పట్టోధృతి' కార్యక్రమం కేతకిపురం ఏకవీరాదేవి ఆలయంలో జరిపించాడు. 'పట్టోధృతి' అంటే దాదాపుగా వారసునిగా సమానార్థం ఇచ్చే వైదికక్రతువు. పుట్టిన సమయంలో వారసుడిగా ప్రకటించిన దానికి ఈ పట్టోధృతి మరికొంత ఊతం ఇచ్చినట్లు. పట్టోధృతి పొందిన రుద్రమ ఆజ్ఞాపిస్తే.. అది గణపతిదేవులవారి ఆజ్ఞగానే అన్ని నియోగాల అధికారులు మన్నించసాగారు.ఇప్పుడు అందరి చూపూ మురారిపైనే.'పట్టోధృతి' అంటే ఏమిటో అర్థమైందో లేదో తెలియదు కానీ.. ఆయన తండ్రిగారికి, వారికి సహకరించిన జాయచోడ మామకూ కృతజ్ఞతలు చెప్పాడు.ఈ సంఘటన పురవీధులలో ఓ అశ్వం ఒంటరిగా, మెల్లగా పోతోంది. ఓరుగల్లు దాటింది. అనుమకొండలో ప్రవేశించింది. అటూఇటూ చూస్తూ చిన్ననాడు తిరుగాడిన ప్రదేశాలను పరికిస్తూ.. మనోఫలకం ముందు తిరుగాడుతున్న స్మృతులతో పరవశంగా స్పందిస్తూ సాగిపోతున్నాడా ఆశ్వికుడు చుట్టుపక్కల నివాసాల చావడుల నుంచి ఆ మహాపురుషుడు రచించిన రూపకాలు, యక్షగానాలను విద్యార్థులు వల్లె వేస్తుండటం వినిపిస్తోంది. గుర్తించినవారు కైమోడ్పులిడగా శిరఃకంపనతో వాటిని అవధరిస్తూ చిరునవ్వుతో సాగిపోతున్న ఆ ఆశ్వికుడు.. అనుమకొండపురంలోని వీధివీధిలో కౌమారుడుగా తిరుగాడి పరవశించిన అరువది నాలుగేండ్ల నాట్యాచార్యుడు జాయచోడుడు.పోయిపోయి ఓ మహాభవంతి ముందు ఆగాడు. కాపలాదారు చూసి గుర్తించి ద్వారం తీయగానే లోపలినుంచి నివాసులు బిలబిలమంటూ బయటికి వచ్చి వినయంగా ఆహ్వానించారు."అప్పట్లో త్రిపురను మీతోపాటు యుద్ధభూమికి తీసుకుపోయారట. అక్కడ వెయ్యిమంది శత్రు సైనికులను చంపాడట. రోజూ అవే ముచ్చట్లు. చెప్పినవే చెప్పి చంపుతున్నాడు. వినలేక కొడుకులు, మనుమలు, మనుమరాళ్లు పారిపోతే.. మిత్రులుగా మేమే భరిస్తున్నాము.."జాయచోడునికి మహా వినోదంగా ఉంది ఆ సంభాషణ. మళ్లీ నాగంభట్టు, త్రిపుర, కంటకదొర తదితర మిత్రుల కబుర్లన్నీ కళ్లముందు కదలాడుతున్నాయి. ఎప్పుడో జరిగిన యుద్ధాల ముచ్చట్లు దాదాపు ఏభై ఏళ్ల తర్వాత కూడా గుర్తుచేసుకుని మురిసిపోతున్నాడంటే.. అది ఆయనను కూడా ఉత్తేజపరచింది."ఏమి చెబుతున్నాడు మీ మిత్రుడు?""తను వెయ్యిమందిని చంపాడట.. నిజమా?"జాయచోడుడు త్రిపురను చూస్తూ హాస్యంగా నవ్వాడు."మహావీరుడు కూడా ఓ యుద్ధంలో వెయ్యిమందిని కాదు కదా.. వందమందిని కూడా చంపలేదు. నేను పదిమందిని సంహరిస్తే గొప్ప. మరి త్రిపుర లాంటి మహాయోధుడు వెయ్యిమందిని సంహరించడం.. ప్చ్.. జరిగిందేమో.." అన్నాడు కొంటెగా.అందరూ పడిపడి నవ్వారు. త్రిపుర కూడా బోసినోటితో నవ్వాడు.ఆ మిత్రులు త్రిపుర చెప్పిన యుద్ధం ముచ్చట్లు అన్నీ జాయచోడునికి చెప్తుంటే.. ఆయన కూడా పగలబడి నవ్వుతూ వింటున్నాడు."ఒకడు త్రిపురను 'బావా.. నన్ను చంపితే మీ చెల్లాయి ముండ మోస్తుంది.. అది నీకు న్యాయమా?' అన్నాడట. అప్పుడు త్రిపుర వాడిని వదిలేశాడట. మరొక శత్రు సైనికుడు.. 'నా భార్య గర్భవతి. పుట్టిన పిల్లవాడికి నీ పేరే పెట్టుకుంటాను వదిలేయ్!' అన్నాడట. వదిలేశాడట. మరొకడు.. 'నేను సైనికుడిని కాదు. ఏనుగు లద్దె ఎత్తేవాడిని!' అంటూ కత్తి కింద పడేసి త్రిపుర కాళ్లు పట్టుకున్నాడట. వాడిని క్షమించి విడిచి పెట్టాడట. అబ్బో.. ఇలా ఓ వెయ్యి సంఘటనలు.. ఇన్నేళ్లుగా అవే మళ్లీమళ్లీ చెప్పిచెప్పి చంపుతున్నాడు.." అన్నాడు నవ్వుతూ

# కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న ఈ రైతు మరణాలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే



**ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఈ మరణాలకు బాధ్యులు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటు.సాగునీళ్లు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం.కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం.కాంటాలు పెట్టడంలో వైఫల్యం, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం.ధాన్యం డబ్బులు 48 గంటల్లోనే చెల్లించాలని వ్యవసాయ శాఖ మంత్రి చెప్పిన మాటలు ఉత్త మాటలే అయ్యాయి.కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి.అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ అన్నదాతల అవస్థ మీద లేదు రేవంత్ రెడ్డికి. రాష్ట్రవ్యాప్తంగా మామిడి రైతులు తెలుగు నష్టపోయారు.**





**సిద్దిపేట్ :** పత్తి రైతులను ప్రభుత్వం మోసం చేసింది. దళారులు, అధికారులు కలిసి పత్తి రైతులను మోసం చేసి 3500 కోట్ల కుంభకోణం చేశారు.నష్ట పోయిన రైతులకు పంట నష్టం చెల్లించాలి.తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి.ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలి.కొన్న పంట డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలి.పెండింగ్ లో ఉన్న 500 కోట్లకు పైగా పంట బోనస్ ను తక్షణం విడుదల చేయాలి.సిద్దిపేట మార్కెట్ యార్డ్ లో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులను పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు మాజీ మంత్రి హరీశ్ రావు కామెంట్స్:రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యం కొనలేదు. రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూ రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారు.ధాన్యం కుప్పలపైన ప్రాణాలు కోల్పోతున్నారు. రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాల్లో చెప్పిన రైతుల వివరాలు.ఏప్రిల్ 15: జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం దూలూరు వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో జలపతిరెడ్డి అనే రైతు మృతి ఏప్రిల్ 21: మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో హనుమండ్ల ప్రేమలత అనే మహిళా రైతు హఠాన్మరణం.ఏప్రిల్ 22: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మదనతుర్తి కొనుగోలు కేంద్రంలో ప్రాణాలు కోల్పోయిన బిర్రు వెంకన్న. ఏప్రిల్ 26: సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు కొనుగోలు కేంద్రంలో ధాన్యం నేర్పుతూ కుప్పకూలి ప్రాణాలు వదిలిన చింతకింది హనుమయ్య. ధాన్యపు రాశులే సాక్షంగా, కొనుగోలు కేంద్రాల్లోనే జరుగుతున్న ఈ రైతు మరణాలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే.ఇవి సహజ మరణాలు కావు, ముమ్మాటికీ కాంగ్రెస్ నిర్లక్ష్యంతో జరిగినవే. ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఈ మరణాలకు బాధ్యులు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం, వారి ప్రాణాల మీదకు తెచ్చింది. సాగు నీళ్లు అందించడంలో వైఫల్యం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం, కాంటాలు పెట్టడంలో వైఫల్యం, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం, బడాయిగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యం.ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటు. రైతులు ప్రాణలు కోల్పోతుంటే ఏం ముఖం పెట్టుకొని వేడుకలు చేస్తున్నారు.ఈ ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ, అన్నదాతల ఆవేదనపై లేకపోవడం సిగ్గుచేటు.అందాల పోటీలపై పోటీ పడి సమీక్షలు నిర్వహిస్తున్న నాయకులకు, కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పకూలుతున్న రైతున్నల గుండె కోత వినిపించడం లేదా? ఈదురుగాలులు, అకాల వర్షాలతో రైతులు దినదినగండంగా గడుపుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉంది. ఒక వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం.. మరోవైపు అకాల వర్షాలతో రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయి. రేవంత్ రెడ్డి దేవుల మీద ఒట్టు పెట్టి మాట తప్పినందుకు, ఇంకెందుకో తెలియదు గానీ ప్రకృతి పగ పట్టినట్టుంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టారు. పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రహసనంగా మారింది. ధాన్యం అమ్మిన డబ్బులు 10 రోజులు దాటుతున్నా రైతులకు చెల్లించడం లేదు.ధాన్యం డబ్బులు 48 గంటల్లోనే చెల్లించాలని వ్యవసాయ శాఖ మంత్రి చెప్పిన మాటలు ఉత్త మాటలే అయ్యాయి.70లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటి వరకు 24.43 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేసింది.దీని విలువ రూ. 5664 కోట్లు. చెల్లించింది రూ. 3163 కోట్లు.ప్రభుత్వ నిర్లక్ష్యం, నిర్వాహకుల అలసత్వం.. ఫలితంగా అన్నదాతలు అరిగోస పడుతున్నారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి వారాల కొద్దీ వేచి చూసినా కాంటాలు కావడం లేదు.టార్పాలిన్ కవర్లు ఇవ్వకపోవడంతో, అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దవుతున్నది.వివిధ కారణాలు చెప్పి 5కిలోల దాకా తరుగు తీస్తుండటం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నది.సరైన కరెంటు ఇవ్వక నీళ్లు ఇవ్వక పంటలు ఎండ కొట్టింది ప్రభుత్వం. రైతులను అన్ని రకాలుగా తిప్పలు పెడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వలేదు నాణ్యమైన కరెంటు ఇవ్వలేదు నీళ్లు ఇవ్వలేదు పండిన పంటను కూడా కొనడం లేదు. రుణమాఫీ జరిగిన రైతులు వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు ప్రభుత్వం రుణమాఫీ కాని వారి వివరాలు కూడా ఫెక్సీలు ఏర్పాటు చేయాలి. 25 శాతం మందికి రుణమాఫీ చేసి పూర్తి రుణమాఫీ జరిగిందని ప్రచారం చేసుకోవడం దుర్మార్గం. మరికొన్ని చోట్ల దొంగల బెడద రైతన్నకు నిద్ర లేకుండా చేస్తున్నది.ఇంటిని వదిలి, రోజుల తరబడి రైతులు వరి కుప్పలపై టార్ఫాలిన్ కవర్లు కప్పి అక్కడే కాపాల కాస్తున్న పరిస్థితి. ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నదాతలకు కన్నీళ్లు పెట్టిస్తున్నది. ఆరుగాలం కష్టపడి పంటలుపండిస్తే సకాలంలో కొనుగోళ్లు చేపట్టకపోవడం నిరాశలోకి నెడుతురన్నది. కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి. అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ అన్నదాతల అవస్థ మీద లేదు రేవంత్ రెడ్డికి. జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా మామిడి రైతులు తెలుగు నష్టపోయారు. పత్తి రైతులకు ప్రభుత్వం మోసం చేసింది. అధికారులు కలిసి పత్తి రైతులను మంచి 3500 కోట్ల కుంభకోణం చేశారు. బిఆర్ఎస్ పార్టీ ప్రశ్నించిన తర్వాత విజిలెన్స్ ఎంక్వయిరీ వేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం సహా, రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నా పాలకుల్లో మాత్రం ఎలాంటి చలనం లేదు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రైతులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదు.కాంటాలు పెట్టి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలని వేడుకుంటున్నా కనికరం లేదు. సాగు నీళ్లు రాక వరి పొలాలు ఎండిపోయి ఉన్న కాస్త నీళ్లతో పంటను కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డా.. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద కూడా కన్నీటి బాధలు తప్పడం లేదు.బోనస్ ఇస్తామని ప్రకటించారు తప్ప ఆచరణ లేదు.బోనస్ పెద్ద బోగస్ అయ్యింది.ఈ సీజన్ ఇప్పటి వరకు 25లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఇందులో 10.32 లక్షల టన్నుల సన్నాలు, 14.11 లక్షల టన్నుల దొడ్డు వడ్లు ఉన్నాయి.దీని విలువ 515.82 కోట్లు కాగా, ఇప్పటి వరకు చెల్లించింది సున్నా.అంటే బోనస్ ను సున్నా చేసారు. భారం తగ్గించుకునేందుకు సన్నాలను కొనుగోలు చేయడం లేదు.30లక్షల టన్నుల సన్న ధాన్యం వస్తుందని అంచనా వేసారు. కొర్రీలు పెడుతు బోనస్ భారం తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారు. సర్కారు, మిల్లర్లు కలిసి డబుల్ గేమ్ ఆడుతున్నరు.రైతులను నిండా ముంచుతున్నరు.గత కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా పంట నష్టం జరిగింది.వ్యవసాయ శాఖ మంత్రి గొప్పగా చెప్పారు 48 గంటల్లో దాన్యం కొనుగోలు డబ్బులు వేస్తున్నామని అన్నారు. ఏ ఊర్లో కూడా పది రోజులు లోపు అమ్మిన పంటకు సంబంధించిన డబ్బులు రావడం లేదు. ఫిబ్రవరిలో కట్టాల్సిన రైతు భీమా ఇప్పటివరకు కట్టకపోవడం వల్ల ఫిబ్రవరి మార్చి ఏప్రిల్ నెలలో చనిపోయిన రైతులకు రైతు బీమా రాలేదు. వెంటనే రైతు బీమా డబ్బులు ప్రభుత్వం చెల్లించాలని చనిపోయిన రైతు కుటుంబాలకు రైతు బీమా డబ్బులను అందించాలని డిమాండ్ చేస్తున్నాం. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో వెంటనే పంట నష్టం అంచనా వేయాలి.నష్ట పోయిన రైతులకు పంట నష్టం చెల్లించాలి.తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి.ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలి.కొన్న పంట డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలి.పెండింగ్ లో ఉన్న 500 కోట్లకు పైగా పంట బోనస్ ను తక్షణం విడుదల చేయాలి.

# సమగ్ర పంటల బీమాపై ఆలోచన చేయండి !

అకాల వర్షాలు మరోమారు తెలుగు రాష్ట్రాల రైతులను దెబ్బతీసాయి. పంటచేతికొచ్చే సమయంలో పంటలు దెబ్బతినడంతో పంటలు నేలకొరిగాయి. రైతులు పెట్టిన పెట్టుబడులు రాక..అప్పుల్లో కూరుకు పోతున్నారు. ఏలా ఇది జరుగుతున్న తంతే. వరి, బొప్పాయి, మామిడి, మక్కజొన్న తదితర పంటలు ఇలా దెబ్బతింటున్నాయి. అన్నదాతల పంటలసాగు జూదంలా మారింది. పంటలు దండిగా పండితే మద్దతు ధరలు ఇవ్వరు. పంటలు చేతికొస్తాయనుకుంటే వడగళ్లకు నేలరాలుతున్నాయి. ఈ పరిస్థితుల్లో నష్ట పరిహారం కూడా ప్రహసనంగా మారింది. అధికారులు రావాలి..అంచనాలు వేయాలి...తరవాత అరకొ సాయం అందుతుంది. కొందరికి అదికూడా అందదు. ఇంతటి దౌర్భాగ్యంలో రైతులు ఉన్నా..ఊరడించే పాలకులు సకాలంలో సాయం చేసే చర్యలు తీసుకోరు. నిజానికి సమగ్ర పంటలబీమా పథకాన్ని ప్రవేశ పెట్టాలి. ప్రీమియం ప్రబుత్వాలే కట్టుకుంటే..రైతులకు పంటనష్టపోయినప్పుడు నూటికనూరు శాతం నష్ట పరిహారం వచ్చేలా చేయాలి. అప్పుడు అన్నదాత నిశ్చితంగా పంటలు సాగుచేస్తారు. సమగ్ర పంటల బీమాతో రైతులను ఆదుకునేలా ప్రణాళికలను అత్యవసరంగా సిద్ధం చేయాల్సి ఉంది. మనిషికి, పశువులకు, వాహనాలకు, ఇళ్లకు బీమా చేస్తున్న పద్దతిలోనే పంటల బీమాకు కూడా ప్రణాళిక చేయాల్సి ఉంది. ఇకపోతే ఏటా పంటల బీమా పథకాలపై రైతులకు అవగాహన కల్పించి.. వారంతా ప్రీమియం చెల్లించేలా ప్రోత్సహిం చడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమవుతున్నారు. దీంతో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వారికి పరిహారం అందడం లేదు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. రైతులను చైతన్యం చేయించి వారితో నామమాత్రంగా బీమా సొమ్ము చెల్లించేలా చేయించడంలో అధికారులు విఫలం అవుతున్నారు. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని రావడం, దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించడం వల్ల ఒక్కో రైతు కనీసం వందమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించవచ్చు. దీంతో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరగడంతో పాటు, ఎగుమతులకు అవకాశాలు పెరుగతాయి. విదేశీ మారక నిల్వలను సాధించవచ్చు. ఈ సూత్రాన్ని గతంలో ఉన్న ఏ ప్రభుత్వం పాటించడం లేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కూడా పాటించడం లేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన మోడీ వారి పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. కేవలం విదేశీ పెట్టుబడులే సర్వస్వం అన్న విధంగా నేతలంతా ఆయా దేశాల ముందు మోకరిల్లుతున్నాయి. కానీ ఏనాడు రైతులకు ఒక్క పైసా విదిల్చడం లేదు. గిట్టుబాటు ధరలు, పంటలకు బీమా తదితర అంశాలను పట్టించుకోవడం లేదు. రైతులు ఆందోళన చేసినా ప్రభుత్వం కదలడం లేదు. పంటల బీమా విధిగా అమలు జరిగేలా చర్యలు తీసుకుంటే రైతులను ఆదుకున్న వారు అవుతారు. ఇందుకు జాతీయ స్థాయిలో సమగ్ర బీమా పథకం అమలు చేయాలి. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన సందర్భాల్లో బీమా వర్తించేలా చూడాలి. పంటనష్ట పోయిన రైతులు ప్రభుత్వం చుట్టూ కాళ్లరిగేలా లేదా..బిచ్చమెత్తుకునే ఉండే పరిస్థితులు పోవాలి. బీమా సొమ్ము దర్జాగా రాబట్టుకునేలా చట్టాలు రావాలి. అప్పుడే అన్నదాత కంటినిండా నిద్రపోగలడు. ప్రధానంగా బీమా పథకాల వల్ల కలిగే లబ్ధిపై వారికి సమాచారం ఉండడం లేదు. అకాల వర్షాలు, వడగళ్లు, తుఫాన్లు సంభవిస్తే జరిగే నష్టాలను పొందేలా సమగ్ర బీమా పథకం రూపొందించాల్సిన బాధ్యత కేంద్రానిది. కానీ ఇలా చేయలేకపోతున్నారు. అలాగే ఏ పంటకు ఎంత చెల్లించాలన్న సమాచారం కూడా రైతులకు చేరడం లేదు. అలాగే పథకాల అమలుపై రైతుల్లో చైతన్యం కానరావడం లేదు. వడగళ్లు, విలయం సంభవించి నప్పుడు ప్రభుత్వాలపై ఆధారపడి పరిహారం అందక లబోదిబోమంటున్నారు. దీనిని తప్పించేందుకు ఫసల్ బీమా వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయి. రైతులను చైతన్యం చేయకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో బీమాకు నోచుకోవడం లేదని తెలుస్తోంది. గతంలో కనీసం ఇందులో పది శాతం మంది కూడ బీమా ప్రయోజనాలు పొందలేకపోయారు. వేల మంది రైతులు బీమా ప్రీమియం చెల్లించలేదని సమాచారం. క్షేత్రస్థాయిలో అధికారులు తగిన రీతిలో రైతులకు బీమా సమాచారాన్ని చేరవేయక పోవడంతోనే బీమాకు దూరమవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకంలో ఖరీఫ్, యాసంగి పంటల బీమా ప్రీమియం ధరలు ఎప్పుడు ఎలా చెల్లించాలో గ్రామాల వారిగా వ్యవసాయాధికారులు దండోరా వేసి రైతుల దృష్టికి తీసుకుని రావాలి. బీమా పథకంలో వరి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ పంటలతో పాటు మామిడి తోటలను చేర్చారు.



అతివృష్టి, అనావృష్టి, వడగండ్లు, ప్రకృతి విపత్తులతో పంటలు దెబ్బతింటే రైతులను ఆదుకోవడంలో బీమా పథకం ప్రధానపాత్ర పోషిస్తోంది. పత్తికి వాతావరణ ఆధారిత బీమా, సోయాబీన్‌కు గ్రామం యూనిట్, జొన్న, కంది, పెసర, మినుము తదితర పంటలకు మండలం యూనిట్‌గా పంట బీమా అమలు చేయాల్సి ఉంది. దీనికితోడు టమాట, మామిడి పంటలకు కూడా వాతావరణ బీమాను ప్రకటించడం వల్ల రైతులకు ఊరట కలగనుంది. పంటల వారీగా ప్రీమియం ధరలు, చెల్లించాల్సిన గడువు తేదీల వివరాలతో కూడిన మార్గదర్శ కాలను ప్రభుత్వం విడుదల చేయడంతో పాటు రైతులకు తెలియచేయాలి. ఎన్ని హెక్టార్లలో ఏ విధమైన పంటలను రైతులు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేయాలి. ఏ పంట సాగు విస్తీర్ణం ఎలా ఉంటుందన్నది సీజన్‌కు ముందే కానుంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకం కింద వరి, మొక్క జొన్న, వేరుశనగ, శనగ పంటలకు వాతావరణ ఆధారిత బీమా పథకంలో భాగంగా మామిడి పంటలకు బీమా వర్తిస్తుంది. పంటరుణం తీసుకునే రైతులు, రుణం అవసరం లేని రైతులు కూడా బీమా పథకాలను వినియోగించుకోవచ్చు. అయితే పంట రుణాలను పొందాలనుకున్న రైతులకు సంబంధించి రుణం అందజేసే సమయంలోనే ప్రీమియాన్ని తీసుకుని మిగతా మొత్తాన్ని సదరు రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. పంట నష్టం జరిగితే పరిహారం రావాలంటే నిర్ణీత గడువులో బీమా చెల్లించాలి. ఈ విషయంలో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి ప్రతి రైతు ప్రీమియం చెల్లించేలా కృషి చేయాలి. ప్రధానమంత్రి పంటల బీమా పథకానికి సంబంధించి ఎలాంటి సందేహాలున్నా ఏఈవోలు, ఏవోలను సంప్రదించేలా క్షేత్రస్థాయిలో రైతులకు తెలియచేయాలి. పంట రుణాలు తీసుకోని రైతులు నేరుగా ప్రీమియం చెల్లించుకునే వెసులుబాటు ఉంది. మీ సేవా కేంద్రాలు, బ్యాంకులు తదితర వాటి ద్వారా చెల్లించవచ్చు. ఇవన్నీ గ్రామస్థాయిలో ప్రచారం జరగాలి. అప్పుడే పంటలకు తగిన భరోసా దక్కుతుంది. మిర్చి,పత్తి,శనగ తదితర రైతులు నష్టం సంభవించి నప్పుడు ఏ విధంగా పరిహారం పొందవచ్చో గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు చేయాలి. విదేశీ పారిశ్రామిక వేత్తలను కాళ్లావేళ్లాపడుతూ వారి ప్రాపకం కోసం పాకులాడే రోజులు పోయేలా రైతులు స్వయం సమృద్ధి సాధించాలి. అప్పుడే దేశంలో రైతులకు భరోసా దక్కుతుంది. దీనిని అత్యవసర విషయంగా గుర్తించి రాష్ట్రాలు కూడా ప్రణాళికలు సిద్ధం చేసి కేంద్రంతో చర్చిస్తే మంచిది.

# ఎండల తీవ్రతతో తగ్గిన కూరగాయల సాగు

**• కూరగాయల ధరల్లో పెరుగుదల**

**హైదరాబాద్,మే5:** మార్కెట్లలో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. దీనికితోడు దిగుబడులు కూడా తగ్గాయి. పంటల దిగుబడి తగ్గడంతో మార్కెట్‌లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి.. అకాల వర్షాల వల్ల కూరగాయల దిగుబడి తగ్గింది. రూ.100కు రెండు, మూడు కూరగాయలు కూడా రావడం లేదు. వ్యాపారులను అడిగితే పంట తగ్గిపోయిందని చెబుతున్నారు. కూరగాయల ధరల మంట చూసి నగరవాసులు ఉసూరుమనాల్సి వస్తోంది.. ఎండల తీవ్రత కూరగాయల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపింది. కూరగాయలు పండించే రైతులకు నీరందక వందలాది ఎకరాల్లో పంట ఎండిపోయి దిగుబడి తగ్గిపోయింది. ఫలితంగా కూరగాయల ధరలు పెరిగిపోయాయి. ఎండాకాలంలో పంటల విస్తీర్ణం పరిమితమైంది. దిగుబడి కూడా సగానికి తగ్గి ఉత్పత్తి పడిపోయింది. అకాల వర్షాలతో వేసిన పంటలు దెబ్బతిన్నాయి. దీంతో నగరానికి రావాల్సిన కూరగాయల దిగుబడి కూడా గణనీయంగా తగ్గిందని అంటున్నారు. భూగర్భ జలాలు వేగంగా అడుగంటి పోవడంతో బోర్లు ఉన్నా పనిచేయడం లేదు. గాలులకు వచ్చిన పూత కూడా రాలిపోవడంతో కాయలుకాయడం లేదని అంటున్నారు. బీర కిలో రూ.80కి పెరిగిపోయింది. అది రిటేల్ మార్కెట్లో వంద వరకు అమ్ముతున్నారు. అంటే రెట్టింపుయింది. బెండ కిలో రూ.రూ.60కి పెరిగింది. అది రిటేల్‌లో 20కి పావు కిలో అమ్ముతున్నారు. అన్ని కూరగాయల ధరలుదాదాపు రెండు రెట్లు పెరిగింది. అన్ని కూరగాయల ధరలు దాదాపు ఇదే తీరులో పెరిగాయి. ఇప్పుడిప్పుడే కాపు మొదలైందనుకున్న దశలో అకాల వర్షాలకు ఉన్న పంట కాస్తా చేతికందకుండా పోతోంది. పెట్టుబడి కూడా చేతికి వస్తుందన్న నమ్మకం లేదని కూరగాయల రైతులు వాపోతున్నారు. దిగుబడి ఇంకా పడిపోయి మార్కెట్‌కు కూరగాయలు రావడం కష్టమయ్యే పరిస్థితులు నెలకొని ఉన్నాయని నగర మార్కెట్లకు సరఫరా చేస్తున్న వ్యాపారులు అంటున్నారు.



# కౌలు రైతుల వరం అన్నదాత సుఖీభవ పథకం

**- విధివిధానాలతో పాటు..అర్హుల గుర్తింపు ప్రక్రియ - ఈనెలలోనే ప్రారంభించేలా ప్రభుత్వం కసరత్తు**




అమరావతి,మే5: అన్నదాత సుఖీభవ పథకం అమలుకు ఎపి లోని కూటమి ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. కౌలు రైతులను ఆదుకునేందుకు ఇప్పటికే ఈ పథకం ప్రకటించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు దీనిని అమలు చేయబోతున్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది.. ఇప్పటికే పలు హామీలను అమలు చేస్తుండగా.. మే నెలలో మరో రెండు పథకాలను నెరవేర్చేందుకు సిద్ధమైంది. వీటిలో ముఖ్యమైనది అన్నదాత సుఖీభవ పథకం. దీనికింద ప్రభుత్వం ఒక్కో రైతుకు రూ.20 వేలు చొప్పున సాయం అందజేయనుంది. ఈ పథకాన్ని సొంత భూమి లేని కౌలు రైతులకు కూడా అందించాలని నిర్ణయించింది. ప్రభుత్వం అందించే రూ.20 వేలను.. మూడు విడతల్లో ఇస్తారు. ఈ రూ. 20 వేలల్లో పిఎం కిసాన్ పథకం కింద వచ్చే పథకం కింద ఇచ్చే రూ.6 వేలు కూడా కలుపుతారు. అటవీ భూములపై హక్కులు ఉన్నవారికి కూడా ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకానికి సంబంధించి వ్యవసాయశాఖ అధికారులు రైతుల వివరాలను పరిశీలించి, అర్హుల జాబితాను తయారు చేస్తారు. ఈ నెల 20వ తేదీలోగా ఈ జాబితాను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం సూచించింది. పూర్తి వివరాలు సేకరించిన తరవాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ఈ నెలలోనే ప్రారంభించేందుకు సిద్దగా ఉన్నారు. ఈ పథకం అమలుకు సంబంధించి వ్యవసాయశాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. కాగా ఇప్పటికే మరణించిన లబ్ధిదారుల పేర్లను తొలగించడం, భూ రికార్డులకు అనుగుణంగా లబ్ధిదారుల నమోదు, రైతుల ఐడీ నంబర్లు, పెండింగ్‌లో ఉన్న ఆధార్, ఈకేవైసీ వివరాల సవరణ వంటి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది.

అటవీ హక్కుల చట్టం కింద హక్కులు పొందిన గిరిజనులకు, అలాగే ప్రత్యేకంగా గుర్తించబడిన అత్యంత వెనుకబడిన గిరిజన వర్గాలకు చెందిన అర్హుల ఎంపిక కోసం గిరిజన శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించింది.ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న వ్యక్తులకు ఈ పథకం వర్తించదు. ప్రస్తుత, మాజీ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, శాసనసభ్యులు, మంత్రులు, శాసనమండలి సభ్యులు, మేయర్లు, జడ్పీ చైర్‌పర్సన్లు వంటి రాజ్యాంగ బద్ధ పదవులను నిర్వహిస్తున్నవారు, నిర్వహించినవారు అర్హులు కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మంత్రిత్వ శాఖలు, శాఖల కార్యాలయాల్లో, ప్రభుత్వ రంగ సంస్థలలో, స్థానిక సంస్థలలో శాశ్వత ఉద్యోగంగా పని చేస్తున్నవారు కూడా ఈ పథకం కింద సాయం పొందడానికి అనర్హులు. అలాగే నెలకు రూ.10 వేలు లేదా అంతకన్నా ఎక్కువ పెన్షన్ తీసుకునే వారికి కూడా పథకం వర్తించదు. అయితే, మల్టీటాస్కింగ్ స్టాఫ్, క్లాస్-4, గ్రూప్-డి ఉద్యోగులకు మాత్రం మినహాయింపు ఉంది. వైద్యులు, ఇంజినీర్లు, న్యాయవాదులు, ఛార్టెడ్ అకౌంటెంట్లు-, ఆర్కిటెక్టులు, అలాగే ఇతర నమోదిత వృత్తి నిపుణులకూ ఈ పథకం వర్తించదని నిబంధనలు చెబుతున్నాయి. ప్రధానంగా కౌలు రైతులకు మేలు చేసేలా దీనిని రూపొందించారు.

# మంచివారితోనే స్నేహం మంచిది ! (ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,మే5: మంచి వ్యక్తులతో స్నేహం... ఎప్పుడూ సత్యమే పలికేలా చేస్తుంది. బుద్ధి మాంద్యాన్ని తొలగిస్తుంది. జ్ఞానాన్ని పెంచుతుంది. సమాజంలో గౌరవాన్ని కలిగిస్తుంది. కల్మషాలను పోగొడుతుంది. మనసును నిర్మలంగా ఉంచుతుంది. పేరు ప్రతిష్టలు పెరిగేలా చేస్తుంది. మనోవికాసాన్ని కలిగిస్తుంది.



ఒక్క మాటలో చెప్పాలంటే... సజ్జనులైన వారి సాంగత్యం సకలార్థ సాధనం అని పెద్దలు చెబుతారు. అలా ప్రతి ఒక్కరిని ప్రేమించగలగాలి. ప్రేమ అంటే ఇరువురు స్త్రీ పురుషుల మధ్య ఉండేదేనా, ఉద్భవించేదేనా? కాదు. ప్రేమకు పరిమితి లేదు. హద్దుల్లేవు. గోడలు, పై కప్పు, తలుపులు, తాళాలు... ఏమీ లేవు. స్వేచ్ఛగా, ఎప్పటికీ రెక్కలు తెగని పక్షిలా దిగంతాలకు, అనంతాలకు ఎగిరిపోయే ఒక అమృత కెరటం.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## కాంగ్రెస్‌వి ఓటు బ్యాంకు రాజకీయాలు



**నిజామాబాద్:** కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఒక్కటే నని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితలు ఒకే కంపెనీకి చెందిన డైరెక్టర్లలాంటి వారని విమర్శలు చేశారు. ఇవాళ(సోమవారం) జక్రాన్‌పల్లి మండలం మనోహరాబాద్‌లో పసుపు పరిశ్రమను ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అరవింద్ మీడియాతో మాట్లాడారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు కేంద్రంప్రభుత్వం ప్రోత్సాహకాలు అందజేస్తోందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు.రైతులు సంఘాలుగా ఏర్పడి ముందుకు వస్తే సబ్సిడీలు ఇస్తామని ఎంపీ ధర్మపురి అరవింద్ తెలిపారు. దేశంలోనే నిజామాబాద్ ప్రాంతంలో ప్రగతిశీల రైతులు ఉన్నారని అన్నారు. ప్రతి పంటపై అవగాహన కలిగి ఉన్నారని చెప్పారు. కో ఆపరేటివ్ సెక్టార్‌లో ఏర్పడే పరిశ్రమలకు ఇందూరు ప్రాంతం ఎంతో అనుకూలమని తెలిపారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు లక్ష కోట్ల నిధులు మంజూరు చేస్తామని అన్నారు. తెలంగాణలో ఉన్న పాకిస్తానీయులను వెంటనే పంపించి వేయాలని ప్రభుత్వాన్ని ఎంపీ ధర్మపురి అరవింద్ కోరారు.బోధన్ రోహింగ్యాలకు అడ్డాగా మారిందని ఎంపీ ధర్మపురి అరవింద్ ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మనదేశానికి జగద్గురువు అని అభివర్ణించారు. వచ్చే 2029 ఎన్నికల్లో ఇందూరు సెగ్మెంట్‌లో బీజేపీకి 70 శాతం ఓట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఏనాడైనా ముస్లింలు బీజేపీకి ఓట్లు వేస్తారా అని ప్రశ్నించారు. హిందూ ప్రాణాలకు లెక్కలేదని చెప్పారు. తెలంగాణలో పాకిస్తానీయులు ఒక్కరూ కూడా ఉండవద్దని అన్నారు. హిందూ రాష్ట్ర స్థాపనకు ఇందూరు నుంచే పునాది పడుతోందని ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌లోకి వస్తానన్న హరీష్‌రావు ఆది శ్రీనివాస్ హాట్ కామెంట్స్




**హైదరాబాద్:** మాజీ మంత్రి హరీష్‌రావుపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఇవాళ( సోమవారం) సీఎల్పీ మీడియా పాయింట్‌లో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. హరీష్‌రావు కాంగ్రెస్‌లోకి రావడానికి గతంలో ప్రయత్నం చేశారని గుర్తుచేశారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికి ఉంటే హరీష్‌రావు ఇప్పటికి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేవారని తెలిపారు. హరీష్‌రావు కాంగ్రెస్‌లోకి వచ్చే విషయంపై ఏమైనా ఉంటే అధిష్ఠానం చూసుకుంటుందని అన్నారు. బీఆర్ఎస్‌లో హరీష్‌రావు ప్రాముఖ్యం తగ్గిపోయిందని ఆది శ్రీనివాస్ తెలిపారు.బీఆర్ఎస్‌లో కుర్చీ పంచాయతీ..మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబంపై ఆది శ్రీనివాస్ షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్‌లో కుటుంబ కలహాలు ఉన్నాయని.. తాము ఎప్పటి నుంచో చెబుతున్నామని అన్నారు. హరీష్‌రావును సోషల్ మీడియాలో కేటీఆర్ అన్ ఫాలో చేశారని తెలిపారు. ఆ పార్టీలో గ్రూప్ తగాదాలు తారాస్థాయికి చేరాయని ఆరోపించారు. బీఆర్ఎస్‌లో కుర్చీ పంచాయితీ నడుస్తోందని విమర్శించారు. ఒక వైపు కవిత, మరో వైపు కేటీఆర్, ఇంకోక వైపు హరీష్‌రావు ఇలా గ్రూప్ తగాదా నడుస్తుందని ఆది శ్రీనివాస్ అన్నారు.బీసీ కులగణన కాంగ్రెస్ పేటెంట్..బీసీ కులగణన కాంగ్రెస్ పేటెంట్ అని ఆది శ్రీనివాస్ ఉద్ఘాటించారు. గతంలో ప్రతీ పేద వాడికి ఏది కావాలో గుర్తించి కాంగ్రెస్ అందించిందని తెలిపారు. కులగణనపై ఎన్నో ఏళ్లుగా డిమాండ్ ఉందని.. దానిని తమ ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. కుల గణనపై బీజేపీ ఏనాడూ నోరు విప్పలేదని చెప్పారు. తాము కులగణన చేసిన తర్వాత బీజేపీ దిగి వచ్చిందని అన్నారు.

## భూమి కోసం, భుక్తి కోసం పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది



**కొమురం భీం జిల్లా:** తెలంగాణ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పర్యటిస్తున్నారు కొమురం భీం జిల్లా కాగజ్‌నగర్ రూ. 3,694 కోట్లతో ఐదు జాతీయ రహదా రులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, బండి సంజయ్ కిషన్ రెడ్డి రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సీతక్క ఎంపీలు ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయరహదారులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు.చీకటి ఉండే చోట వెలుగులు నింపాలి.చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని, తనకు 13 డాక్టరేట్లు ఉన్నాయని.. తాను ఇంజనీరును కానని, అయినా 13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమ్యలు అర్థం చేసుకునే రోజు వచ్చిందని అన్నారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ-మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టవిటీ మరింత పెరగనుందని, భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం చేస్తామని చెప్పారు.

## మద్యం తాగుతూ ఫుల్ స్పీడ్‌తో రైడ్



**హైదరాబాద్, మే 5:** భాగ్యనగరంలో మందు బాబులు రెచ్చిపోతున్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని పోలీసులు ఎన్ని సార్లు చెప్పినప్పటికీ మందుబాబులు తమ పందాను వీడటం లేదు. మరింతగా రెచ్చిపోయి మద్యం తాగి రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్న పరిస్థితి. ఎప్పటికప్పుడు పోలీసులు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి డ్రంక్ అండ్ డ్రైవింగ్ చేసిన వారిని పట్టుకోవడం.. చలానా వేయడం.. అవసరమైతే శిక్ష వేయడం కూడా జరుగుతోంది. అయినప్పటికీ మేం ఇంతే అన్నట్లుగా మందు బాబులు పెట్రేగిపోతున్నారు. పోలీసులు ఉంటారన్న భయం లేకుండా మందు తాగేసి విచ్చలవిడిగా రోడ్లపై తిరుగుతున్నారు. వీరి వల్ల ప్రజలు భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. మద్యం సేవించి వాహనం నడపడమే కాకుండా రోడ్డు ప్రమాదాలకు కూడా వీరు కారకులుగా నిలుస్తున్నారు.

## హైదరాబాద్‌కు మళ్లీ ముప్పు తప్పదా..



**హైదరాబాద్, మే 5 :** మరో నెలన్నర రోజుల్లో మాన్‌సూన్ సీజన్ మొదలవనుంది. వాన పడితే నగరవాసులకు వరద తిప్పలు.. ముంపు బాధలు తప్పవు. వీటికి చెక్ పెట్టేం దుకు వ్యూహాత్మక నాలాల అభివృద్ధి కార్య్ర కమం (ఎస్ఎన్‌డీపీ)లో భాగంగా మూడేళ్ల క్రితం చేపట్టిన పనులూ కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఆస్తుల సేకరణ, యుటిలిటీస్ మార్చడంలో జాప్యం, ఇతరత్రా కారణాలతో నెమ్మదించిన పనులను వేగవంతం చేసే కనీస ప్రయత్నం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం చేయడం లేదు. ఎస్ఎన్‌డీపీ కోసం ప్రత్యేక విభాగం, అధికారులున్నా పనులపై దృష్టి సారిస్తోన్న దాఖలాలు లేవు. ఏడాదిగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా పరిస్థితి మారింది. దీంతో ఆయా ప్రాంతాల్లో మరోసారి ముంపు ముప్పు తప్పేలా లేదు.2020లో రికార్డు స్థాయిలో కురిసిన వర్షాలతో నగరంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. ఈ నేపథ్యంలో వరద ప్రవాహ వ్యవస్థ మెరుగుదలకు ఎస్ఎన్‌డీపీకి అధికారులు శ్రీకారం చుట్టారు. మొదటి విడతగా గ్రేటర్‌లోని 37 ప్రాంతాల్లో రూ.747.35 కోట్లతో బాక్స్ డ్రెన్‌ల నిర్మాణం, నిర్మాణ పనులు చేపట్టారు

# నెల్లూరు పెద్దారెడ్డికి ఎమ్మెల్సీ కావాలట

**నెల్లూరు:**నెల్లూరు పెద్దారెడ్లు చాలా మంది ఉన్నారు. అందులో ఆయన కూడా ఒకరు. ఆయనది బలమైన రాజకీయ నేపథ్యం. అన్న మేకపాటి రాజమోహన్ రెడ్డి సీనియర్ పొలిటీషియన్ గా ఉన్నారు. ఆయన పలు మార్లు ఎంపీగా గెలిచి నెల్లూరు రాజకీయాల్లో చక్రం తిప్పారు. ఆ సమయంలోనే ఆయన సోదరుడుగా చంద్రశేఖర్ రెడ్డి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. ఆయన ఉదయగిరి నుంచి అనేక సార్లు గెలిచి తన సత్తా చాటుకున్నారు. మేకపాటి బ్రదర్స్ మొదట కాంగ్రెస్ లో ఉన్నారు. ఆ తరువాత వైసీపీలో చేరారు. ఇక వైసీపీ 2019లో అధికారంలోకి వచ్చాక తన సీనియారిటీని దృష్టిలో పెట్టుకుని మంత్రి పదవిని మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఆశించారు అని అంటారు. అది దక్కలేదు సరికదా పార్టీలో తమ మాట చెల్లలేదు అన్న భావనతో ఆయన కూటమి వైపు మళ్ళారు.

అలా ఆయన ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి ఫుల్ గా సపోర్టు చేశారు దాంతో పార్టీ ఆయన మీద యాక్షన్ తీసుకుంది. మొత్తానికి మేకపాటి టీడీపీలో చేరారు. 2024 ఎన్నికల్లో ఉదయగిరి ఎమ్మెల్యే టికెట్ వస్తుందని అనుకుంటే అది కాస్తా దక్కలేదు. పోనీ పార్టీ అధికారంలోకి



వచ్చింది కదా ఎమ్మెల్సీ అయినా ఇచ్చి తన గౌరవానికి తగిన మర్యాద ఇస్తారు అనుకుంటే అదీ లేదని పెద్దాయన తెగ బాధపడుతున్నారని అంటున్నారు.తనకు కాకపోయినా తన సతీమణీ శాంతకుమారికి అయినా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇస్తారనుకుంటే అది కూడా దక్కలేదని తెలుస్తోంది. దాంతో మేకపాటి తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ప్రచారం సాగుతోంది. తనకు పదవి దక్కకపోవడానికి స్థానిక ఉదయగిరి టీడీపీ నేతలే కారణం అని ఆయన భావిస్తున్నారుట.దాంతో ఆయన వారి మీదనే విమర్శలు చేస్తూ పార్టీలో కొత్త చర్చకు తెర లేపుతున్నారని అంటున్నారు. అయితే మేకపాటి తిరిగి వైసీపీలోకి వెళ్తారని జరుగుతున్న ప్రచారం కాక రేపుతోంది. దాని మీద చంద్రశేఖర్ రెడ్డి సతీమణి శాంతకుమారి అయితే ఘాటుగా స్పందించారు. తాము టీడీపీని వీడేది లేదని ఇక్కడే ఉంటామని చెబుతూనే చేసిన మేలు గుర్తు చేసుకోలేని వారు అని స్థానిక టీడీపీ ఎమ్మెల్యే మీద పరోక్ష విమర్శలు చేశారు.దీంతో ఉదయగిరిలో ఏదో జరుగుతోంది అన్నది అయితే పసుపు పార్టీ పెద్దలకు అందుతున్న సమాచారంగా ఉంది అయితే నెల్లూరు పెద్దారెడ్డిని హైకమాండ్ పిలిచి బుజ్జగిస్తుందా ఏదైనా పదవి ఇస్తారా లేక లైట్ తీసుకుంటారా అన్నది చూడాల్సి ఉంది. అయితే పదవులు ఊరకే రావు అన్నది కూడా కొత్త రాజకీయ సామెతగా గుర్తు చేసుకోవాలి. ఆ పార్టీ నుంచి ఈ పార్టీకి వచ్చి ఎన్నికల్లో కొంత హెల్ప్ చేస్తే చేయవచ్చు కానీ మొదటి నుంచి పార్టీలో ఉన్న వారికే టీడీపీ ఇపుడు గుర్తించి గౌరవిస్తోందని అంటున్నారు ఓపికగా ఉంటే ఏమైనా మంచి జరగవచ్చేమో కానీ ఇలా అసంతృప్తిని బయటేసుకుంటే మాత్రం కష్టమే అని అంటున్నారు.

# సాయం కోసం వెళితే జైలుకు జార్జియాలో భారతీయ అమెరికన్ అరెస్ట్




**అమెరికా:**అమెరికాలోని జార్జియా రాష్ట్రంలో ఒక భారతీయ అమెరికన్ వ్యక్తి దాదాపు 40 రోజులకు పైగా జైలులో ఉన్నారు. ఒక చిన్నారిని కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించారనే తీవ్రమైన ఆరోపణలపై ఆయనను అరెస్ట్ చేశారు. అయితే అతని లీగల్ టీమ్ మాత్రం సంఘటన స్థలంలో రికార్డ్ అయిన సెక్యూరిటీ ఫుటేజ్ ఈ ఆరోపణలకు పూర్తి విరుద్ధంగా ఉందని గట్టిగా వాదిస్తోంది. ఇది కేవలం అపార్థం అని పేర్కొంది.

మార్చిలో అక్వార్త్‌లోని ఒక వాల్‌మార్ట్‌లో ఈ సంఘటన జరిగింది. కరోలిన్ మిల్లర్ అనే మహిళ, తాను తన 2 ఏళ్ల కొడుకుతో మోటరైజ్డ్ కార్ట్‌లో వెళ్తుండగా, మహేంద్ర పటేల్ అనే వ్యక్తి తన ఒడిలో నుండి బిడ్డను లాగడానికి ప్రయత్నించారని ఆరోపించింది. తాను - పటేల్ బిడ్డ కోసం పెనుగులాట చేశామని ఆమె పోలీసులకు.. స్థానిక మీడియాకు తెలిపారు.

అయితే పటేల్ అటార్నీ యాష్లీ మర్చంట్ మొత్తం సంఘటనను తప్పుగా అర్థం చేసుకున్నారని వాదిస్తున్నారు. మర్చంట్ వాదన ప్రకారం.. ఆ మోటరైజ్డ్ కార్ట్ ఒక డిస్‌ప్లేను గుద్దేసింది, దానితో బిడ్డ కింద పడిపోకుండా ఆపడానికి పటేల్ అకస్మాత్తుగా.. సహజంగానే ముందుకు వంగి చేయి చాచారు.ఈ కేసులో స్టోర్‌లోని ఆడియో లేని నిఘా ఫుటేజ్ కీలక ఆధారంగా మారింది. ఈ వీడియోలో పటేల్ క్లుప్తంగా మిల్లర్‌తో సంభాషించడం కనిపిస్తుంది. అతను ఆమె ఒడి వైపు చేయి చాచినట్లుగా కనిపించిన వెంటనే త్వరగా వెనక్కి తగ్గుతాడు. వీడియోలో ఎటువంటి స్పష్టమైన పోరాటం లేదా ఎక్కువ సేపు తాకడం కనిపించదు. పక్కనే ఉన్న ఒక వ్యక్తి వారి వైపు చూస్తాడు కానీ జోక్యం చేసుకోడు.ఈ ఫుటేజ్ కిడ్నాప్ ప్రయత్నం లేదా దాడి జరగలేదని స్పష్టంగా నిరూపిస్తుందని మర్చంట్ అంటున్నారు. "బిడ్డను స్థిరపరచడానికి అతను ఒక్క క్షణం పాటు వంగారు," అని ఆమె అన్నారు. ఇది కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించే వ్యక్తి చేసే పని కాదని గట్టిగా వాదించారు.తర్వాత పటేల్ మళ్ళీ మిల్లర్ పక్క నుండి వెళ్తూ, తాను కనుగొన్న టైలెనాల్‌ను ఆమెకు చూపించడం వీడియోలో కనిపిస్తుంది. వారు కొద్దిసేపు సంజ్ఞలు మార్చుకుంటారు, ఆపై అతను వెళ్ళిపోతాడు. ఆ తర్వాత మిల్లర్ స్టోర్ ఉద్యోగికి ఈ సంఘటన గురించి నివేదిస్తుంది. అతను పోలీసులకు ఫోన్ చేశాడు.సంఘటన జరిగిన మూడు రోజుల తర్వాత పటేల్‌ను అరెస్ట్ చేశారు. ఏప్రిల్ 3న కాబ్ కౌంటీ గ్రాండ్ జ్యూరీ అతనిపై కిడ్నాప్ ప్రయత్నం, సాధారణ దాడి, కొట్టడం ఆరోపణలతో అభియోగాలు మోపింది. అప్పటి నుండి అతను కాబ్ కౌంటీ అడల్ట్ డిటెన్షన్ సెంటర్‌లో బెయిల్ లేకుండా జైల్లో ఉన్నాడు.పటేల్ లీగల్ టీమ్ నిఘా వీడియోను సబ్పోనా చేసి, దానిని సాక్ష్యంగా కోర్టుకు సమర్పించింది. అయితే ప్రాసిక్యూటర్లు ఇంకా పటేల్‌కు బెయిల్ ఇవ్వడానికి అంగీకరించలేదు.ఈ కేసు భారతీయ అమెరికన్ సమాజంలో దృష్టిని ఆకర్షించింది. పటేల్‌కు మద్దతుగా %జష్ట్రుఅస్త్రవ.శీతీస్త్ర%లో ఒక పిటిషన్ వేశారు. పటేల్‌ను భారతీయ అమెరికన్ సమాజంలో గౌరవనీయమైన సభ్యుడిగా అభివర్ణిస్తూ, అతనిపై ఉన్న ఆరోపణలను ఉపసంహరించుకోవాలని కోరుతోంది.ఈ సంఘటన పటేల్ కుటుంబాన్ని తీవ్రంగా కలచివేసిందని, అతని వృద్ధ తల్లిని చూసుకోవడానికి.. వారి వ్యాపారాన్ని నిర్వహించడానికి వారు ఇబ్బందులు పడుతున్నారని మర్చంట్ చెప్పారు. "అతను సహాయం చేయడానికి ప్రయత్నించిన వ్యక్తి అని.. బిడ్డను కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించే వ్యక్తి కాదు," మర్చంట్ పునరుద్ఘాటించారు.అయితే, అధికారులు ఈ నిఘా ఫుటేజ్ గురించి బహిరంగంగా ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. కాబ్ కౌంటీ డిస్ట్రిక్ట్ అటార్నీ కార్యాలయం.. పోలీసులు విచారణలకు స్పందించడానికి నిరాకరించారు. కరోలిన్ మిల్లర్ కూడా ఈ విషయంపై మరింత మాట్లాడటానికి నిరాకరించారు.

రాబోయే మంగళవారం జరగబోయే బెయిల్ విచారణ సందర్భంగా న్యాయస్థానం ఈ నిఘా ఫుటేజ్‌ను ఎలా విశ్లేషిస్తుందో దానిపైనే ఇప్పుడు కేసు ఆధారపడి ఉంది.

# పాక్ తో యుద్ధం..మోదీ మీ కోరిక తీరుస్తారు

**న్యూఢిల్లీ :** వచ్చే ఎన్నికల్లో గెలిస్తే వెయ్యేళ్లు గుర్తుండేలా పాలన పాక్ ఆక్రమిత కశ్మీర్ ను స్వాధీనం చేసుకుంటాం..ఇవీ గత ఏడాది ఎన్నికలకు ముందు బీజేపీ నాయకుల వ్యాఖ్యలు.. సహజంగానే కశ్మీర్ అంశాన్ని చూపించి బీజేపీ నాయకులు రాజకీయ లబ్ధి పొందాలని అనుకుంటారు. ప్రజలు కూడా కశ్మీర్ విషయంలో ఏదైనా గట్టి చర్య తీసుకోవాలంటే అది బీజేపీకే సాధ్యం అని నమ్ముతుంటారు.కశ్మీర్ కు ప్రత్యేకత కల్పించే ఆర్టికల్ 370ని పట్టుబట్టి 2019లో రద్దు చేయడంతో బీజేపీపై ప్రజలకు మరింత నమ్మకం ఏర్పడింది. ఇక గత ఎన్నికలలో చెప్పినట్లుగా పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ను తిరిగి స్వాధీనం చేసుకోవడం ఎప్పుడు?పీవోకే విషయంలో బీజేపీ రాజకీయ ప్రకటనలు చేసినా ప్రజలు ఎవరూ పెద్దగా నమ్మలేదు. కారణం.. అది కొంత సంక్లిష్టతలతో కూడిన వ్యవహారం



కావడమే.అయితే, పీవోకే స్వాధీనం మాట అటుంచితే..పెహల్గాంలో ఉగ్రవాదులు అత్యంత దారుణంగా పర్యటకులపై దాడికి దిగడం.. వారికి పాకిస్థాన్ మద్దతు ఉందని తేలడంతో భారత్ తన ప్రతీకారానికి సిద్ధం అవుతోంది.సైన్యానికి ఇప్పటికే భారత ప్రధాని మోదీ స్వేచ్ఛ ఇచ్చారు. త్రివిధ దళాధిపతులతోనూ భేటీ అయ్యారు. సైన్యం, నేవీ సన్నద్ధత కూడా ప్రకటించాయి. ఇక మిగిలింది ప్రతీకారం ఎప్పుడా? అనేదే. ఈ నేపథ్యంలోనే భారత రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ ఉద్రిక్తతల సమయంలో రక్షణ మంత్రి వ్యాఖ్యలకు ఎలాంటి విలువ ఉంటుందో అందరికీ తెలిసిందే. సాక్షాత్తు అలాంటి రక్షణ మంత్రి అయిన రాజ్ నాథ్ మాట్లాడుతూ.. భారత్ పై దాడులకు తగిన రీతిలో సమాధానం ఉంటుందని అన్నారు.మోదీ పట్టుదల, పనితీరు గురించి ప్రజలకు తెలుసని.. ప్రజలు కోరుకున్నది ఆయన కచ్చితంగా నెరవేరుస్తారని కూడా రాజ్ నాథ్ వ్యాఖ్యానించారు. సరిహద్దుల భద్రత, సైనికుల ప్రాణాలను బాధ్యత అని పేర్కొన్నారు.

# తెలంగాణ హైకోర్టు జడ్జి గిరిజా ప్రియదర్శిని మృతి



**హైదరాబాద్:**తెలంగాణ హైకోర్టు జడ్జి గిరిజా ప్రియదర్శిని మృతిచెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతున్న ఆమె ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో ఆదివారం నాడు తుదిశ్వాస విడిచినట్టు వారి కుటుంబ సభ్యులు వాపోయారు.ఈరోజు ( సోమవారం, మే 5 ) మధ్యాహ్నం హైదరాబాద్‌లోని మహా ప్రస్థానంలో అంత్యక్రియలు జరుగనున్నాయి. ఆమె మృతిపట్ల న్యాయమూర్తులు, న్యాయవాదులు, పలువురు రాజకీయ నేతలు, ప్రముఖులు సంతాపం ప్రకటిస్తున్నారు. జిల్లా కోర్టు న్యాయమూర్తి నుంచి ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తిగా ఎదిగి న్యాయసేవల రంగంలో ఆమె చేసిన కృషిని గొప్పదని తెలంగాణ న్యాయ మూర్తుల సంఘం కొనియాడింది.జస్టిస్ గిరిజా ప్రియదర్శిని ఏపీలోని విశాఖపట్టణానికి చెందిన వ్యక్తి. ఆమె ఆంధ్ర విశ్వవి ద్యాలయం నుంచి సోషియాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటి కల్‌సైన్స్‌లో పీజీ పూర్తి చేశారు. 1995లో విశాఖపట్నంలోని ఎన్.బి.ఎం లా కాలేజీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 1997లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి లేబర్ అండ్ ఇండస్ట్రియల్ లాలో ఎల్.ఎల్.ఎం. పూర్తిచేశారు.

1995లో లాయర్‌గా ఎన్‌రోల్ అయిన ఆమె విశాఖ జిల్లా కోర్టులో ఏడు సంవత్సరాలు ప్రాక్టీస్ చేశారు. ఆ తర్వాత 2008 లో తొలిసారిగా అదనపు జిల్లా జడ్జిగా బాధ్యతలు చేపట్టారు. 2016 ఆగస్టు నుంచి 2018 డిసెంబరు వరకు ఒంగోలు ప్రిన్సిపల్ జడ్జిగా, 2019 జనవరి నుంచి 2020 అక్టోబరు వరకు ఆదిలాబాద్ ప్రిన్సిపల్ జిల్లాజడ్జిగా, తర్వాత 2022 మార్చి వరకు కరీంనగర్ ప్రిన్సిపల్ జిల్లాజడ్జిగా బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ హైకోర్టు జడ్జిగా బాధ్యతలు స్వీకరించే కంటే ముందు.. గిరిజా ప్రియదర్శిని.. రాష్ట్ర లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీగానూ పనిచేశారు. 2022 మార్చిలో ఆమె తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా బాధ్యతలు చేపట్టారు.

# కరాచీ బేకరీ పేరు మార్చాలంటూ వైజాగ్ లో నిరసనలు

**విశాఖ :** కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ పాకిస్తాన్ పై ఆగ్రహం అంతకంతకూ పెరుగుతోంది. ముఖ్యంగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ పై కేంద్రం దాడి చేయాల్సిందేనన్న డిమాండ్లు కూడా పెరుగుతున్నాయి. అదే సమయంలో పాకిస్తాన్ లోని కరాచీ నగరం పేరుతో ఉన్న కరాచీ బేకరీ పేరు మార్చాలంటూ విశాఖలో ఇవాళ నిరసనలు జరిగాయి. పహల్గాం దాడి నేపథ్యంలో ఈ కొత్త డిమాండ్ తెరపైకి వచ్చింది.పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్ నగరం పేరుతో ఉన్న కరాచీ బేకరి పేరును మార్చాలని డిమాండ్ చేస్తూ ఇవాళ విశాఖలో హిందూ జన జాగరణ సమితీ నిరసనలు చేపట్టింది. ఈ గ్రూపు కార్యకర్తలు కరాచీ బేకరి వద్ద ప్లకార్డులతో నిరసనలు చేపట్టారు. వాటిలో కరాచీ పేరు తొలగించి భారత్ ను గౌరవించాలనే నినాదాలు ఉన్నాయి. జాతీయ జెండాలతో జాగరణ సమితి కార్యకర్తలు ఈ నిరసన చేపట్టారు. కాసేపు నిరసనల తర్వాత వారు అక్కడి నుంచి




వెళ్లిపోయారు.ఇప్పటివరకూ భారత్-పాక్ మధ్య ఎన్ని విభేదాలున్నా, యుద్ధాలు కూడా జరిగినా కరాచీ బేకరి పేరు మార్పు డిమాండ్ మాత్రం ఎక్కడా వినిపించలేదు. కానీ ప్రస్తుతం పహల్గాం దాడి తర్వాత మాత్రం ఇలా కరాచీ బేకరీ పేరుపై కూడా హిందూ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఇలా నిరసనలకు దిగడం చర్చనీయాంశంగా మారింది. అయితే నిరసన శాంతియుతంగానే సాగడంతో పోలీసులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు.మరోవైపు పహల్గాం దాడికి ప్రతీకారంగా పాకిస్తాన్ పై పరిమితంగా అయినా దాడి చేసేందుకు భారత్ సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రధాని మోడీ త్రివిధ దళాధిపతులతోనూ సమావేశమయ్యారు. ఇవాళ రక్షణ కార్యదర్శితోనూ భేటీ అయ్యారు.

# తన సంస్థకు యాపిల్ ఎంత ఇచ్చిందో చెప్పిన బఫెట్



**అమెరికా:** వారెన్ బఫెట్ ను ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రపంచంలోనే దిగ్గజ ఇన్వెస్టర్ గా పేరున్న ఆయన.. ప్రపంచంలోనే తోపు కంపెనీల్లో ఒకటైన యాపిల్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. యాపిల్ ను ఇంత పెద్ద కంపెనీగా చేయటంలో కీలకమైన ఇద్దరు వ్యక్తుల ప్రస్తావన తీసుకురావటమే కాదు..వారిలో ఎవరు గొప్పా? అన్న విషయాన్ని తనదైన శైలిలో చెప్పేశారు. అంతేకాదు.. తన సంస్థ బెర్క్ షైర్ కు యాపిల్ ఎంత చేసిందో.. తన సంస్థకు తాను కూడా అంత చేయలేదంటూ పొగడ్తల వర్షాన్ని కురిపించారు. తన సంస్థ వార్షిక సమావేశంలో బఫెట్ ఈ వ్యాఖ్యలు చేశారు.తన సంస్థలో యాపిల్ చేసిన కీ రోల్ గురించి బఫెట్ మాట్లాడుతూ.. "బెర్క్ షైర్ సంస్థకు టిమ్ కుక్ నా కంటే ఎక్కువ చేశారు. ఆయన చేసిన దానికి క్రెడిట్ తప్పకుండా ఇవ్వాల్సిందే. స్టీవ్ జాబ్స్ తో నాకు కొంత పరిచయం ఉంది. అతడు చేసినట్లుగా మరెవరూ చేయలేరు. యాపిల్ ను క్రియేట్ చేయటం స్టీవ్ కే సాధ్యమైంది. కానీ.. ఆ సంస్థను టిమ్ వలే పెంచి పెద్దది చేయటం ఎవరికీ సాధ్యం కాదు' అంటూ వ్యాఖ్యానించారు.స్టీవ్ జాబ్స్ అనంతరం టిమ్ కుక్ 2011లో యాపిల్ సీఈవోగా బాధ్యతలు చేపట్టటం తెలిసిందే. నిజానికి యాపిల్ షేర్ విలువ టిమ్ కుక్ కాలంలోనే భారీగా పెరిగింది. ఇక.. బఫెట్ సంస్థ అయిన బెర్క్ షైర్ కు యాపిల్ సంస్థకు ఉన్న అనుబంధాన్ని చూస్తే.. 2016-19 మధ్య ఈ సంస్థ యాపిల్ లో దాదాపు 35 బిలియన్ డాలర్లు పెట్టగా.. 2023 నాటికి అవి కాస్తా 173 బిలియన్ డాలర్లుగా మారాయి. పెట్టిన పెట్టుబడికి యాపిల్ భారీగా రిటర్న్ ఇచ్చినప్పటికీ 2024లో యాపిల్ కు సంబంధించి తన వద్ద ఉన్న షేర్లలో 67 శాతం అమ్మేశారు. కేవలం 30 కోట్ల షేర్లను మాత్రమే ఉంచుకున్నారు.ప్రస్తుతం యాపిల్ షేరు విలువ 205 డాలర్లు. బఫెట్ సంస్థ వద్ద ఉన్న యాపిల్ షేర్ల విలువ ఇప్పుడు 62 బిలియన్ డాలర్లుగా చెబుతారు. ఇక.. వారెన్ బఫెట్ విషయానికి వస్తే.. తాజా సమావేశంలో ఆయన కీలక ప్రకటన చేశారు. తాను రిటైర్మెంట్ తీసుకోనున్నట్లు చెప్పారు. ఈ ఏడాది చివరి నాటికి తాను సంస్థ సీఈవో పదవి నుంచి వైదొ లుగు తానని చెప్పటం ద్వారా.. ఈ ఇన్వెస్ట్ మెంట్ గురు తన సుదీర్ఘ వ్యాపార జీవితానికి ఫుల్ స్టాప్ పెట్టే వేళను ప్రకటించేశారు.

# గంటా ప్రత్యర్థికి టీడీపీ కండువా



**విశాఖ:**విశాఖ జిల్లాలో మాజీ మంత్రి టీడీపీ నాయకుడు అయిన గంటా శ్రీనివాసరావు ఎంత పవర్ ఫుల్ లీడర్ అన్న సంగతి తెలిసిందే. ఆయన ఏ రోజూ ఎన్నికల్లో ఓటమి పాలు కాలేదు. ఒకసారి ఎంపీగా అయిదు సార్లు ఎమ్మెల్యేగా రెండు సార్లు మంత్రిగా పనిచేసిన గంటా తన రాజకీయ జీవితంలో ఎన్నో ఎత్తులు చూశారు.ఆయన గెలిస్తే చాలు మంత్రి పదవి ఖాయం అన్న మాట ఉండేది. అలాంటిది ఈసారి మాత్రం అలా కుదరలేదు. 2024లో భీమునిపట్నం నుంచి ఎమ్మెల్యేగా గంటా గెలిచారు. ఆయన అంచనాలు తపకుండా టీడీపీ కూడా అధికారంలోకి వచ్చింది. కానీ గంటాకు చాన్స్ దక్కలేదు. జస్ట్ ఎమ్మెల్యేగా ఉండిపోయారు.ఇది ఇలా ఉంటే ఆయన మాట హైకమాండ్ వద్ద పెద్దగా చెల్లడంలేదా అన్న చర్చ కూడా సాగుతోంది. ఎందుకంటే ఆయన రాజకీయ ప్రత్యర్థి గా మారిన మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావుకు టీడీపీ కండువా కప్పుతోంది అని అంటున్నారు. తొందరలోనే అది జరగనుంది అని కూడా పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది.విశాఖ మేయర్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి గెలిచేందుకు అవిశ్వాసం నెగ్గేందుకు ఒకే ఒక్క ఓటు తారకమంత్రంగా పనిచేసింది. ఆ ఓటే అవంతి కుమార్తె ఆరవ వార్డు కార్పోరేటర్ అయిన లక్ష్మీ ప్రియాంక. ఇలా టీడీపీకి సరైన సమయంలో ఆదుకున్న అవంతి మీద పార్టీ పెద్దలు ఎంతో దయ చూపుతున్నారుట.దాంతో ఒకనాడు తానుగా కోరి వెళ్ళి పసుపు తీర్థం పుచ్చుకుంటాను అంటే స్పందించని వారు ఇపుడు ఆయనని కావాలని పిలుస్తున్నారుట. దాంతో అవంతి వర్గం ఉబ్బితబ్బిబ్బు అవుతోంది. అన్నీ అనుకూలిస్తే అవంతి తొందరలోనే పసుపు పార్టీలో చేరి కొత్త తమ్ముడు అయిపోతారు అని అంటున్నారు.అయితే అవంతి టీడీపీలో చేరడం గంటాకు ఇష్టం లేదని అంటున్నారు. నిజానికి గంటా వల్లనే అవంతి చేరిక కూడా గతంలో ఒకసారి బ్రేక్ పడింది అని కూడా అంటున్నారు. గంటాయే అవంతిని రాజకీయాల్లోకి తెచ్చారు. ఆయన వల్లనే ప్రజారాజ్యం నుంచి ఎమ్మెల్యేగా తొలిసారి అవంతి గెలిచారు. అలా గంటాను రాజకీయ గురువుగా చేసుకుని ఎంపీగా కూడా మరోసారి నెగ్గారు.కానీ 2019 ఎన్నికల ముందు ఇద్దరి మధ్యన భీమిలీ సీటు ఫైట్ తెచ్చింది. దాంతో గంటాతో విభేదించి ఆయన వైసీపీలో చేరారు అక్కడ మంత్రి అయ్యారు. ఇక గంటా వైసీపీలోకి రావాలని చూసినపుడు అవంతి అక్కడ అడ్డు చక్రం వేశారు అని అంటారు.ఇలా ఇద్దరూ ఒకరి పొడ మరొకరు గిట్టకుండా అయిదారేళ్ళుగా రాజకీయ సమరమే సాగిస్తున్నారు. అలాంటిది అవంతి టీడీపీలో చేరడానికి సిద్ధమవుతున్న వేళ గంటా వర్గం రియాక్షన్ వేరేగా ఉందని అంటున్నారు అయితే గంటాను జస్ట్ ఎమ్మెల్యేగా మాత్రమే చేసిన అధినాయకత్వం ఆయనకు పెద్దగా గిట్టని ఒకనాటి ప్రత్యర్థి అవంతిని పార్టీలోకి తీసుకుని రావడం ద్వారా ఏ రకమైన సందేశం ఇస్తున్నారు.

# వైసీపీ మాజీ ఎమ్మెల్యే అరెస్టుకు పోలీసుల ప్రయత్నాలు..




**అమరావతి :**కూటమి ప్రభుత్వంలో వైసీపీ నేతల అరెస్టుల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికే వివిధ కేసుల్లో పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ లిస్టులో రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పేరు కూడా చేరింది. ఆయన అనుచరులు 10 మందిని అరెస్టు చేసిన పోలీసులు, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి కోసం జల్లెడ పడుతున్నారు. ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు మూడు ప్రత్యేక దర్యాప్తు బృందాలను రంగంలోకి దింపారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గత నెలలో సత్యసాయి జిల్లా రామగిరి మండలం కుంటిమద్దిలో పర్యటించారు. ఆ సమయంలో జగన్ హెలికాప్టర్ పై వైసీపీ శ్రేణులు మూకుమ్మడిగా పడ్డారు. ఈ సంఘటనతో మాజీ ముఖ్యమంత్రి భద్రతకు ప్రమాదం ఏర్పడిందని ప్రభుత్వం కేసు పెట్టింది. ఆ ఘటనలో హెలీకాప్టర్ విండ్ షీల్డ్ దెబ్బతిన్నది. ఈ ఉదంతంలో ప్రభుత్వ భద్రత వైఫల్యంపై వైసీపీ విమర్శలు చేయగా, ఇప్పుడు ఆ పార్టీ నేతలనే పోలీసులు అరెస్టు చేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగా వైసీపీ కార్యకర్తలు మాజీ సీఎం జగన్ హెలీకాప్టరుపైకి దూసుకువెళ్లారని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు ప్రధాన సూత్రధారిగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పేరు చేర్చారు. ఆయనను ఏ1గా గుర్తించి కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆదివారం 10 మందిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చగా, అందరికీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. కాగా, ఏ1, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తిని అరెస్టు చేసేందుకు పావులు కదుపుతున్నారు. కేసులో అరెస్టు కాకుండా ముందస్తు బెయిల్ కోసం మాజీ ఎమ్మెల్యే కోర్టును ఆశ్రయించారని చెబుతున్నారు.మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి కోసం పోలీసులు పెద్ద ఎత్తున గాలిస్తున్నారు. ఆయన ఆచూకీ కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, విజయవాడకు ప్రత్యేక బృందాలు వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. కాగా, ఈ కేసులో తోపుదుర్తిని అరెస్టు చేయకుండా పోలీసులు అలసత్వం వహించారని డీజీపీ కార్యాలయం ఆగ్రహించిందని అంటున్నారు. దీంతో ఆదివారం ఆఘమేఘాలపై వైసీపీ నేతలను అరెస్టు చేశారు. ఈ సమాచారంతో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ రామగిరి పోలీసుస్టేషనుకు రాగా, పోలీసుల సూచనలతో కొద్దిసేపటి తర్వాత ఆయన వెనక్కి వెళ్లిపోయారు. కానీ, జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ మాత్రం సుమారు 30 నిమిషాల పాటు పోలీసుస్టేషనులోనే గడిపారు.

# లిక్కర్ స్కాంలో ఎంపీ కేశినేని మాజీ ఎంపీ ఆరోపణ



**అమరావతి :**రాష్ట్రంలో సంచలనంగా మారిన లిక్కర్ స్కాంలో టీడీపీ ఎంపీ కేశినేని చిన్నికి సంబంధాలు ఉన్నాయని ఆయన సోదరుడు, మాజీ ఎంపీ కేశినేని నాని ఆరోపించారు. తన 'ఎక్స్' అకౌంటులో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అలియాస్ చిన్నిపై తీవ్ర ఆరోపణలు చేస్తూ లిక్కర్ స్కాంలో ఆయన పాత్రపై విచారణ జరపాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును డిమాండ్ చేశారు. ప్రస్తుతం లిక్కర్ స్కాంలో వైసీపీ నేతలు అరెస్టు అవుతున్నారు. ఈ సమయంలో టీడీపీ ఎంపీకి సంబంధం ఉందంటూ వైసీపీ నేత, మాజీ ఎంపీ కేశినేని నాని ఆరోపించడం చర్చనీయాంశంగా మారింది.బెజవాడ బ్రదర్స్ కేశినేని చిన్ని, ఆయన అన్న కేశినేని నాని మధ్య చాలాకాలంగా విభేదాలు ఉన్న విషయం తెలిసిందే. కొద్ది రోజులుగా ఈ ఇద్దరూ సోషల్ మీడియాలో తీవ్రంగా విమర్శించు కుంటు న్నారు. ముఖ్యంగా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు 60 ఎకరాలు తీసుకున్నా ఉర్సా కంపెనీ ఎంపీ కేశినేని చిన్ని బినామీ అంటూ గతంలో మాజీ ఎంపీ కేశినేని నాని ఆరోపించారు. గత పది పదిహేను రోజులుగా ఈ విషయం రాష్ట్రంలో తీవ్ర రాజకీయ దుమారం రేపగా, తాజాగా లిక్కర్ స్కాంలోనూ ఆయనకు పాత్ర ఉందని మాజీ ఎంపీ ట్వీట్ చేయడం సంచలనంగా మారింది.లిక్కర్ స్కాంలో ప్రధాన నిందితుడు రాజ్ కేశిరెడ్డి, ఆయన సన్నిహితుడు, మరో నిందితుడు పైలా దిలీప్ తో ఎంపీ కేశినేని చిన్నికి వ్యాపార సంబంధాలు ఉన్నాయని మాజీ ఎంపీ కేశినేని నాని 'ఎక్స్'లో పోస్టు చేశారు. ప్రధాన నిందితుడు కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ కేశినేని శివనాథ్, ఆయన భార్య జానకి లక్ష్మి ప్రైడ్ ఇన్ఫ్రాకాన్ భాగస్వాములుగా ఉన్నారని మాజీ ఎంపీ కేశినేని నాని తెలిపారు. ఈ కంపెనీ ప్లాట్ నంబర్ 9, సర్వే నంబర్ 403, జూబ్లీ హిల్స్, హైదరాబాదులో ఉందని, ఈ చిరునామాతో ఎషాన్వి ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కూడా కొనసాగుతోందని చెప్పారు. ఎషాన్వి ఇన్ఫ్రా ప్రా కంపెనీ కేసిరెడ్డి, ఆయన అనుచరుడు పైలా దిలీప్ కు చెందినది మాజీ ఎంపీ తెలిపారు.అంతేకాకుండా ప్రధాన నిందితుడు కేసిరెడ్డి, ఎంపీ కేశినేని చిన్ని కలిసి పలు వ్యాపారాలు చేస్తున్నారని, రియల్ ఎస్టేట్ కంపెనీలతోపాటు పలు వ్యాపారాల్లో ఇద్దరూ భాగస్వాములు అంటూ ఆయా కంపెనీల పేర్లను మాజీ ఎంపీ వెల్లడించారు. ఇక నిందితుడు కేసిరెడ్డితో కలిసి ఎంపీ కేశినేని చిన్ని లిక్కర్ స్కాంలో దోచుకున్న సొమ్మును విదేశాలకు తరలించారని మాజీ ఎంపీ నాని ఆరోపించారు.ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఈ ట్వీట్ సంచలనంగా మారింది. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు గతంలో ప్రకటించిన మాజీ ఎంపీ కేశినేని నాని మాత్రం తన తమ్ముడు ఎంపీ కేశినేని చిన్ని టార్గెట్ గా ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ఆరోపణలు గుప్పిస్తున్నారు. గతంలో ఉర్సా, ఇప్పుడు లిక్కర్ స్కాంలో ఆయన ప్రమేయంపై విమర్శలు చేశారు. మధ్యలో విజయవాడలో ఎంపీ కార్యాలయానికి ఎన్టీఆర్ పేరు పెట్టడాన్ని ఆక్షేపించారు. మాజీ ఎంపీ ఆరోపణలపై ఎంపీ కేశినేని స్పందించాల్సివుంది.

# నాలుగేళ్ల క్రితం బాలికను వేధించాడు ఇప్పుడేమో ఆమె తండ్రిని చంపేశాడు



**తూర్పుగోదావరి:**తూర్పుగోదావరి జిల్లా నిడద వోలులో దారుణ ఉదంతం చోటు చేసుకుంది. ఒక బాలికను వేధింపులకు గురి చేసిన ఉదంతంలో ఫోక్సో కేసు నమోదు కావటం.. తాజాగా ఆ కేసును వెనక్కి తీసుకోమంటే.. ససేమిరా అన్నాడన్న కోపంతో ఆమె తండ్రిని దారుణంగా హతమార్చిన దుర్మార్గం చోటు చేసుకుంది. ఈ తరహా ఘటనలకు పాల్పడే వారిని తేలిగ్గా వదిలిపెట్ట కూడదన్న మండిపాటు వ్యక్తమవుతోంది. నిడ దవోలు పట్టణానికి చెందిన 46 ఏళ్ల షేక్ వల్లీబాషా వంటలు చేస్తుంటాడు. ఆయనకు భార్య.. ఇద్దరు పిల్లలు. నాలుగేళ్ల క్రితం 2021లో వల్లీబాషా చిన్న కుమార్తె ఇంటర్ చదువుతూ ఉండేది. అప్పట్లో ఆమెను నిడదవోలు వైఎస్సార్ కాలనీకి చెందిన అనిల్ కుమార్ వెంటపడి వేధింపులకు గురి చేసేవాడు. లారీ డ్రైవర్ అయిన ఇతగాడి తీరుకు ఆమె భయపడిపోయింది. చివరకు తల్లిదండ్రులకు తాను ఎదుర్కొంటున్న సమస్య గురించి చెప్పటంతో.. వారు పోలీసుల్ని ఆశ్రయించారు.వల్లీబాషా ఫిర్యాదు మేరకు అనిల్ కుమార్ మీద పోక్సో కేసు నమోదు చేశారు పోలీసులు. ప్రస్తుతం కేసు కీలక దశకు చేరుకుంది. ఈ కేసు నిరూపితమైతే శిక్ష పడటం ఖాయమన్న భయంతో పాటు.. ఈ కేసు కారణంగా తనకు పెళ్లి కావటం లేదన్న కోపాన్ని పెంచుకున్నాడు. ఈ క్రమ ంలో వల్లీబాషాతో రాజీకి సైతం ప్రయ త్నించాడు. అయితే.. తన కుమార్తెను వేధిం చిన వాడితో రాజీ కుదుర్చుకోవటానికి వల్లీబాసా ససేమిరా అన్నాడు.ఇదిలా ఉం డగా.. ఈ మధ్యన మరోసారి రాజీ కోసం ప్రయత్నించినా ఫలితం లేకపో యిం ది. దీంతో ఆదివారం తెల్లవారుజామున షాపు తెరిచేందుకు బయటకు వచ్చిన బాషా మీద అనిల్ కుమార్ దాడి చేశాడు. గొంతు.. వీపు భాగాలపై కత్తితో పొడిచేయటంతో తీవ్ర గాయాలు కావటంతో వల్లీభాషా అక్కడికక్కడే మరణిం చాడు. పోలీసులు నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు.

## ఏపీలో విద్యార్థులకు బిగ్ రిలీఫ్ మరో మాట నిలబెట్టుకున్న నారా లోకేష్



**అమరావతి :**ఏపీలో గత ఎన్నికల సమయంలో కూటమి పార్టీల తరపున టీడీపీ నేత నారా లోకేష్ విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు ఓ కీలక హామీ ఇచ్చారు. దాన్ని ఇప్పుడు నిలబెట్టుకుంటున్నారు. వచ్చే నెలలో కొత్త విద్యాసంవత్సరం మొదలుకాబోతున్న నేపథ్యంలో విద్యార్థులపై ఓ భారాన్ని తగ్గిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అంతే కాదు దీన్ని అమల్లో కూడా పెట్టేసింది. దీంతో కొత్త విద్యాసంవత్సరంలో విద్యార్థులు సంతోషంగా స్కూళ్లకు పరుగులు తీయబోతున్నారు.రాష్ట్రంలో గత ఎన్నికల సమయంలో విద్యార్థుల స్కూలు బ్యాగ్ ల భారాన్ని తగ్గిస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. సాధారణంగా ఎన్నికల సమయంలో రాజకీయ నేతలు ఇలాంటి హామీలు ఇవ్వడం మామూలే అని అంతా భావించారు. అధికారంలోకి వచ్చాక గతేడాది దీనిపై వెంటనే చర్యలు తీసుకోవడం సాధ్యం కాలేదు. దీంతో ఇప్పుడు కొత్త విద్యాసంవత్సరం నుంచి విద్యార్థులపై పుస్తకాల భారాన్ని తగ్గించేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇది అమల్లోకి కూడా వచ్చేసింది.

ప్రభుత్వ నిర్ణయం ప్రకారం 1,2 తరగతుల విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ కలిపి ఒక పుస్తకంగా, వాటి వర్క్ బుక్ లు కలిపి మరో పుస్తకంగా తయారు చేశారు. దీంతో ఈ రెండు తరగతుల విద్యార్థులు కేవలం రెండు పుస్తకాలను తీసుకెళ్తే సరిపోతుంది. అలాగే 3,4,5 తరగతుల విద్యార్థులకు గతంలో నాలుగు బుక్స్, నాలుగు వర్క్ బుక్ లు ఉండేవి. ఇప్పుడు వాటిని కుదించారు. కొత్త విధానంలో తెలుగుఇంగ్లీష్ ఒక పుస్తకంలో, మ్యాథ్స్-ఈవీస్ మరో పుస్తకంలో ఉండేలా తయారు చేశారు. వీటి వర్క్ బుక్ లనూ ఇదే విధానంలో ముద్రించారు. దీంతో ఈ మూడు క్లాస్ ల విద్యార్థులూ 4 పుస్తకాలు మాత్రమే తీసుకెళ్లనున్నారు.

వాస్తవానికి దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారుతున్నా విద్యార్థులపై పుస్తకాల భారం తగ్గించేందుకు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కానీ ఈసారి మాత్రం నారా లోకేష్ ఓ స్పష్టమైన మార్పు తెచ్చారు. దీంతో విద్యార్థులపై పుస్తకాల భారం సగానికి సగం తగ్గిపోయింది. సెమిస్టర్ విధానం వల్ల కొంత, పుస్తకాలు కలిపేయడం వల్ల మరికొంత భారం తగ్గింది. దీంతో కొత్త విద్యాసంవత్సరంలో విద్యార్థులకు భారీ ఊరట దక్కినట్లయింది.

## ఆ కేంద్రమంత్రి చొరవతో చెన్నై విజయవాడ వందేభారత్



**విశాఖపట్నం:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతిలో రైల్వే పోషిస్తున్న పాత్ర చాలా కీలకం అనే చెప్పాలి. ఏపీలో వందే భారత్ రైళ్లతో, కొత్త రైల్వే లైన్లతో ఏపీ రైల్వే వ్యవస్థను పరిపుష్టం చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. దేశవ్యాప్తంగా హై ఫై వసతులతో వందే భారత్ రైళ్లను అందుబాటులోకి తెచ్చింది భారతీయ రైల్వే. ఇక తాజాగా ఏపీ వాసులకు వందే భారత్ విషయంలో మరో శుభవార్త చెప్పింది.ఏపీకి మరో శుభవార్త చెప్పిన రైల్వేఇప్పటికే ఇప్పటికే విశాఖ వందే భారత్ కు సామర్ల కోటలో హాల్టింగ్ ఇచ్చింది. సికింద్రాబాద్-విశాఖపట్నం- సికింద్రాబాద్ వందే భారత్ ట్రైన్ కు ఏలూరులో హాల్టింగ్ ఇస్తూ దక్షిణ మధ్య రైల్వే ఆ ప్రాంత వాసులకు వందే భారత్ సౌకర్యం కల్పించిన విషయం తెలిసిందే. ఇక తాజాగా మరో రూట్లో కూడా వందే భారత్ రైలును పొడిగించి శుభవార్త చెప్పింది.

పశ్చిమగోదావరి జిల్లా వాసులకు పండుగ లాంటి విషయాన్ని చెప్పింది రైల్వే శాఖ. నరసాపురం ప్రజల చిరకాల కోరికను నెరవేర్చడానికి నిర్ణయం తీసుకుంది. నరసాపురం చెన్నై మధ్య వందే భారత్ రైలు నడపడానికి దక్షిణ మధ్య రైల్వే సన్నాహాలు చేస్తోంది. నరసాపురం రైల్వే స్టేషన్ లో అందుకు తగినట్టుగా శరవేగంగా పనులు కూడా జరుగుతున్నాయి. రైల్వే బోర్డు అనుమతి వచ్చిన వెంటనే నరసాపురం చెన్నై మధ్య వందే భారత్ రైలు పట్టాలెక్కనుంది.అక్కడివరకు వందేభారత్ రైలు పొడిగింపుప్రస్తుతం చెన్నై- విజయవాడ మధ్య నడుస్తున్న వందే భారత్ రైలు విజయవాడలో ఎక్కువసేపు ఉంటుంది. ఈ రైలును విజయవాడలో ఎక్కువసేపు ఉంచడం వల్ల మిగిలిన రైళ్లకు ఇబ్బందిగా మారుతుంది. ప్లాట్ ఫాం లు ఖాళీ లేక అనేక రైళ్ళ సమయాలు మారుతున్న పరిస్థితి ఉంది. ఈ క్రమంలో ఈ వందేభారత్ రైలును నర్సాపురం వరకు పొడిగిస్తే అక్కడి ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందని భావిస్తుంది.అదేవిధంగా విజయవాడలో ఈ రైలు కారణంగా కలుగుతున్న ఇబ్బందికి ఫుల్ స్టాప్ పెట్టినట్టు అవుతుందని భావిస్తున్న రైల్వే శాఖ ఆలోచన చేస్తుంది . ఈ వందే భారత్ రైలును మొదటి భీమవరం వరకు పొడిగించాలని భావించిన ఆ ఆలోచనను విరమించుకుంది. భీమవరంలో ఈ రైలును ఆపితే బోగిలలో నీళ్లు నింపడానికి అక్కడ సౌకర్యాలు లేకపోవడంతో రైల్వే శాఖ ఈ నిర్ణయాన్ని విరమించుకొని, మచిలీపట్నం వరకైనా పొడిగించాలని ఆలోచించింది.

## తిరుమల శ్రీవారి భక్తులకు అదిరిపోయే శుభవార్త..



**తిరుమల:**తరలి వెళుతూ ఉంటారు. అటువం కలియుగ ప్రత్యక్ష దైవం, ఏడుకొ ండల పైన కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వా మిని దర్శించుకోవడానికి నిత్యం వేలాది సంఖ్యలో భక్తులు తిరుమలకు తరలి వెళు తూ ఉంటారు. అటువంటి భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా ఆలయం వద్ద అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ టిటిడి భక్తులకు స్వామి దర్శన భాగ్యాన్ని కల్పిస్తోంది. అయితే మరింత మెరుగైన వసతులను కల్పించడానికి ప్రయత్నాలు చేస్తున్న టిటిడి తిరుమల శ్రీవారి భక్తులకు తాజాగా శుభవార్త చెప్పనుంది.భక్తుల సౌకర్యం కోసం టీటీడీ కొత్త ఆలోచనతిరుమలకు వచ్చే భక్తులు తిరుపతి నుంచి అలిపిరి, శ్రీవారి మెట్టు దగ్గరకు వెళ్లాలంటే ఆర్టీసీ బస్సులను, ఆటోలను, లేదా క్యాబ్ లను ఆశ్రయించవలసి వస్తుంది. దీంతో భక్తులు జేబులు గుల్ల అవుతున్నాయి. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకున్న టిటిడి భక్తులకు ఆర్థికంగా ఇబ్బంది కలిగిస్తున్న ఈ సమస్య నుంచి పరిష్కారం కోసం కొత్త ఆలోచనలు చేస్తుంది.తిరుపతి రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ నుంచి కాలినడకన వెళ్లే భక్తుల కోసం ఆ మార్గాల వరకు టీటీడీ ఉచిత బస్సులను నడపాలని నిర్ణయిం చినట్లుగా సమాచారం.తిరుపతి నుంచి కాలినడకన తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి వెళ్లే సామాన్య భక్తుల సౌకర్యార్థం టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మార్గంలో కొత్తగా 20 ఎల క్ట్రిక్ బస్సులను నడప నున్నట్టు తెలుస్తోంది.ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసే యోచనఈ బస్సు లలో తిరుపతిలోని రైల్వే స్టేషన్ నుండి, అలాగే బస్టాండ్ నుండి కాలినడక ద్వారా వెళ్లే భక్తులను అలిపిరి మీదుగా, శ్రీవారి మెట్టు వరకు ఉచితంగా తీసుకువెళ్లాలని నిర్ణయం సమాచారం.

## మైనర్ బాలుడిపై మహిళ లైంగిక దాడి



**హైదరాబాద్ :**మైనర్ బాలుడిపై లైంగిక దాడికి పాల్పడిన ఘటనలో ఓ మహిళ జైలు పాలైంది. ఈ సంఘటన హైదరాబాద్ నగర ంలో ఆలస్య ంగా వెలుగుచూసింది. పోలీ సులు, మైనర్ బాలుడి తల్లి తెలిపిన వివ రాల మేరకు.. హైదరాబాద్, జూబ్లీహిల్స్‌లోని సర్వెంట్ క్వాటర్స్‌లో 28 ఏళ్ల మహిళ పని మనిషిగా పని చేస్తోంది. అక్కడి ఓ ఇంట్లో మైనర్ బాలుడు తల్లిదండ్రులతో కలిసి ఉంటు న్నాడు. ఆ పని మనిషి మైనర్ బాలుడికి మాయమాటలు చెప్పి వశపరుచుకుంది. అతడ్ని లైంగికంగా వేధించేది. ఈ విషయం బయటకు చెప్పొద్దంటూ బెదిరించేది.మార్చి నుంచి ఏప్రిల్ వరకు పలు మార్లు అతడిపై లైంగిక దాడికి పాల్పడింది. పని మనిషి సదరు బాలుడ్ని ముద్దు పెట్టుకుంటుండగా బాలుడి తల్లి దగ్గర పని చేసే మేనేజర్ చూశాడు. ఈ విషయాన్ని తల్లికి చెప్పాడు. ఆమె ఆ పని మనిషిని నిలదీసింది. అతడు తనకు తమ్ముడి లాంటి వాడని, ప్రేమతో ముద్దు పెట్టుకున్నానని పని మనిషి చెప్పింది. ఈ నేపథ్యంలోనే బాలుడి తల్లి పని మనిషికి వార్నింగ్ ఇచ్చింది. తన కుమారుడికి దూరంగా ఉండమని అంది. మే 1వ తేదీన బాలుడు తనపై జరుగుతున్న లైంగిక దాడి గురించి తల్లిదండ్రులకు చెప్పాడు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## పహల్గాం ఎపిసోడ్ లో ఉగ్రవాదులకు సాయం..



**న్యూఢిల్లీ :** అన్యాయంగా అమాయకుల ప్రాణాలు తీసిన ఘటనలో ఉగ్రభూతాలకు సాయం చేసినోడు తాజాగా చచ్చిపోయాడు. పోలీసుల విచారణ కోసం తీసుకెళ్లి భద్రతా దళాలు చంపేశాయంటూ కశ్మీర్ కు చెందిన కొందరు నేతలు గగ్గోలు పెడుతున్న వేళ.. అసలు నిజం ఇదంటూ ఒక వీడియో వెలుగు చూసింది. ఇందులో ఇతగాడి ఘనకార్యం కళ్లకు కట్టినట్లుగా కనిపించటంతో ఇప్పటివరకు గగ్గోలు పెట్టిన వారంతా గప్ చుప్ అన్నట్లుగా మారిపోయారు. పహల్గాం ఉగ్రఘటనలో ఉగ్రవాదులకు సాయం చేశాడు 23 ఏళ్ల ఇంతియాజ్ అహ్మద్ మాగ్రే. ఇతన్ని పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో తాను పహల్గాంలో ఉగ్రదాడిలో పాల్గొన్న ఉగ్రవాదులకు తాను ఆహారం.. ఆశ్రయంతో పాటు ఇతర సాయం చేసినట్లుగా అంగీకరించాడు. ఈ క్రమంలో ఉగ్రవాదులను బయటకు తీసుకొస్తానని పోలీసులకు నమ్మబలికాడు అహ్మద్. దీంతో ఆదివారం ఉదయం పోలీసులు.. భద్రతాబలగాలు అతను చెప్పిన వైపు వెళ్లారు. వారికి దారి చూపించేందుకు సాయం చేస్తున్నట్లుగా నటించిన ఇంతియాజ్ అహ్మద్.. తప్పించుకునేందుకు వీలుగా దారిలో ఉన్న వేషా నదిలో దూకేశాడు. అయితే.. ప్రవాహ వేగం ఎక్కువగా ఉండటంతో కొట్టుకుపోయాడు. ఈ మరణంపై తొలుత తప్పుడు ప్రచారం జరిగింది.

విచారణ కోసం తీసుకెళ్లిన ఇంతియాజ్ ను పోలీసులు చంపేశారంటూ మాజీ ముఖ్యమంత్రి ముఫ్తీ మెహబూబా విమర్శించారు. మరికొందరు ఆమె విమర్శలకు బలం చేకూరేలా నోరు పారేసుకున్నారు. ఇలాంటి వేళలోనే అసలు వీడియో బయటకు వచ్చింది. అందులో ఎవరి ప్రమేయం లేకుండానే ఇంతియాజ్ నదిలోకి దూకుతున్న వైనం వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. తొలుత ఈత కొట్టేందుకు ప్రయత్నిస్తూ తప్పించుకునే ప్రయత్నం చేశాడు కాకుంటే.. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో కొట్టుకుపోయాడు. ఈ వీడియో తాజాగా బయటకు వచ్చి వైరల్ గా మారింది. విమర్శకుల నోళ్లకు తాళం పడింది.

## భార్య ముక్కు అందంగా ఉందని కొరుక్కుతిన్నాడు



**పశ్చిమ బెంగాల్ :** 'నిన్ను కొరుక్కు తింటా' అంటూ భార్య మీద తనకున్న ప్రేమను చెప్పేందుకు ఈ సరదా సంభాషణ చాలా జంటల్లో జరుగు తుంటుంది. విన్నంతనే సరదాగా అనిపించే ఈ మాటను చేతల్లో నిజంగానే చేసి చూపించిన ఒక భర్త దుర్మార్గం..భార్యకు పెద్ద కష్టాన్నే తీసుకొచ్చింది. తాజాగా భార్య ముక్కు అందంగా ఉందంటూ ఒక భర్త ఆమె ముక్కును కొరుక్కు తిన్న వైనం షాకింగ్ గా మారింది. ఈ దరిద్రపుగొట్టు ఉదంతం పశ్చిమ బెంగాల్ లో చోటు చేసుకుంది. రాష్ట్రంలోని శాంతీపుర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బేర్పారా ప్రాంతంలో బాపన్ షేక్.. మధు ఖాతూన్ అనే జంట నివసిస్తున్నారు. ఏమైందో ఏమో కానీ ఈ నెల రెండో తేదీ తెల్లవారుజామున మూడు గంటల వేళలో బాపన్ షేక్ ఇంట్లో అలజడి చెలరేగింది. మధు ఖాతూన్ అరుపులు.. కేకలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. ఏమైందో అన్న భయాందోళనలో చుట్టు పక్కల వారు వారి ఇంటి వద్దకు చేరుకున్నారు. అయితే.. ఆమె ముక్కు నుంచి తీవ్రమైన రక్తస్రావం జరగటంతో హడలిపోయారు. వెంటనే ఆమెను ఆసుపత్రికి తీ సుకె ళ్లారు. మరోవైపు తన తల్లితో కలిసి పోలీస స్టేషన్ కు వెళ్లిన మధు ఖాతూన్.. భర్తపై కం ప్లైంట్ చేసింది. అవకాశం దొరికితే తన ముక్కును కొరుక్కు తింటానని చెప్పే తన భర్త అన్నంత పని చేశాడని.. తన భర్త తన ముక్కును పోలీసులకు చెప్పి చేసింది.

## ఆదివారం అర్ధరాత్రి వేళ హటాత్తుగా కర్నూలు ప్రజలు ఉక్కిరిబిక్కిరి



**కర్నూలు:** ఆదివారం అర్ధరాత్రి వేళ కర్నూలు ప్రజలు భయంకర అనుభవం ఎదురైంది. గుర్తుకు వస్తేనే ఒళ్లు జలదరింపునకు గురయ్యే ఈ ఉదం తంలో కర్నూలు పట్టణంలోని పలు ప్రాంతాల వారు శ్వాస తీసుకోవటానికి ఉక్కిరిబిక్కిరి అయ్యారు. అప్పటివరకు అంతా బాగానే ఉన్న పరిస్థి తులు అంత దారుణంగా మారిపో వటానికి.. వేలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావటానికి కారణం ఒక ట్యాంకర్. అవును.. మీరు చదివింది కరెక్టే. ఒక ట్యాంకర్ లో కారణంగా ఆదివారం అర్ధరాత్రి వేళ కర్నూలు పట్టణ ప్రజలకు తీవ్ర అవస్థలకు గురి కావాల్సి వచ్చింది. నేషనల్ హైవే మీదుగా వెళుతున్న ఒక లారీ (హైడ్రో క్లోరిక్ యాసిడ్) లోడ్ తో వెళుతోంది. కారణం ఏమిటన్నది తెలీదు కానీ.. ఉన్నట్లుండి లారీలో నుంచి హైడ్రో క్లోరిక్ యాసిడ్ లీక్ అవుతున్న విషయాన్ని గుర్తించిన లారీ డ్రైవర్.. ఆ ట్యాంకర్ ను అలానే వదిలేసి పారిపోయాడు. ఆదివారం అర్ధరాత్రి వేళ ఈ ఉదంతం చోటు చేసుకుంది. కర్నూలు పట్టణంలోని సంతోష్ నగర్ ఈద్గా ప్రాంతంలో.. వెంకటరమణ కాలనీ వంతెన వద్ద దాన్ని వదిలేసి వెళ్లిపోయాడు. దీంతో.. ఈ గ్యాస్ కారణంగా ఆ చుట్టుపక్కల ఉన్న వేలాది మంది తీవ్ర అవస్థలకు గురయ్యారు. ఒక దశలో శ్వాస తీసుకోవటానికి తీవ్ర అవస్థలకు గురయ్యారు ప్రజలు. ఒకదశలో లీకైన ఈ రసాయనం.. నీళ్ల మాదిరి రోడ్ల మీద ప్రవహించింది. ఈ నేపథ్యంలో సంతోష్ నగర్ నుంచి తుంగభద్ర నది వరకు పెద్ద ఎత్తున ట్రాఫిక్ ఆగిపోయింది. కొద్ది గంటల పాటు తీవ్ర దుర్గంధంతో పాటు శ్వాస తీసుకోవటానికి ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు.

## ఇద్దరు పిల్లల్ని కిరాతకంగా చంపిన తండ్రి..




**సంగారెడ్డి:** మానవ సంబంధాలు నానాటికీ మంట గలిసి పోతున్నాయి అనే అనుమానం ప్రస్తుతం రేకెత్తుతుంది. క్షణికావేశంల ోమన ుషులు మృగం లాగా మారిపోయి దారుణాలకు ఒడిగడు తున్నారు. కంటికి రెప్పలా బిడ్డలను కాపాడా ల్సిన తండ్రి కాలయముడు లాగా మారిపోతున్న ఘటనలు సర్వత్రా చర్చనీయా ంశంగా మారాయి. క్షణికావేశంతో తండ్రులు తమ పిల్లలను చంపిన ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. కుటుంబ కలహాలు, డబ్బు సమస్యలు, మానసిక ఒత్తిడుల వల్ల కొంతమంది తండ్రులు కిరాతకంగా మారుతున్నారు. ఈ తరహా ఘటనే సంగారెడ్డి జిల్లాలో చోటు చేసుకుంది. కొండాపూర్ మండలం మల్కాపూర్‌లో సుభాష్.. తన భార్య, పిల్లలు మారిన్(13), ఆరాధ్య(10) తో కలిసి నివాసం ఉంటున్నాడు. అయితే భార్యాభర్తల మధ్య ఏం జరిగిందో తెలియదు కానీ.. ఆమె ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురైన సుభాష్ దారుణానికి ఒడిగట్టాడు. ఇద్దరు పిల్లలను ఉరివేసి చంపి తాను కూడా ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పిల్లలు గా గుర్తించారు. స్థానికుల సమాచారం మేరకు ఈ ఘటన వెలుగులోకి రావడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. భార్య కోసం చిన్నారులను చంపడం ఏంటని స్థానికులు, వారి బంధువులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.

## ఏపీలో విషాదాన్ని మిగిల్చిన గాలివాన 7 మృతి



**అమరావతి :** ఏపీలో అనూహ్యంగా వచ్చిన గాలివాన తీరని విషాదాన్ని మిగుల్చింది. ఆదివారం ఉదయం మొదలై రాత్రి వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బీభత్సం సృష్టించింది. ఈదురుగాలులకు భారీ వర్షం తోడయ్యి వ్యవసాయ, ఉద్యాన పంటలకు పెద్ద ఎత్తున నష్టం చేసింది. సుమారు 50వేలకు పైగా ఎకరాల్లో వరి పంట దెబ్బతిని ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అంతే కాకుండా గాలుల తీవ్రతకు భారీవృక్షాలు సైతం నేలకొరిగాయి. అంతే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పిడుగులు పడి పలువురు మృతి చెందగా.. చెట్టు కూలిన ఘటనలో ఒకరు మరణించారు. అత్యధికంగా వర్షపాతం నమోదైన ప్రాంతాల్లో కాకినాడ జిల్లా మొదటిస్థానంలో నిలిచింది. ఉమ్మడి చిత్తూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో కూడా వర్షాల ప్రభావం అధికంగానే ఉన్నట్టు అధికారులు వివరించారు. ఇక ఈ క్రమంలోనే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని హోంమంత్రి అనిత అధికారులను ఆదేశించారు.

# హైదరాబాద్ ఐటీ హబ్ లో జల సంక్షోభం

**హైదరాబాద్ :** దేశంలోనే ప్రముఖ ఐటీ హబ్‌గా విలసిల్లుతున్న హైదరాబాద్ మహానగరం ప్రస్తుతం తీవ్రమైన జల సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ముఖ్యంగా ఐటీహబ్ ప్రాంతాలైన కొండాపూర్, మాదాపూర్, గచ్చిబౌలి వంటి పశ్చిమ ,సెంట్రల్ జోన్లలో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. భూగర్భ జలాలు అడుగంటిపోవడం , సరఫరా తగ్గడంతో ఈ ప్రాంతాల ప్రజలు నీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడటం అనివార్యమైంది. ఇది ఇంటి ఖర్చులను విపరీతంగా పెంచుతూ పౌరులపై తీవ్ర భారాన్ని మోపుతోంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు నగరంలోని పలు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ, గత కొన్ని నెలలుగా డిమాండ్ అసాధారణంగా పెరిగింది. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ట్యాంకర్ యజమానులు అధిక ధరలు వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం ఐటీ కారిడార్‌తో పాటు పలు ప్రాంతాల్లో వాటర్ ట్యాంకర్ల ధరలు




ఆకాశాన్నంటుతున్నాయి. ధరల పెరుగుదల ఒక సమస్య అయితే, నీటి సరఫరాలో జాప్యం మరో పెద్ద తలనొప్పిగా మారింది. భారీగా డబ్బు చెల్లించినప్పటికీ, ట్యాంకర్లు సమయానికి రావడం లేదని అనేక ప్రాంతాల నివాసితులు ఫిర్యాదు చేస్తున్నారు. గతంలో రోజుకు 7 నుండి 8 గంటలు ఉండే నగరపాలక సంస్థ నీటి సరఫరా ప్రస్తుతం కేవలం 3 నుండి 4 గంటలకు కుచించుకుపోయింది. దీంతో అనేక కుటుంబాలు తమ ప్రాథమిక అవసరాల కోసం వారానికి ?2,500 నుండి ?3,000 వరకు నీటిపైనే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. భారత వాతావరణ శాఖ మే - జూన్ 2025లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేయడంతో, హైదరాబాద్ నగరంలో వడగాలుల ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఐటీ హబ్ సహా నగరవ్యాప్తంగా పెరుగుతున్న నీటి డిమాండ్‌ను తీర్చడానికి.. ప్రజల కష్టాలను తగ్గించడానికి ప్రభుత్వం ఎలాంటి తక్షణ.. దీర్ఘకాలిక చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. బోరుబావులు ఎండిపోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారాలు కనుగొనాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## ఎకరం రూ.20 కోట్లు అమరావతి భూముల విక్రయానికి ప్రభుత్వం సన్నాహాలు



**అమరావతి :** రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రభుత్వం నిధుల వేట ప్రారంభించినట్లు ప్రచారం జరుగుతోంది. దాదాపు రూ.లక్ష కోట్ల రూపాయలతో రాజధాని అమరావతిని అద్భుతంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్ర ప్రజలపై ఒక్కపైసా భారం పడకుండా పూర్తిగా సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టుగా అమరావతిని ప్రాజెక్టు చేస్తున్నారు. ఇందులో భాగంగా రైతుల నుంచి 34 వేల ఎకరాలను ప్రభుత్వం సమీకరించింది. మరో 20 వేల ఎకరాలు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని చెబుతున్నారు. దీంతో నిధుల సమీకరణకు సంబంధించి తొలివిడతగా నాలుగు వేల ఎకరాలను విక్రయించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెబుతున్నారు. ఈ నెల 2న అమరావతి పనుల పునఃప్రారంభాన్ని ప్రధాని మోదీ చేతులమీదుగా చేపట్టారు. దీనికి దాదాపు రూ.49 వేల కోట్ల అంచనాలతో పనులు ప్రారంభించారు. అయితే ఈ పనుల కోసం ప్రభుత్వం వద్ద ప్రస్తుతం రూ.31 వేల కోట్లు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు చెబుతున్నారు. అదనపు నిధుల సమీకరణతోపాటు ప్రస్తుతం రాష్ట్రం చేసిన కొన్ని అప్పులను తీర్చేందుకు రాజధాని అమరావతి భూములను విక్రయించాలని ప్రభుత్వం భావిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఎకరా రూ.20 కోట్లు కనీస ధర నిర్ణయించి సుమారు 4 వేల ఎకరాలు విక్రయించడం ద్వారా రూ.80 వేల కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెబుతున్నారు. 60:40 నిష్పత్తిలో అభివృద్ధి చేసిన భూములను విక్రయించాలని ప్రభుత్వం భావిస్తోందని అంటున్నారు. అయితే రాజధానిలో ప్రస్తుతం డిమాండును బట్టి అంత ధర చెల్లించి ఎవరు భూములు కొనుగోలు చేస్తారనేది సందేహాస్పదంగా మారింది. అయితే ప్రతిపక్షాలు మాత్రం అమరావతి భూములతో ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని విమర్శలు చేస్తున్నాయి. కానీ, సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టుగా రాజధాని ప్రాంతంలోని ప్రభుత్వం వాటాగా వచ్చిన భూములను విక్రయించి, రాజధానిని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం సమర్థించుకుంటుంది. ప్రభుత్వం అంచనా వేసినట్లు ఎకరా రూ.20 కోట్ల చొప్పున భూమి అమ్ముడైతే రాజధాని నిర్మాణానికి కొత్తగా అప్పు చేయాల్సిన అవసరం లేదని పరిశీలకులు భావిస్తున్నారు. ఏదిఏమైనా ప్రభుత్వ ప్రయత్నం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

# కెనడాలో హిందువులపై ఖలిస్థానీల మరో కుతంత్రం

**కెనడా:** ఖలిస్థానీ వేర్పాటువాదుల నుంచి కెనడాలోని హిందూ సమాజానికి, భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా వస్తున్న ప్రకటనలు, కార్యకలాపాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల టొరొంటోలోని మాల్టన్ గురుద్వారా వద్ద ఖలిస్థానీ అనుకూలవాదులు నిర్వహించిన ప్రదర్శన ఈ ఉద్రిక్తతను మరింత పెంచింది. 'కెనడా నుంచి 8 లక్షల మంది హిందువులను వెనక్కి పంపించేయండి' అనే బహిరంగ నినాదంతో పాటు, భారత ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌ల బొమ్మలను అభ్యంతరకర రీతిలో బోన్‌లో పెట్టి ప్రదర్శించడం ఈ సంఘటన తీవ్రతను తెలియజేస్తుంది. ఈ తాజా సంఘటన కేవలం ఒక నిరసన ప్రదర్శనగా చూడలేం. ఇది కెనడాలో ఖలిస్థానీ మద్దతుదారుల హిందూ వ్యతిరేకత, భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిస్తున్న దుష్ప్రచారం యొక్క కొనసాగింపుగా, మరింత తీవ్ర స్థాయికి చేరిన చర్యగా విశ్లేషించవచ్చు. ఇటీవల ఒక గురుద్వారాలో, మరొక మందిరంలో జరిగిన విధ్వంసకాండ తర్వాత ఈ ప్రదర్శన జరగడం గమనార్హం. ఇది ఖలిస్థానీ కార్యకలాపాలు కేవలం రాజకీయ నిరసనలకే పరిమితం కాకుండా, కెనడాలోని మత సామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలకు కూడా దారితీస్తున్నాయని సూచిస్తుంది. -హిందూ వ్యతిరేక కోణం: కెనడాలోని హిందూ సమాజ నాయకుడు షవన్ బిందా, ఈ సంఘటనపై స్పందిస్తూ ఇది భారత ప్రభుత్వంపై చేస్తున్న ఆందోళన కాదని, ఖలిస్థానీ గ్రూపునకు ఉన్న నిస్సిగ్గు హిందూ వ్యతిరేకత అని స్పష్టం చేశారు. ఈ గ్రూపు కెనడా చరిత్రలో అత్యంత భయంకరమైన




దాడులకు కారణమని, కనిష్క బాంబింగ్ ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఈ సంస్థల చరిత్ర, ప్రమాదకర స్వభావాన్ని గుర్తుచేస్తాయి. 8 లక్షల మంది హిందువులను దేశం నుంచి పంపించాలనే నినాదం, ఇది కేవలం రాజకీయ విభేదాలు కాదని, ఒక మత సమూహాన్ని లక్ష్యంగా చేసుకున్న ద్వేషపూరిత ప్రచారం అని బట్టబయలు చేస్తుంది. -కెనడా ప్రభుత్వంపై ప్రశ్నలు: కెనడియన్ జర్నలిస్ట్ డానియల్ బోర్డ్‌మాన్ కూడా ఈ హిందూ వ్యతిరేక ప్రచార వీడియోను పంచుకుంటూ ఖలిస్థానీలపై చర్యల విషయంలో 'కొత్త ప్రధాని మార్క్ కార్నీకి', 'మాజీ ప్రధాని ట్రూడోకు' ఏదైనా తేడా ఉందా అని ప్రశ్నించడం కెనడా ప్రభుత్వం ఈ విషయంలో వ్యవహరిస్తున్న తీరుపై ఉన్న అసంతృప్తిని ప్రతిబింబిస్తుంది. భావప్రకటనా స్వేచ్ఛ ముసుగులో ద్వేషపూరిత ప్రసంగాలు, ఒక నిర్దిష్ట మత సమూహాన్ని లక్ష్యంగా చేసుకుని దేశం నుంచి పంపించాలనే పిలుపులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమనేది కెనడా ప్రభుత్వం ఆలోచించాల్సిన విషయం. -భారతీయ మంత్రుల లక్ష్యంగా దాడులు:

కేంద్ర మంత్రులను ఖలిస్థానీలు బెదిరించడం ఇది మొదటిసారి కాదు. ఇటీవల రైల్వేశాఖ సహాయమంత్రి రవనీత్ సింగ్ బిట్టూను హత్య చేయడానికి కుట్ర జరుగుతోందని స్వయంగా ఆయనే వెల్లడించారు. అలాగే, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై కూడా ఖలిస్థానీ సంస్థ 'వారిస్ పంజాబ్ దే' నాయకులు కక్ష పెంచుకున్నారని వార్తలు వచ్చాయి. భారత ప్రభుత్వ ప్రతినిధులను, మంత్రులను లక్ష్యంగా చేసుకోవడం, బెదిరింపులకు పాల్పడటం కెనడాలోని ఖలిస్థానీ కార్యకలాపాలు కేవలం దేశీయ అంశాలకు పరిమితం కాకుండా, అంతర్జాతీయ సంబంధాలపై కూడా ప్రభావం చూపే స్థాయికి చేరుకున్నాయని సూచిస్తుంది. కనడాలో ఖలిస్థానీ అనుకూలవాదులు '8 లక్షల మంది హిందువులను పంపించేయండి' అంటూ చేసిన ప్రదర్శన, భారత మంత్రులను అవమానకర రీతిలో చూపించడం అత్యంత అభ్యంతరకరమైన చర్య. ఇది ఖలిస్థానీ ఉద్యమంలోని హిందూ వ్యతిరేక, తీవ్రవాద ధోరణులను మరోసారి స్పష్టం చేసింది. కెనడాలో నివసిస్తున్న హిందూ సమాజ భద్రతకు, అక్కడి మత సామరస్యానికి ఇది ప్రమాదకరమైన సంకేతం. కెనడా ప్రభుత్వం భావప్రకటనా స్వేచ్ఛ హక్కులను గౌరవిస్తూనే, మతపరమైన ద్వేషాన్ని రెచ్చగొట్టే, హింసను ప్రోత్సహించే కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో ఇవి కెనడాలోని వివిధ మత సమూహాల మధ్య వైషమ్యాలకు, భారత్-కెనడా సంబంధాలలో దారితీయవచ్చు.


# ఈడీని కడిగేసిన సుప్రీంకోర్టు..




**న్యూఢిల్లీ :** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) పనితీరుపై భారత సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ముఖ్యంగా ఆధారాలు లేకుండానే అరెస్టులు చేయడం, తప్పుడు కేసులు బనాయించడం వంటి అంశాలపై జస్టిస్ అభయ్ ఎస్ ఓకా నేతృత్వంలోని ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఈడీ విచారణ పద్ధతులపై తీవ్ర సందేహాలను రేకెత్తిస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్ లిక్కర్ స్కాం కేసుతో పాటు పలు ఇతర కేసులలో ఈడీ తీరును గమనించిన సుప్రీంకోర్టు, ఏజెన్సీ వ్యవహార శైలి ఒక అలవాటుగా మారిందని ఘాటుగా వ్యాఖ్యానించింది. సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలుసుప్రీంకోర్టు ఈడీపై ఆగ్రహం వ్యక్తం చేయడానికి గల కారణాలను లోతుగా పరిశీలిస్తే, ఆధారాలు లేని అరెస్టులుపై మండిపడింది. ఈడీ అనేక సందర్భాల్లో పక్కా ఆధారాలు చూపకుండానే వ్యక్తులను అరెస్టు చేస్తోందని సుప్రీంకోర్టు పదేపదే ప్రస్తావించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (%ూమీూూ%) కింద అరెస్ట్ చేయడానికి నిర్దిష్ట కారణాలు, బలమైన ఆధారాలు ఉండాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. కేవలం అనుమానాలతో లేదా బలహీనమైన ప్రాథమిక ఆధారాలతో అరెస్టులు చేయడం రాజ్యాంగం ప్రసాదించిన వ్యక్తి స్వేచ్ఛకు విఘాతం కలిగించడమేనని కోర్టు అభిప్రాయపడింది. ఛత్తీస్‌గఢ్ లిక్కర్ స్కాం కేసులో ఈడీ ఒక్క రూపాయి కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆధారాలు చూపలేదని సుప్రీంకోర్టు ప్రత్యేకంగా పేర్కొనడం ఈడీ వాదనలోని డొల్లతనాన్ని ఎత్తి చూపుతోంది. ఒక భారీ ఆర్థిక నేరంగా చిత్రీకరించబడుతున్న కేసులో నేరానికి సంబంధించిన కీలకమైన "ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్" ను గుర్తించడంలో ఈడీ విఫలమైందని కోర్టు పరోక్షంగా విమర్శించింది. ఈడీ తప్పుడు కేసులు పెడుతోందని, అరెస్టులు చేయడం ఒక అలవాటుగా మారిందని సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు అత్యంత తీవ్రమైనవి. ఇది ఈడీ దర్యాప్తు ప్రక్రియలో పక్షపాతం లేదా దురుద్దేశాలు ఉన్నాయేమోననే అనుమానాలకు తావిస్తోంది. చట్టాన్ని అమలు చేసే సంస్థ చట్ట పరిధిలోనే వ్యవహరించాలని, అధికార దుర్వినియోగానికి సూచిస్తున్నాయి.

## యజమాని ప్రైవేట్ పార్ట్స్ కొరికితిని ప్రాణం తీసిన పెంపుడుకుక్క

**హైదరాబాద్:** హైదరాబాద్ లో దారుణ ఘటన చోటుచేసుకుంది. విశ్వాసానికి ప్రతీకగా చెప్పుకునే కుక్క యజమానిని అత్యంత దారుణంగా హతమార్చింది. సహజంగా యజమాని అంటే కుక్కలు అత్యంత విశ్వాసాన్ని చూపిస్తాయి. వారికి ఏదైనా చిన్న కష్టం వస్తే కూడా అవి తెగ బాధ పడిపోతాయి. యజమానులు చనిపోయిన సందర్భాలలో కూడా మనుషుల మాదిరిగా ఏడుస్తూ యజమాని పట్ల తమ ప్రేమను వ్యక్తం చేస్తున్న కుక్కలు ఎన్నో ఉన్నాయి. యజమాని ప్రాణం తీసిన కుక్కఅటువంటి కుక్కలు కొన్ని సందర్భాలలో యజమానుల ప్రాణాలు తీస్తున్నాయి. గతంలోనూ కుక్కలు యజమానులు ప్రాణాలు తీసిన అనేక ఘటనలు చోటు చేసుకున్నాయి. ఇక తాజాగా హైదరాబాద్లోని మధురానగర్ లో యజమాని ఎంతో ఇష్టంగా పెంచుకున్న ఒక కుక్క అతని ప్రాణాలు తీసింది. పవన్ కుమార్ అనే వ్యక్తి ఓ కుక్కను పెంచుకుంటున్నాడు. అతను ప్రతిరోజు



తన పడుకునేటప్పుడు పెంచుకున్న పెంపుడు కుక్కను కూడా పక్కనే పడుకోబెట్టుకుంటాడు. మర్మాంగాలను కొరికి తిని యజమానిని చంపిన కుక్కఇదే క్రమంలో ఎప్పటిలానే తన పడుకునేటప్పుడు తన పెంపుడు కుక్కను కూడా పక్కనే పడుకోబెట్టుకున్న పవన్ కుమార్ పైన ఊహించని విధంగా కుక్క దాడి చేసింది. అతని మర్మాంగాలను కొరికి తిని ప్రాణం తీసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణాజిల్లాకు చెందిన పవన్ కుమార్, తన స్నేహితుడు సందీప్ తో కలిసి ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. గత ఐదు సంవత్సరాలుగా మధురానగర్ లో నివసిస్తు న్నాడు. అనారోగ్యంతో బాధపడుతున్న పవన్‌నిన్న రాత్రి అనారో గ్యంతో బాధపడుతున్న పవన్ ఆస్పత్రికి వెళ్లి దాదాపు 11 గంటల సమయంలో ఇంటికి వచ్చి తన గదిలో నిద్రపోయాడు. అతని పక్కనే అతను పెంచుకుంటున్న కుక్క కూడా పడుకుంది. ఉదయం ఇంటికి వచ్చిన స్నేహితుడు ఎంతకు తలుపు తీయక పోయేసరికి చుట్టుపక్కల వారిని పిలిచి తలుపులు పగలగొట్టి లోనికి వెళ్లి చూశాడు. అప్పటికే పవన్ చనిపోయాడు. ఇక అతని పెంపుడు కుక్క నోటి నిండా రక్తం కనిపించింది. దీంతో కుక్క తిన్నట్టు వారంతా గుర్తించారు.

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్..

**ప్రజా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి అని**
**సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహణ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్**
**సమస్య విన్న వెంటనే ప్రత్యేక శ్రద్ధ తో వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశం**





**నిర్మల్ :**ప్రతి సోమవారం నిర్మల్ పట్టణంలోనే స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల రోజును నిర్వహించడం జరుగుతుందని ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నందు 1 ఫిర్యాదుదారులు సమస్యలను జిల్లా ఎస్పీకి వివరించారు, నిన్న వెంటనే జిల్లా ఎస్పీ సమాధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలను జారీ చేశారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించినప్పుడే పోలీసుల పట్ల ఉన్న గౌరవం పతక స్థాయికి చేరుకుంటుందని, ప్రజలలో పోలీసుల పై నమ్మకం, కీర్తి ప్రతిష్టలు పెంపొందించబడతాయని తెలిపారు. సుదూర ప్రాంతాల ఫిర్యాదుదారులు జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకోలేని వారు మెసేజ్ యువర్ ఎస్పి కార్యక్రమంలో ద్వారా 8712659599 నంబర్కు వాట్స్అప్ ద్వారా సంప్రదించాలని తెలిపారు.

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్..

**జూన్ 14 న అన్ని న్యాయ స్థానాలలో జరగబోవు జాతీయ లోక్ అదాలత్ గురించి జిల్లా పోలీస్ అధికారులతో ఆన్లైన్ లో సమీక్ష సమావేశం : జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల ఐ.పి.యస్**



**నిర్మల్ జిల్లా :**జూన్ 14 న జరుగబోవు జాతీయ లోక్ అదాలత్ దృష్టిలో ఉంచుకుని సోమవారం నిర్మల్ జిల్లా ముఖ్య కార్యాలయం లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ జిల్లాలోని పోలీస్ అధికారులతో మరియు కోర్టు పోలీస్ అధికారులతో ఆన్లైన్ లో దిశా నిర్దేశాలు చేసారు. వివాదాలు మరియు రాజీ పడే క్రిమినల్ కేసులు, పెండింగ్లో ఉన్న టూ వీలర్ ఫోర్ వీలర్ చలాన్ కేసులు మరియు పెట్టీ కేసులు మొదలైన వాటికి సంభందించిన కేసులను సామం ౕస్యంగా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కక్షి దారులందరికి సమాచారం అందించి ఈ సదవకాశాన్ని వినియోగించుకావాలని తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో కేసు పరిష్కారం ద్వారా వారి యొక్క సమయం మరియు డబ్బును ఆదా చేసుకోగలరనీ తెలపాలన్నారు. ఈ లోక్ అదాలత్ లో పరిష్కారానికి అవకాశం ఉన్న కేసుల వివరాలు తయారు చేసుకుని తగిన వారందరికీ సమాచారం అందేలా చూడాలని తెలియజేసారు. ఈ అమూల్యమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేల వారికి కేసుల గురించి వివరించాలని తెలిపారు

## రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం



**శంషాబాద్ :**కేంద్ర మంత్రివర్యులు శ్రీ నితిన్ గడ్కారీ గారికి శాలువ కప్పి స్వాగతం పలికిన బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్.

కేంద్ర మంత్రివర్యులు శ్రీ నితిన్ గాడ్కరి గారి తెలంగాణ పర్యటన సందర్భంగా జాతీయ రహదారుల శంకుస్థాపన మరియు ఫ్లైఓవర్ ల ప్రారంభోత్సవం కార్యక్రమాలను కేంద్ర మంత్రివర్యులు, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి అన్న గారితో కలిసి ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్ మాట్లాతు శంషాబాద్ లో మరియు రాష్ట్రంలో నూతనంగా నిర్మించబడినటువంటి ఫ్లైఓవర్ ప్రారంభించడంతో అనేకమైన ట్రాఫిక్ సమస్యలు తొలగిపోయాయని అందుకు సహకరించి ఆ పనులను వేగవంతంగా నిర్మాణం చేసి ప్రజల అందుబాటులోకి తీసుకు వచ్చినందుకు తనకు శాలువతో కప్పి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

**పెద్ద ఎత్తున పాల్గొన్నారు సీనియర్ నాయకులు కార్యకర్తలు**



**రాజేంద్రనగర్, మే 05 :** మాజీ మంత్రి శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియో జకవర్గస్థాయి సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో తెరాస సీనియర్ నాయకులు మాజీ మంత్రి శాసనసభ్యులు పట్లోల్ల సబితా ఇంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలం బీసీ సెల్ అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ గౌడ్, రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ బోర్కుంట సతీష్, మండల అధ్యక్షులు మాచర్ల మోహన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, గ చక్రధర్ రెడ్డి, చిన్నగడు రాజేందర్, గుంటి చరణ్, కొమ్ము గోపాల్, మహేష్ యాదవ్, లక్ష్మణ్ నాయక్,
శ్రీశైలం యాదవ్, కృష్ణ పటేల్, రోళ్ల రమేష్, సాగర్, హనుమంతు,జిల్లా శ్రీను, గిరి, కిషోర్,సాయి, నవీన్, సత్తి,కమ్మ సాయి, ఆనంద్, సిద్దు,వీరేష్ వివిధ గ్రామాల గ్రామ అధ్యక్షులు మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై మహిళలు ఉండే ప్రదేశానికి వెళ్లి అవగాహన కల్పిస్తూ రక్షణా గా నిలుస్తున్న సిద్దిపేట షీటీమ్ బృందం

**ఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలి**
**మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుంది**
**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.**
**అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు**
**ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి ఇది ఇస్తాము అది ఇస్తాము కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయి అని మోసం చేసేవారు ఉంటారు జాగ్రత్తగా ఉండాలి**



**సిద్దిపేట:**సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని " ఎన్సాన్ పల్లి గ్రామంలో " ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు,
సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు.పిల్లలను వేసవికాలం అయినందున ఎటుపడితే అటు మరియు ఈతకు పంపవద్దని సూచించారు.
రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర లేదా డాబాపై పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుంది జాగ్రత్త పడాలి మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.అవగాహన కల్పించిన సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, మహిళ కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు లక్ష్మీనా రాయణ, ప్రవీణ్,

# రాజేంద్రనగర్ లో ఘనంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు

**పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు కార్యకర్తలు**



**రాజేంద్రనగర్, మే 05 :** ఎమ్మెల్యే ప్రకాష్ గాడు పుట్టినరోజు సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఆయన నివాసం వద్ద సోమవారం పెద్ద ఎత్తున నాయకుడు కార్యకర్తలు శుభాకాం క్షలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేం ద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవులపల్లి లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పుట్టినరోజు పురస్కరించుకొని నియోజ కవర్గంలో సీనియర్ నాయకులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన శంషాబాద్ మండల మాజీ జెడ్పిటిసి శ్రీమతి శ్రీ నీరటి తన్విరాజు ముదిరాజ్ దంపతులు, స్థానిక కార్యకర్తలు ఈ సందర్భంగా జెడ్పిసి మాట్లాడుతూ ప్రకాష్ అన్న అండతో శంషాబాద్ మండలంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్లు, నిర్మించడం జరిగిందని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అభివృద్ధికి పెద్ద పీట వేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కే చంద్ర రెడ్డి, దూడల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ లతా శ్రీనివాస్, సీనియర్ నాయకులు శేఖర్ ముదిరాజ్, అమ్మపల్లి ఆలయ డైరెక్టర్లు నీరటి కృష్ణ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, గుండాల విశ్వనాథం, పర్వతంవెంకటయ్య, ఎర్ర సిద్దులు, నీరటి మహేష్ ముదిరాజ్, జంగయ్య,పర్వతం బలవంత్, ప్రభు, రక్షిత్ గౌడ్, సంతోష్, కార్తీక్, మణిదీప్ లు పాల్గొన్నారు

# వేసవి శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణపేట్ జిల్లా :**జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో వేసవి శిబిరాలను సమర్థవంతంగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కలెక్టర్ జిల్లాలో నిర్వహిస్తున్న 50 వేసవి శిబిరాల నిర్వహణ తీరు గురించి అదనపు కలెక్టర్ శ్రీ సంచిత్ గంగ్వార్, విద్యాశాఖ అధికారి గోవింద రాజులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ ల అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లాలో 15 రోజులు పాటు కొనసాగే శిక్షణలో రోజువారి అంశాలను ప్రాధాన్యత క్రమంలో నిర్వహించాలని ప్రతి కేంద్రానికి నలుగురు వాలంటీర్లను తప్పనిసరిగా నియమించుకొని 100 మంది విద్యార్థులు ప్రతిరోజూ హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులదే అని అన్నారు.ప్రతిరోజు ప్రధానోపాధ్యాయుడి తో పాటు సీనియర్ ఉపాధ్యాయులు క్యాంపును సందర్శించి ఆంగ్లం, గణితము, సైన్స్ ఎక్స్ పైర్ మెంట్లను నిర్వహించుటకు తగు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు.అవసరమైన సందర్భంలో స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా తీసుకోవచ్చని సూచిస్తూ కేజీబీవీలో నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ సమ్మర్ క్యాంపు ను మరింత పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో స్థానిక మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు, అకాడమీక్ మానీటరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్, జి సి డి ఓ నర్మద పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమంగా నిలిచిన విద్యార్థులకు సత్కారం




**తొర్రూరు :**పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన స్థానిక సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులను పాఠశాల యాజ మాన్యం సత్కరించింది. సోమ వారం డివిజన్ కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ లో పది లో ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీ హర్ష, అక్షిత్, గంగోత్రి లను పాఠశాల చైర్మన్ ముత్తినేని సోమే శ్వరరావు, పాఠశాల కరస్పా ండెంట్ ముత్తినేని జయ ప్రకాష్ లు పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించారు. సిద్ధార్థ హై స్కూల్.100 శాతం ఫలితాలతో తిరుగులేని పాఠశాలగా నిలిచింది. మొత్తం 17 మంది విద్యార్థులు పరీక్ష రాయగా దానిలో 10 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించగా, 7 మంది విద్యార్థులు 400 మార్కులకు పైగా సాధించారు.మండలంలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా చైర్మన్ సోమేశ్వర రావు, కరస్పాండెంట్ జయప్రకాష్ మాట్లాడుతూ...గత కొంతకాలంగా సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, వారు మంచి ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం ఉందన్నారు. పాఠశాలలో విలువలతో కూడిన విద్య అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను వృద్ధిలోకి తీసుకురావడమే పాఠశాల లక్ష్యమని తెలిపారు.

## కార్బైడ్ తో పండిన మామిడిపండును గుర్తించటం ఎలా



వేసవికాలం వచ్చిందంటే ప్రతి ఒక్కరి మామిడి పండ్లను ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే మామిడి పండ్లను తినేవాళ్లు ఆ మామిడి పండ్లు సహజ సిద్ధంగా పండినవా లేక కృత్రిమ రసాయన కార్బైడ్ తో పండించిన మామిడి పండ్లా అనేది కచ్చితంగా తెలుసుకోవాలి. కార్బైట్ తో పండించిన మామిడి పండ్లు ఏమాత్రం ఆరోగ్యానికి మంచిది కాదు. రసాయనాలతో పండించిన మామిడి పండ్లు మన ఆరోగ్యం పైన ప్రభావాన్ని చూపిస్తాయి.కార్బైడ్ తో పండిన మామిడి పండ్లు డేంజర్క్యాన్సర్ కారకాలుగా కూడా మారే ప్రమాదం ఉంటుంది. కనుక కార్బైడ్ తో పండించిన మామిడి పండ్లను తినకూడదు. ఇక బయట మామిడి పండ్లు కొనేవాళ్లు ఆ మామిడి పండ్లు కార్బైడ్ తో పండించినవా లేక సహజంగా పండినవా అనేది తెలుసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటే మామిడిపండు ఏవిధంగా పండిందో అర్థం చేసుకోవచ్చు.కార్బైడ్ తో పండించిన మామిడిపండ్లు, పండు మొత్తం ఒకే రంగులో, అక్కడక్కడ ఆకుపచ్చని, నల్లని మచ్చలతో ఉంటుంది. అదే సహజసిద్ధంగా పండిన పండు కాస్త ఎరుపు, పసుపు రంగు కలిసిన మిక్స్ కలర్లో కనిపిస్తుంది. సహజంగా పండిన మామిడిపండ్లను నొక్కితే చాలా సాఫ్ట్ గా, పండిన వాసనతో కమ్మగా అనిపిస్తుంది. అదే కార్బైడ్ తో పండిన మామిడిపండు అంత సాఫ్ట్ గా ఉండదు. వాసన కూడా పండు వాసన రాదు.కార్బైడ్ తో పండిన పండును ఇలా గుర్తించొచ్చుకార్బైడ్ ఉపయోగించి పండించిన మామిడి పండ్లను నీళ్లలో వేస్తే అవి నీటిలో తేలుతాయి. అదే సహజసిద్ధంగా పండిన పండ్లు అయితే నీళ్లలో మునుగుతాయి. సహజమైన మామిడి పండు కుండే మృదుత్వం, కార్బైడ్ తో పండించిన పండుకు అస్సలు ఉండదు. కార్బైడ్ తో పండించిన మామిడిపండు లోపల పండదు.

# త్వరలో బుధాదిత్య రాజయోగం మోసుకొస్తుంది వీరికి సిరిసంపదల యోగం



వేద జ్యోతిష్య శాస్త్రంలో గ్రహాల రారాజుగా చెప్పుకునే సూర్యభగవానుడు తన సంచారంతో అన్ని రాశుల వారి జీవితాలను ప్రభావితం చేస్తాడు. సూర్యుడు సంతోషాన్ని, శ్రేయస్సును, ఆరోగ్యాన్ని, ప్రతిష్టను ఇచ్చేటు వంటి దేవుడు. అటువంటి సూర్యభగవానుడు నెలకు ఒకసారి తన రాశిని మార్చుకుంటూ సంచారం చేస్తాడు. ఇక నవగ్రహాలలో ముఖ్యమైన గ్రహంగా గ్రహాన్ని రాకుమారుడిగా భావించే బుధుడు సూర్యుడితో కలిసి బుధాదిత్య రాజయోగాన్ని ఏర్పరుస్తున్నాడు.మేషరాశిలో బుధాదిత్య రాజయోగంమే 7వ తేదీన బుధుడు మేష రాశిలోకి ప్రవేశిస్తాడు. బుధుడు మేష రాశి లోకి ప్రవేశించినప్పుడు, సూర్యుడు అప్పటికే ఆ రాశిలో సంచరిస్తూ ఉంటాడు. కాబట్టి ఈ రెండు గ్రహాల కలయిక బుధాదిత్య రాజయోగాన్ని ఏర్పరుస్తుంది. దీని కారణంగా కొన్ని రాశుల వారికి అదృష్టం కలిసి వస్తుంది.
సూర్యుడు, బుధుడు కలిసి కర్కాటక రాశి వారికి అదృష్టాన్ని ఇస్తున్నాడు. బుధాదిత్య రాజయోగం ఈ రాశిలో పదవ ఇంట్లో ఏర్పడుతుంది. దీనివల్ల వీరికి సమాజంలో కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. ఉన్నతాధికారుల మన్ననలు పొందుతారు. వ్యాపారాలలో పురోగతి ఉంటుంది. ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉండవు. కుటుంబ జీవితం సంతోషంగా ఉంటుంది.సింహరాశిసూర్యుడు, బుధుడు కలిసి ఏర్పరిచే బుధాదిత్య రాజయోగం కారణంగా సింహ రాశి వారికి కలిసి వస్తుంది. సింహరాశిలో 9వ ఇంట్లో బుధాదిత్య రాజయోగం ఏర్పడుతుంది. ఈ సమయంలో వీరి వైవాహిక జీవితం సంతోష దాయకంగా ఉంటుంది. ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఉద్యోగ వ్యాపారాలు చేసే వారికి మంచి పురోగతి ఉంటుంది.తులారాశిజిబుధాదిత్య రాజయోగం కారణంగా తులా రాశి వారికి సానుకూల ఫలితాలు వస్తాయి. తులారాశిలో బుధాదిత్య రాజయోగం ఏడవ ఇంట్లో ఏర్పడుతుంది. దీంతో వర్తక వ్యాపారాలు చేసే వారికి మంచి లాభాలు వస్తాయి.

# కేంద్ర త్రికోణ రాజయోగం.. ఈ రాశులవారు పట్టిందల్లా బంగారం



జ్యోతిషశాస్త్రంలో గ్రహాల సంచారానికి, సంయోగానికి చాలా ప్రాముఖ్యత ఉంది. గ్రహ సంచారాలు రాజయోగాలను సృష్టిస్తాయి. ఇది అన్ని రాశులవారి జీవితాలపై ప్రత్యేక ప్రభావాన్ని చూపుతాయి. ఈ రాజయోగాలలో, కేంద్ర త్రికోణ రాజయోగం ఒకటి. శుక్ర గ్రహ ప్రభావంతో ఏర్పడిన శుభ రాజయోగం కేంద్ర త్రికోణ రాజయోగం.జూన్ లో కేంద్ర త్రికోణ రాజయోగంజూన్ నెలలో శుక్రుడు తన సొంత రాశి అయిన వృషభ రాశిలో సంచరిస్తున్నందున, అది కేంద్ర త్రికోణ రాజయోగాన్ని సృష్టిస్తుంది. ఈ కేంద్ర త్రికోణ రాజయోగం కొన్ని రాశుల వారికి విజయానికి ద్వారాలు తెరుస్తుంది. కాబట్టి, కేంద్ర త్రికోణ యోగం వల్ల ఏ రాశుల వారు శుభాలను అనుభవిస్తారో ఇప్పుడు తెలుసుకుందాం.జూన్ నెలలో కేంద్ర త్రికోణ రాజయోగం వృషభ రాశి వారికి గొప్ప ప్రయోజనాలను అందిస్తుంది. ఈ సమయంలో శుక్రుడు వృషభరాశిలో సంచరిస్తున్నందున వారే పని చేసినా విజయవంతంగా పూర్తవుతాయి. అందువలన, వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. వైవాహిక జీవితం చాలా సంతోషంగా ఉంటుంది. ఈ కాలంలో వారి భాగస్వామి గొప్ప పురోగతిని సాధించవచ్చు. అవివాహితులకు వివాహ యోగం ఉంది. వృషభ రాశి వారు ఇంటికి కొన్ని విలాసవంతమైన వస్తువులను కొనుగోలు చేయవచ్చు.సింహ రాశిసింహరాశి జాతకులకు కేంద్ర త్రికోణ రాజయోగం కలిసి వస్తుంది. శుక్రుడు సింహరాశి యొక్క కర్మ స్థితిలోకి వెళ్ళినప్పుడు,పెరుగుతాయి.

# తిన్మార్ మల్లన్నను కలిసిన షాద్ బీసీ నేతలు
## త్వరలో తిన్మార్ మల్లన్న షాద్ నగర్ రాక



**షాద్ నగర్ మే05:**సోమవారంవారం క్యూ న్యూస్ కార్యాలయంలో బీసీ ఉద్యమ పోరాట స్ఫూర్తి ఎంఎల్సీ తిన్మార్ మల్లన్న ని బీసీ సేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో బీసీలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న రాజకీయ వైఖరులు, అన్యాయాలు, అభివృద్ధిలో బీసీలకు తక్కువ ప్రాధాన్యం వంటి కీలక అంశాలపై ముక్త కంఠంతో చర్చ జరగింది. ఈ నేపథ్యంలో బీసీ పొలిటికల్ జేఏసి కోఆర్డినేషన్ చైర్మన్ హరిశంకర్ గౌడ్, బీసీ జేఏసి నాయకుడు మదర్ నర్సయ్య, రంగారెడ్డి జిల్లా బీసీ సేన ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, యువత అధ్యక్షులు దేశమోని శివ ముదిరాజ్, షాద్‌నగర్ అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్ర శేఖర్ అప్పగారు బల్వీర్ సింగ్ తిన్మార్ మల్లన్న తో మాట్లాడుతూ షాద్ నగర్ బలంగా బీసీ ఉద్యమం పెరుగుతుందన్న అన్న బీసీ ల దగ్గరకు వెళ్లి మాట్లాడుతున్నాం స్పందన చాలా బాగుంది బీసీలు సహనం కోల్పోతున్నారు. రాజకీయాల్లో మన స్థానాన్ని మనమే పోరాడి సాధించుకోవాలి. కోరికలతో కాదు, పోరాటంతో మాత్రమే బీసీ రాజ్యం వస్తుంది. అని అన్నారు తిన్మార్ మల్లన్న కూడా ధైర్యంగా స్పందిస్తూ "మీరు నిజమైన బీసీ సైనికులు. మీరు చేస్తున్న పోరాటం చూస్తుంటే గర్వంగా ఉంది. ఎప్పుడు, ఎక్కడ మీకు అండగా ఉండాలో చెప్పండి. మీరు మీటింగ్ ఏర్పాటు చెయ్యండి తప్పకుండా వస్తాను. ఇక మీదట మన వర్గాన్ని చైతన్యం చేసి, రాజకీయ శక్తిగా నిలబెడదాం. బీసీల రాజ్యం మనం సాధించాల్సిందే!" అంటూ. ఉత్సాహాన్నిచ్చారు. కచ్చితంగ షాద్ నగర్ త్వరలోనే మీటింగ్ ఏర్పాటు చేసి తిన్మార్ మల్లన్నని పిలిపిస్తామని వారు అన్నారు.

# త్వరిత పరిష్కారమే లక్ష్యంగా ప్రజావాణి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు**





**నిర్మల్:-**పట్టణంలోనిసోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లావ్యాప్తంగా వచ్చిన ప్రజల విజ్ఞప్తులు కలెక్టర్ స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూసమస్యలు, ఇందిరమ్మ ఇండ్ల అంశాలపై ప్రజలు అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్. మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖా స్తులను నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని, శాఖలవారీగా పెండింగ్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా సిద్ధం చేయాలని, రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన తక్షణమే పూర్తిచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో అవసరమైన మరమ్మత్తులు చేపట్టి సమయానికి పూర్తిచేయాలని ఆదేశించారు. అధికారులంతా సమయపాలన పాటించాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. వేసవి దృష్ట్యా ఏర్పాటు చేసిన టెలిఫోన్ ప్రజావాణిలో 91005 77132 నంబరుకు కాల్ చేసి ప్రజలు తమ సమస్యలు తెలియజేయాలని, వాట్సప్ ద్వారా దరఖాస్తులు పంపవచ్చని కలెక్టర్ అభిలాష్ అభినవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి



**నారాయణపేట్ జిల్లా /** జరిగిన ప్రజావాణి ఫిర్యాదులు– 32ప్రజా వాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 32 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు ఇతర శాఖలకు సంబంధించినవి 32 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, ఆర్డీవో రామచందర్ వివిధ జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రెజ్లింగ్ క్రీడాకారులను సన్మానించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట్ జిల్లా :**ఈనెల 1వ తారీకు రోజున హైదరాబాదులో జరిగినటువంటి రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల ఛాంపియన్షిప్లో బాలమని 49 కేజీ ల కేటగిరీలో శివరంజని 73 కేజీల కేటగిరిలో గోల్డ్ మెడల్స్ సాధించి జాతీయస్థాయికి ఎంపిక కావడం జరిగింది ఈ ఈ క్రీడాకారులు ఎంపిక పట్ల జిల్లా కలెక్టర్ మేడం గారు క్రీడాకారులను సన్మానించడం జరిగింది అలాగే ఈనెల 25వ తేదీ నుండి చండీగఢ్ లో జరిగే జాతీయస్థాయిలో ఛాంపియన్షిప్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని కలెక్టర్ క్రీడాకారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి వెంకటేష్ మరియు అసోసియేషన్ సెక్రెటరీ రవికుమార్ పీడీలు బాలరాజ్ వెంకటేష్ సాయినాథ్ బాలరాజ్ క్రీడాకారుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.


# ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐ పి యస్

**-బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**



**నారాయణపేట్ జిల్లా :**ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై మొదటగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అనంతరం క్షేత్ర స్థాయిలో బాధితుల గ్రామాలకు వెళ్లి విచారించి తదుపరి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పి గారు తెలిపారు. భూతగాధలకు సంబంధించిన ఫిర్యాదులను రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసులను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.

# నేడు ఉచిత కంటి పరీక్ష శిబిరం



**మద్దూరు, (మే 5) :** జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ తరపున ఈరోజు మద్దూరు పట్టణ కేంద్రంలో కందూరు రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి వైద్య బృందము ఆధ్వర్యంలో మద్దూరు మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉమ్మడి మద్దూరు మండల పరిసర ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

# పేదలకు సహాయం చేయడమే మా లక్ష్యం

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ యూత్ కరేజ్(ఎస్ వై సి) అధ్యక్షుడు ఆదిల్**



**షాద్ నగర్ మే 05:**యూత్ కరేజ్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ తినడానికి సరిపడే వస్తువులను అందిస్తున్నారు. (ఎస్ వైసి)అధ్యక్షుడు ఆదిల్, మాట్లాడుతూ పేదలకు ఇంకా ఎన్నో సేవలు చేయాలనుకుంటున్నాము, పేద కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఆదిల్,ఇలాంటి సేవ కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తున్నారు.

# గన్ని బస్తాల కోసం రైతులకు తప్పని తిప్పలు ఎంపీటీసీ కిరణ్ కుమార్

**-జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యేలు ఎవరి కోసం పని చేస్తున్నరు**
**-సీఎం జిల్లాలో రైతుల కష్టాలు ఎమ్మెల్యేలకు పట్టవా,**
**-రైతులను ఇబ్బందులు పెడుతున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి.**
**-ఓట్లప్పుడే రైతులు గుర్తోస్తరా**
**-ప్రజా పాలనలో రైతులకు తప్పని గోసలు**
**-గన్ని బస్తాల కోసం రైతులు రోడ్డెక్కే పరిస్థితి రావడం దారుణం**



**ఉట్కూర్ మండలం :**రైతులకు గన్ని బస్తాలు అందుబాటులో లేక ,పండించిన ధాన్యం అమ్మటానికి మిలర్ల నుండి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొ ంటుంటే జిల్లాలోని ఇద్దరు ఎమ్మెల్యే లు ఏం చేస్తున్నారని నారాయణ పేట జిల్లా దిశ మెంబర్ %వఇ% ఎంపీటీసీ కిరణ్ కుమార్ ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత జిల్లాలో రైతులు గన్ని బస్తాల కోసం రొడ్లెక్కే పరిస్థితి రావడం అత్యంత దారుణమ న్నారు. ఒక పక్క రైతులు పండించిన పంట లను రైస్ మిల్లర్లు కొనుగోలు చేయక తీవ్రమైన ఇబ్బందులు పడుతుంటే కనీసం సమస్యను పరిష్కరించే ధ్యాస ప్రజా పాలన ఎమ్మెల్యే లకు లేకపోవడం దురదృష్టక రమన్నారు. ఓట్లప్పుడే రైతులు,ప్రజలు గుర్తొస్తరా అంటూ ప్రశ్నించారు. ప్రజల పాలన అంటూ నిరంతరం ఆర్భాటాలు చేయడం తప్ప ప్రజా,రైతు సమస్యలు పరిష్కరించే సోయి అధికార పార్టీ ఎమ్మెల్యేలకు లేదన్నారు. తక్షణమే రైతులకు గన్ని బస్తాలు అందుబాటులో ఉంచి ,రైతులను ఇబ్బందులు పెడుతున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఐ మాక్స్ లైట్ల ప్రారంభం



**మద్దూరు, (మే 5) :** కొత్తపల్లి మండల పరిధిలోని వాల్య నాయక్ తండా, భోజ్యనాయక్ తండాల్లో సోమవారం రాత్రి ఐ మ్యాక్స్ లైట్లను ప్రారం భించారు. కొడంగల్ ప్రాంత అభివృద్ధి అధికా రి(కడ) వెంకట్ రెడ్డి ప్రత్యేక నిధులనుండి ఐ మ్యాక్స్ లైట్లు మంజూరైనట్లు తాండ మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ తెలిపారు.

# ఇంక్విలాబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రభుత్వ ఆసుపత్రిలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ విజయలక్ష్మి చేతుల మీదుగా ప్రారంభం**
**పేదల ఆకలి తీర్చడమే మా ఫౌండేషన్ లక్ష్యం**




**షాద్ నగర్ మే05:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఇంక్విలాబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం డిప్యూటీ డి ఎం హెచ్ ఓ విజయలక్ష్మి చేతుల మీదగా ప్రారంభించారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ విజయలక్ష్మి మాట్లాడుతూ,, పేదల ఆకలి తీర్చాలన్న ఇంక్విలాబ్ ఫౌండేషన్ తీసుకున్న ఈ నిర్ణయం చాలా మంచిది. గ్రామాల నుండి వచ్చే పేద ప్రజల ఆకలి తీర్చడం మంచి విశేషమని తెలిపారు. ఇంక్విలాబ్ ఫౌండేషన్ వారు మాట్లాడుతూ,, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండే రోగులకు అన్నదానం చేయడం ఎంతో సంతోషకరమని,మా ఫౌండేషన్ ద్వారా ప్రతి సోమవారం అన్నదానం చేయాలని గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు మధ్యాహ్న సమయంలో వాళ్ళ ఆకలి తీర్చాలని ఉద్దేశంతోనే దీని మొదలుపెట్టాం అని తెలిపారు. పేదల ఆకలి తీర్చడమే మా ఉద్దేశం అని ఎన్నో ఇబ్బందులతో రోగులు డబ్బు లేక ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరుగుతుంది, కాబట్టి అలాంటి వారి ఆకలి తీర్చడం ఎంతో సంతోషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు, మహమ్మద్ ఆఖిబ్, జిజో జాన్సన్, మహమ్మద్ జానీ,రాహుల్, ఒసామా, లక్ష్మణ్, మహేశ్వర్, కార్తీక్, ఇంతియాజ్, అయాజ్, మినాజ్, ముజమ్మిల్, ఖాజా, సయ్యద్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి
# జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**భూసమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని అమలు చేస్తూ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు**



**నిర్మల్:-**జిల్లా కుంటాల మండలంలోని ఓల గ్రామంలో సోమవారం జరిగిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ అభిలాష్ అభినవ్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి చర్చించి వారి సమస్యలపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించడం, వారి సందేహాల నివృత్తి చేయడమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూమిపై పూర్తి హక్కులను కల్పించేందుకు ప్రభుత్వం చట్టాన్ని అమలు చేస్తోందన్నారు. కుంటాల మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు, విస్తీర్ణం లోపాలు, వారసత్వ భూములు, భూ స్వభావం, నిషేధిత జాబితాలోని భూములు, సర్వే నంబర్ల లోపాలు, పట్టా పాస్ బుక్కుల లేని భూములు, సాదాబైనామాలు, హద్దుల సమస్యలు, పార్ట్-బి భూములు, భూసేకరణ కేసులపై దరఖాస్తులు స్వీకరించి, భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్ ప్రకారం విచారణ జరిపి పరిష్కరిస్తామని వివరించారు. వివిధ కారణాల వలన రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు సమర్పించలేని వారు తర్వాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ధరణి పోర్టల్ ద్వారా ఆన్లైన్‌లో అప్లై చేసుకునే సదుపాయం ఉందని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రింట్ చేసిన ప్రొఫార్మాల ఆధారంగా దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, క్షేత్రస్థాయి విచారణకు వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని సూచించారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్కుల ఏర్పాట్లను కలెక్టర్ అభిలాష్ అభినవ్ పరిశీలించి, సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు. ప్రజలు సమర్పించిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి, తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశించారు. ఈ సదస్సులో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసీల్దార్ కమల్ సింగ్, తహసీల్దార్ ప్రత్యేక అధికారులు ఏజాజ్ అహ్మద్, ప్రవీణ్ కుమార్, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


## భూభారతి చట్టంతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం
# : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన భూభారతి చట్టం ద్వారా భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు**



**సోమవారంనిర్మల్:-** జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని రైతు వేదికలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ అభిలాష్ అభినవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారుఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని, ఈ చట్టం అమలుతో ధరణి చట్టానికి ముందున్న సాధాబైనమా ప్రక్రియ తిరిగి వినియోగంలోకి రానుందని తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండానే తహసిల్దార్ స్థాయిలోనే సమస్యలు పరిష్కారమవుతాయని వివరించారు. నూతన చట్టం ప్రకారం భూ సమస్యలపై ప్రజలు దరఖాస్తు చేస్తే, సంబంధిత అధికారులు నిర్ణిత గడువులోగా విచారించి, పరిష్కార చర్యలు చేపడతారని పేర్కొన్నారు. నేటి నుండి కుంటాల మండలంలో గ్రామ రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయని, ప్రజల నుంచి భూసంబంధిత దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారుఅనంతరం సదస్సులో పాల్గొన్న ప్రజలు, రైతుల సమస్యలను కలెక్టర్ స్వయంగా విని, పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేశారుఈ అవగాహనా సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సందీప్ కుమార్, తహసిల్దార్ రాజు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఫతేపూర్ (మద్దూరు ) మైసమ్మ బోనాలు



**మద్దూరు, (మే 5) :**మద్దూరు పట్టణ కేంద్రం పశువుల మార్కెట్ దగ్గర ఉన్న ఫతేపూర్ మైసమ్మ అమ్మవారికి ఈరోజు జెల్డి, అభిషేకం, మరియు బోనాలు, అనంతరం పూజ కార్యక్రమాలు ఉంటాయాని ఆలయ నిర్వాహకులు సిపిరి వెంకటయ్య తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

# ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి బైరి సరళ**



**చెన్నారావుపేట: 5 మే :** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఉచిత వేసవి శిక్షణా శిబిరం సోమవారం ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా మండల ఎంఈఓ సరళ పాల్గొని మాట్లాడుతూ: పిల్లల్లో మానసికోల్లాసం, ఆటల్లో నైపుణ్యం కోసం మే 5 నుంచి మొదలై 15 రోజుల పాటు కొనసాగే ఉచిత వేసవి శిక్షణ శిబిరాలకు విద్యార్థులు ఉత్సాహంగా వచ్చి, హుషారుగా తర్ఫీదు పొందాలని కోరారు.వేసవి సెలవుల్లో నిర్వహిస్తున్న ఉచిత వేసవి క్రీడా, సాంస్కృతిక శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, శిబిరాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, నలుగురు వాలంటీర్లను నియమించామని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ తెలిపారు .ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఆటలు, నృత్యం, చిత్రలేఖనం, క్రాఫ్ట్, స్పోకెన్ ఇంగ్లీష్ , సైన్స్ ఎక్స్పరిమెంట్ మున్నగు అంశాలపై ఉచిత వేసవి శిబిరం 6 నుండి 9వ తరగతి చదివే విద్యార్థులకు నిర్వహిస్తామని, విద్యార్థులందరికీ పౌష్టికా హారమైన స్నాక్స్ అందజేస్తామని హెచ్ఎం జయ తెలిపారు.కళాజాత బృందం సభ్యులు సాం స్కృతిక కార్యక్ర మాలతో అలరించారు. విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని రేకెత్తించారు.ఈ కార్య క్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, కలం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాషా మియా, పరికి మధుకర్, ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు సునీత, శశిధర్, మొగిలి, సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపా ధ్యాయురాలు స్వప్న, విద్యార్థుల తల్లిదండ్రులు, 6 నుండి 9వ తరగతి చదివే విద్యార్థులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితా ల్లో సిర్పూర్(టి)మండల సెకండ్ టాపర్గా ప్రతిభ కనబరిచిన ప్రవళిక

**ఘనంగా సన్మానించి సత్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లా ఖాన్**



**సిర్పూర్ టౌన్ :మే5**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యా భ్యాసం చేస్తూ వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 600 మార్కుల కు గాను 547 మార్కులు సాధించి మండల సెకండ్ టాపర్గా నిలిచిన ఇగరపు ప్రవళికను సోమవారం సిర్ పూర్ (టి) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లా ఖాన్ జర్నలిస్టులు కబీర్ అహ్మద్,డోంగ్రి రవీందర్, ఫయాజుద్దీన్,సోషల్ వర్కర్ ఇలియాజ్ అహ్మద్ కరణ్,సమీర్ లతో కలిసి ఇగరపు ప్రశాంత్,ఇగరపు ప్రభావతి దంపతుల కుమార్తె ఇగరపు ప్రవళికకు స్వీట్లు తినిపించి శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం రిజ్వాన్ ఉల్లా ఖాన్ మాట్లాడుతూ..ప్రవళిక 600 గాను 547 మార్కులు సాధించి మండల సెకండ్ టాపర్గా నిలువడం వెనుక ఉపాధ్యా యుల శ్రమదాగి ఉందని ఈమెకు సహకరించిన ఉపాధ్యాయులను ప్రిన్సి పల్ శారద, అభినందించారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతులకు గుర్తింపు కార్డులరిజిస్ట్రేషన్ ప్రక్రియకార్యక్రమం

**వ్యవసాయ విస్తరణధికారి అంజన్న**



**కౌటాల:మే 05,**

కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండల కేంద్రంలోని గుడ్లబోరి గ్రామ పంచాయతీ లో సోమవారం నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కార్యక్రమం (ఫార్మర్ రిజిస్ట్రీ) గ్రామ రైతు వేదికలో రైతుల వివరాలు నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. పథకాన్ని ఉద్దేశించి వ్యవసాయ విస్తరణ అధికారి అంజన్న మాట్లాడుతూ.. పీఎం కిసాన్ పథకం డబ్బులు వచ్చే రైతులందరూ కూడా ఈ రైతు రిజిస్ట్రీ కార్యక్రమంలో తమ తమ వివరాలు నమోదు చేసుకొని కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే రైతు సంక్షేమ పథకాలు ఇక మీదట రైతు గుర్తింపు కార్డుల ద్వారానే ఇచ్చే అవకాశం ఉన్నందున గ్రామ శివారు లో గల రైతులు అందరు తమ వివరాలు నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు.

రైతు వివరాల నమోదు కార్యక్రమం ఈ నెల 31 తారీకు వరకు ఉంటుందని వ్యవసాయ విస్తరణ అధికారి తెలిపారు. రైతులు తమ వెంట తీసుకు రావాల్సిన ధ్రువ పత్రాలు పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్ కు అనుసంధానం అయినా సెల్ ఫోన్ నంబర్ లు కచ్చితంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో భూ ప్రకంపనలు.. పరుగులు తీసిన ప్రజలు



**కరీంనగర్, మే 05:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా భూప్రకంపనలు సంభవించాయి. జగిత్యాల, వేములవాడ, కరీంనగర్ ప్రాంతాల్లో ఒక్కసారిగా భూమి కంపించింది.ధర్మపురి, సిరిసిల్ల, సుల్తానాబాద్?లోనూ ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై 3.5గా భూకంప తీవ్రత నమోదైంది. దాదాపు ఐదు సెకన్లపాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్రభయాందోళనకు గురయ్యారు. ఇళ్లలోని సామగ్రి సైతం కదిలిపోవడంతో ఏ జరుగుతుందో అర్థంకాక భయంతో బయటకు పరుగులు తీశారు. ఉమ్మడి జిల్లాలో నాలుగు నెలల వ్యవధిలో ఇలా భూమి కంపించడం రెండోసారి కావడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మరి ముఖ్యంగా చొప్పదండి, గంగాధర, రామడుగు మండలాల్లో కొన్ని సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చాయి. అలాగే నిర్మల్ జిల్లాలోనూ పలు చోట్ల భూప్రకంపనలు చోటుచేసుకున్నట్లు సమాచారం.

# ఉపాధి కూలీల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చిన్న చూపు

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్**



**కాగజ్ నగర్: మే 5,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కగజ్ నగర్ మండలం అనుకోడ గ్రామంలో అడవి ప్రాంతంలో జరుగుచున్న ఉపాధి హామీ పనులను సందర్శించి కూలీలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ముంజం ఆనంద్ కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవికాలం కావడం నేల గట్టిగా ఉండడంతో గడ్డపారకు, పారకు భూమి తెగకపోవడంతో అధికారులు పెట్టిన కొలతల ప్రకారం చేయలేక పోతున్నారని కూలి గిట్టుబాటు కావడంలేదని అన్నారు. గ్రామంలో అధికారులు పనులు చూపకపోవడంతో కూలీల సంఖ్య తగ్గిపోతుందని అన్నారు.ఫోటో యాప్ వలన గంటల తరబడి ఎర్రటి ఎండలో వేచి చూడాల్సి వస్తుందని, ఎండంత కూలీల మీదనే పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండుటెండలో కూలీలు అడవి ప్రాంతానికి వెళ్లి పనిచేస్తున్నారని రవాణా చార్జీలు ఇవ్వడం లేదని విమర్శించారు. ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలను చిన్నచూపు చూస్తున్నాయని విమర్శించారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొలతలు తగ్గించి పనులను చేపట్టాలని, రోజు కూలి 600 రూపాయలు ఇచ్చి ఉపాధి పని దినాలను 200 రోజులకు పెంచాలని అలాగే ఉపాధి కూలీలకు ప్రమాద బీమా 20 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని వారం వారం పే స్లిప్పులు ఇచ్చి వేతనాలు ఇవ్వాలని, పనిముట్లు పార,గడ్డపార తట్ట -బుట్టలు ఇవ్వాలని పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు సరిపడా టెంటూ, మంచినీటి సౌకర్యం, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉపాధి కూలీలతో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు

# లారీ, బైక్ డీ మహిళ మృతి ఇద్దరికి గాయాలు



**గుర్రంపోడు :మే 5,**

:గుర్రంపోడు మండల కేంద్రంలో శాంతినగర్ ఎక్స్ రోడ్ దగ్గర సోమవారం సాయంత్రం 5:00 గంటల సమయం లో చేపూర్ నుండి గుర్రంపోడు కి వస్తున్న ద్విచక్ర వాహనం ని నల్గొండ నుండి దేవరకొండ వైపు వెళ్తున్న లారీ చేపూర్ ఎక్స్ రోడ్ వద్ద డీ కొనడం తో ఒక మహిళ అంజుమ ఖాతూన్ భర్త అబ్దుల్ సలాం,మృతి చెందాగా ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు.మృతదేహన్ని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిని నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతురాలి కూతురు సకిన కథూన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.

# సమ్మర్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి

**-మండల విద్యాధికారి హన్మంతు గావుడే**



**కౌటాల:మే05, :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలంలోని ముత్తంపేట, కౌటాల ,ఉన్నత పాఠశాలలో యంగ్ ఇండియా లో భాగంగా సమ్మర్ క్యాంపు లను మండల విద్యాధికారి గావుడె హనుమంతు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఆనందంగా సంతోషంగా కరాటే యోగ డాన్స్ పేపర్ కటింగ్స్ కుట్లు అల్లికలు నేర్చుకుంటున్నారు.ఈ కార్యక్రమం 15వ తారీకు వరకు కొనసాగుతుందని ఇంత చక్కటి కార్యక్రమాన్ని విద్యార్థులకు ప్రభుత్వం మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్నది, కావున ప్రతి విద్యార్థి సమ్మర్ క్యాంపులో జరిగే కార్యక్రమాలలో నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కౌటాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి నారాయణ సింగ్ మరియు మార్త రమేష్ అదే విధంగా ముత్తం పేట పాఠశాలలో ధర్మయ్య మరియు సునీల్ పాల్గొన్నారు. అదేవిధంగా కరాటే మాస్టర్లు అంజన్న మరియు యోగ మాస్టర్ వినోద్ డాన్స్ మాస్టర్ సుధాకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# జాగ్రత్తలతో వడదెబ్బ నుండి రక్షణ పొందండి:డాక్టర్ అరిశేట్టి మోహనరావు



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,మే 5**

మే నెల కావడం తో ఉష్ణోగ్రతలు అధిక సంఖ్య లో నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని,ఉపశమన చర్యలతో వేసవి తాపం, వడదెబ్బ నుండి రక్షణ పొందాలని ద్రవ పదార్థాలు,మజ్జిగ, ఓ.అర్. ఎస్ ద్రావణం,నిమ్మకాయ రసం వంటివి తీసుకోవాలని,తేలికగా జీర్ణమయ్యే ఆహారం భుజించడం అవసరమని,ఎండ లో బయటకి వెళ్ళేటప్పుడు గొడుగు, టోపీ,రుమాలు వంటివి ధరిం చాలని సాలూరు లో ప్రముఖ వైద్యులు డాక్టర్ అరిశేట్టి మోహనరావు తెలిపారు .ప్రజలకు ముందస్తుగా శ్యామలాంబ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు: ఎమ్మార్పీఎస్. టి చిట్టిపాక ప్రభాకర్ మాదిగ



**కాజీపేట: మే 05,** ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, ఎస్సీ వర్గీకరణ జరిగిన సందర్భంలో మాదిగల విజయోత్స సభ జరుపుటకొరకై,మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బొక్కల వెంకటస్వామి మాదిగ, ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా మాదిగల ముద్దుబిడ్డ వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ విచ్చేసి మాట్లాడుతూ, మాదిగల సుదీర్ఘ ఆకాంక్ష నేరవేర్చిన తెలంగాణ ముఖ్యమంత్రి కి ఎనుముల రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర నరసింహ, ధన్యవాదాలు తెలుపుతూ ఈ ప్రభుత్వం మన దళితల పక్షాన మాదిగల పక్షాన ఉన్నందున వారికి కృతజ్ఞత సభ తెలుపవలసిన అవసరం ఉంది. ఎందుకంటే వారు జాతి పక్షాన ఉన్నారు.జాతిరీత్య ప్రయోజనాల కొరకు ఎస్సీ వర్గీకరణ సాధించడంలో కష్టపడ్డ వారికి షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ రాష్ట్ర ప్రభుత్వం బాబు జగ్జీవన్ రావ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉత్సవాల కమిటీ వర్కింగ్ చైర్మన్ గా ఇటుక రాజు నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ ఎమ్మార్పీఎస్ దళితుల పక్షాన నిలబడ్డందుకు దళిత రత్న అవార్డ్స్ అందించినారు. మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టి పాక ప్రభాకర్ మాదిగ చేతుల మీదిగా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొక్కల వెంకటస్వామి మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేరిపోతుల విల్సన్, మాదిగ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ ఎడ్ల ఉపేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పిల్లి కిష్టఫర్, మాదిగ సీనియర్ నాయకులు చిలువేరు ఆశీర్వాదం మాదిగ, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సింగారపు చిరంజీవి మాదిగ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సమ్మయ్య మాదిగ, జనగాం జిల్లా ఉపాధ్యక్షులు రాడపాక భూపాల్ మాదిగ, కమలాపురం మండల అధ్యక్షులు కుమ్మరి నాగేశ్వరరావు మాదిగ, దళిత రత్న అవార్డ్స్ ఇవ్వడం జరిగింది. సమావేశంలో అయినవోలు మండల అధ్యక్షులు బర్ల వెంకటస్వామి, కాజిపేట్ మండల అధ్యక్షులు కాలేశ్వరం శ్రీకాంత్ మాదిగ, మాదిగ బొక్క వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి జాతీయ బి సి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి



**కల్వకుర్తి:మే5:** రేవంత్ రెడ్డి ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉండి,ప్రభుత్వ ఉద్యోగులపై ఇలా బాధ్యత రహితంగా మాట్లాడడం దారుణం అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులను కించపరుస్తూ మాట్లాడడం,ఈ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుటి వ్యక్తి పొట్టకొట్టి నాపొట్ట నింపమని ఏ ఉద్యోగి కూడా అనడు.వాళ్లకు రావాల్సిన న్యాయమైన, డిఎ ఏరియల్స్, పిఆర్సి, రిటైర్మెంట్, బెనిఫిట్,ఇంకా కొన్ని హక్కుల కోసం మిమ్మల్ని డిమాండ్ చేస్తున్నారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగులను పట్టించుకోకపోవడం వల్లే ఈ రాష్ట్ర ప్రభుత్వంలోని ఉద్యోగులు మీ పార్టీకి ఓట్లు వేసి మిమ్మల్ని గెలిపించారు.అలాంటి ఉద్యోగులకు ఈరోజు మీరు మాట్లాడే మాటలు వాళ్లకు వేదనను కలిగిస్తున్నాయి.. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి వివిధ సందర్భాలలో తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలం యింది,దివాలా తీసింది అని ప్రపంచవ్యాప్తంగా చాటింపు వేస్తున్నాడు.దాని ద్వారా ఏసంస్థ కూడా తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి రావట్లేదు.స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి మా రాష్ట్ర పరిస్థితి బాగాలేదు, మేము అప్పుల పాలయం అని చెప్పడం వలన ఈ రాష్ట్రానికి ఈగ తి పట్టింది.తెలంగాణ రాష్ట్రంలో ప్రతినెల 18500 కోట్ల బడ్జెట్ పన్నుల ద్వారా వస్తుందని చెప్తు న్నా, ముఖ్యమంత్రికి 420 హామీలు ఇచ్చినప్పుడు ఈ రాష్ట్ర బడ్జెట్ గుర్తులేదా...? హెచ్ సి యు లో భూములు అమ్మకానికి పెడితే సుప్రీంకోర్టు చివాట్లు పెట్టడంతో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అ యోమయం లో ఉన్నాడు .మీరు అనవసరంగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మ ధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రి హోదాకు తగ్గట్టుగా మాట్లాడి ఉద్యో గు లకు క్షమాపణ చెప్పాలని, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి డిమాండ్ చేశారు.

# నూతనంగా టిఫిన్ సెంటర్ ప్రారంభం



**గుర్రంపోడు: మే 5**

:గుర్రంపోడు మండల కేంద్రం లోని దేవరకొండ రోడ్డులో ఇదే మన హోటల్ రెస్టారెంట్ నందు సోమవారం నాడు చలమల్ల రాజు బ్రదర్స్ ఆధ్వర్యంలో నూతనంగా టిఫిన్ సెంటర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా వద్ద అనుభవం గల మాస్టారు చే తయారు చేయబడిన అన్ని రకాల రుచికరమైన టిఫిన్లు కేవలం 30 రూపాయలకు మాత్రమే లభిస్తాయని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి



**వరంగల్ జిల్లా: మే.05. :** ట్రేడ్- యూనియన్స్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మే 20న దేశవ్యాప్త సార్వ త్రిక సమ్మెను విజయవంతం చేయాలని డిస్టిక్ లేబర్ కమిషనర్ వినీత, కి సమ్మె నోటీసు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గన్నార రమేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, ఏఐసి సి టియు జిల్లా కార్యదర్శి అక్కనపల్లి యాదగిరి, ఏ ఐ సి టి యు జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్, మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వము కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నందున మే 20న కార్మిక సంఘాల పిలుపునిచ్చాయి 29 కార్మిక చట్టాలను తొలగించి నాలుగు లేబర్ కోడ్స్ గా కొత్త చట్టాలను తీసుకొచ్చి దేశంలో ఉన్న కార్మిక వర్గానికి అన్యాయం చేసి పెట్టుబడుదారులకు యాజమాన్లకు అనుకూలంగా చట్టాలను అమలు చేసే విధంగా ప్రయత్నం కొనసాగుతుందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా ఈ ఎస్ ఐ పి ఎఫ్ పని భద్రత హక్కులను 8 గంటల పని దినాలు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తుందన్నారు తద్వారా కార్మిక వర్గం పెట్టుబడిదారుల కనుసందాల్లో బానిసత్వంలోకి నెట్టే ప్రయత్నం అధిక ధరలు ఆకాశాన్ని అంటుతున్న ధరలను అదుపు చేయడంలో విఫలమైందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికునికి కనీస వేతనం పెంచడంలో పూను కోవడం లేదన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈ జిల్లాలో మే 20న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏం సాగర్ , ఎండి మహబూబ్ పాషా, ఐతం నాగేష్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రూ.6 టికెట్ బ్లాక్ లో రూ.210..చిరంజీవి ఇండస్ట్రీ హిట్ సినిమా..

మెగాస్టార్ చిరంజీవి, అలనాటి అందాల తార శ్రీదేవి నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం జగదేకవీరుడు అతిలోక సుందరి. తాజాగా ఈ సినిమా విడుదలై 35 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ చిత్ర నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సినిమాను రీ రిలీజ్ చేయాలని ప్లాన్ చేసింది. మే 09న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా రిలీజ్ కానుంది.ఇక సోషియో ఫాంటసీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ మూవీలో లొకేషన్స్, విజువల్స్ మరింత కొత్తగా ఈతరం ప్రేక్షకులకు చూపించేందుకు చిత్ర నిర్మాణ సంస్థ ఏకంగా రూ. 8 కోట్లు ఖర్చు పెట్టి ఈ సినిమాను 3డీ, 8కే వెర్షన్ లో రిలీజ్ చేస్తున్నారు. దీంతో భారతీయ సినిమా చరిత్రలోనే తొలిసారి ఓ పాత సినిమాను 8కే వెర్షన్ లో రిలీజ్ చేయడం ఇదే తొలిసారి



కావడం విశేషం.జగదేక వీరుడు అతిలోక సుందరి సినిమా మరో 4 రోజుల్లో అంటే మే 9వ తేదీన థియేటర్లలో రీ-రిలీజ్ కానుంది. సరిగ్గా 35 ఏళ్లకు మళ్లీ వెండితెరపై ప్రేక్షకుల ముందుకు ఈ చిత్రం వచ్చేస్తోంది. అప్పట్లో 1990 మే 9న ఈ మూవీ విడుదలైంది. ఇక ఈ మూవీ రిలీజ్ సమయానికి చిరంజీవికి ఎంత క్రేజ్ ఉందో చిత్ర నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్ ఓ పోస్టు ద్వారా వెల్లడించింది. అదేంటి అంటే.. ఈ సినిమా రూ.6 టికెట్ రూ.210కు బ్లాక్‌లో అమ్ముడై నట్లు వైజయంతి మూవీస్ సంస్థ పేర్కొంది. ఏకంగా 35 రెట్ల అధిక ధరకు బ్లాక్?లో టికెట్ టికెట్లు పలికినట్లు సమాచారం.ఇక ఈ సినిమాలోని దినక్కుతా సాంగ్ షూటింగ్ సమయంలో చిరంజివి 108 డిగ్రీల జ్వరంతో ఉన్నాడట. అయినా కూడా డ్యాన్స్ ఇర గదీసినట్లు నిర్మాత అశ్వినీదత్ చెప్పుకొచ్చారు. ఇక ఈ చిత్రం రిలీజ్ సమయంలోనూ తెలిపారు.

## హైదరాబాద్‌కు వచ్చిన కాజల్ అగర్వాల్



ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ హైదరాబాద్‌లో 'గోకులం సిగ్నేచర్ జూవెల్స్' వారి సరికొత్త షోరూమ్‌ను ఎంతో ఆకర్షణీయంగా ప్రారంభించారు. ఈ వేడుకకు నగరంలోని ప్రముఖులు, కాజల్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోతున్న కాజల్‌ను చూసేందుకు అభిమానులు పోటీపడ్డారు.షోరూమ్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ రకాలైన అత్యద్భుతమైన ఆభరణాలు సందర్శకులను కట్టిపడేశాయి. కాజల్ స్వయంగా కొన్ని ఆభరణాలను పరిశీలించి వాటి అందాన్ని కొనియాడారు. ఆమె మాట్లాడుతూ గోకులం సిగ్నేచర్ జూవెల్స్ వారి డిజైన్లు చాలా ప్రత్యేకంగా ఉన్నా యని, నాణ్యత విషయంలో వారు ఎంతో శ్రద్ధ తీసుకుంటారని అన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఒక పండుగ వాతావరణాన్ని తలపించింది. కాజల్ తన అభిమానులతో ముచ్చటించారు, వారితో ఫోటోలు దిగారు. గోకులం సిగ్నేచర్ జూవెల్స్ వారి ఈ సరికొత్త షోరూమ్ నగరంలో ఆభరణాల ప్రియులకు ఒక ప్రత్యేకమైన గమ్యస్థానంగా నిలుస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

# తెలుగువాడినని ఆ స్టార్ హీరో నాతో సినిమా చేయనున్నాడు.. ఎమోష్నలైన గోపిచంద్ మలినేని

టాలీవుడ్ లో మాస్ దర్శకుల లిస్ట్ లో ముందు వరసలో ఉంటారు డైరెక్టర్ గోపీచంద్ మలినేని. గోపీచంద్ మలినేని మాస్ రాజా రవితేజ హీరోగా నటించిన డాన్ శీను సినిమాతో దర్శకుడిగా తెలుగు సినిమారంగంలోకి ప్రవేశించాడు. దర్శకుడిగా కెరీర్ మొదలు పెట్టక ముందు అసిటెంట్ దర్శకుడిగా పలువురి దగ్గర పని చేశారు గోపిచంద్ మలినేని. ఇవివి సత్యనారాయణ, శ్రీను వైట్ల, మురుగ దాస్, శ్రీవాస్ , మెహర్ రమేష్‌లాంటి దర్శకుల దగ్గర అసిటెంట్ డైరెక్టర్ గా చేశారు గోపిచంద్ మలినేని. ఇక దర్శకుడిగా కెరీర్ మొదలు పెట్టి వరుస హిట్స్ అందుకున్నారు. మాస్ దర్శకుడిగా పేరు తెచ్చుకున్న గోపిచంద్ యాక్షన్ సినిమాలకు పెట్టింది పేరు. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు ఈ యాక్షన్ దర్శకుడి.డాన్ శీను, బాడీగార్డ్, బలుపు, పండగ చేస్కో, విన్నర్, క్రాక్, వీరసింహారెడ్డి, జాట్ సినిమాలతో వరుసగా హిట్స్ అందుకుంటూ ప్రేక్షకులను మెప్పించారు గోపిచంద్. క్రాక్ సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఆతర్వాత వచ్చిన బాలకృష్ణ వీరసింహారెడ్డి సినిమా భారీ విజయాన్ని



అందుకుంది. ఇక ఇటీవలే బాలీవుడ్ లోకి అడుగు పెట్టారు గోపిచంద్. సన్నీడియోల్ తో కలిసి జాట్ అనే సినిమా చేశారు. ఈ సినిమా కూడా విజయాన్ని అందుకుంది. ఇదిలా ఉంటే ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో గోపిచంద్ మాట్లాడుతూ.. ఓ స్టార్ హీరో తనకు నో చెప్పాడని తెలిపారు. తెలుగు దర్శకుడిని కావడంతో నాకు ఆ హీరో నో చెప్పాడు అని తెలిపారు గోపీచంద్. ఆ స్టార్ హీరో ఎవరో కాదు తమిళ్ స్టార్ హీరో దళపతి విజయ్. గోపిచంద్ వీరసింహారెడ్డి సినిమా తర్వాత దళపతి విజయ్ తో సినిమా చేయాలని అనుకున్నారట. ఈ మేరకు విజయ్‌ను కలిసి కథ కూడా చెప్పారట. విజయ్ కూడా సింగిల్ సిట్టింగ్ లోనే ఒకే చేశారట.. అయితే అప్పుడు విజయ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టనున్నారు. అయితే ఆ సమయంలో తెలుగు దర్శకుడితో సినిమా చేయడం అవసరమా అని ఎవరో విజయ్ కు చెప్పారట. అప్పటికే విజయ్ వంశీ పైడిపల్లితో వారసుడు సినిమా చేశారు. దాంతో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చే సమయంలో మరో తెలుగు దర్శకుడితో చేయకూడదని విజయ్ భావించి నో చెప్పారట.. తెలుగువాడిని అని విజయ్ నాతో సినిమా చేయనన్నారు అని చెప్తూ గోపిచంద్ ఎమోషనల్ అయ్యారు.

## 'బాలి ట్రిప్ అంతా వీల్ చైర్‌లోనే .. కనీసం స్నానం కూడా చేయలేకపోయా'..



జబర్దస్త్, శ్రీదేవీ డ్రామా కంపెనీతో పాటు పలు టీవీషోలతో బిజి బిజీగా ఉంటోంది యాంకర్ రష్మీ. అప్పుడప్పుడు కొన్ని సినిమాల్లోనూ తళుక్కుమంటోంది. అయితే ఇటీవల ఈ ముద్దుగుమ్మ తీవ్ర అనారోగ్యం పాలైంది. గత నెలలోనే రష్మీకి ఆపరేషన్ జరిగింది. భుజం నొప్పి ఎక్కువయ్యేసరికి సర్జరీ చేయించుకున్నట్లు సోషల్ మీడియాలో ఒక వీడియోను షేర్ చేసింది. అంతేకాదు వైద్యుల సూచనల మేరకు మూడు వారాలు విశ్రాంతి తీసుకోనున్నట్లు వీడియోలో తెలిపింది. అయితే ఉన్నట్లుండి అందరికీ షాక్ ఇచ్చింది అందాల యాంకరమ్మ. ఏప్రిల్ 18న ఆపరేషన్ జరగ్గా.. వారం రోజులు కూడా తిరగకుండానే ఏప్రిల్ 24న బాలి వెకేషన్ కు వెళ్లిపోయింది రష్మి. దీంతో అందరూ ఆశ్చర్యానికి లోనయ్యారు. రష్మీ ఇంత త్వరగా ఎలా రికవరీ అయ్యిందా? అని ముక్కున వేలేసుకున్నారు. అయితే ఈ బాలి ట్రిప్ ప్లాన్ రెండు నెలలకు ముందే ఫిక్స్ అయ్యిందట. దీనికి తోడు తన పుట్టిన రోజు. అందుకే అనారోగ్యంతో ఉన్నా ట్రిప్ క్యాన్సిల్ చేయకుండా తప్పక బాలి వెళ్లాల్సి వచ్చిందని రష్మీ తెలిపింది. కాగా వెకేషన్ కు వెళ్లినా అక్కడ కనీసం నడవలేకపోయిందట ఈ యాంకరమ్మ. దీంతో వీల్ చైర్ లోనే తిరుగుతూ బాలి ట్రిప్ పూర్తి చేసిందట. ఈ విషయాన్ని చెబుతూ ఇన్ స్టా గ్రామ్ లో ఒక వీడియోను షేర్ చేసింది రష్మీ. 'ట్రిప్ కి వెళ్లానన్న మాటే గానీ.. అక్కడ ఊయల ఊగడం, జంపింగ్ లు, డైవింగ్ చేయడం, ఇసుకలో ఆడుకోవడం, వాటర్ రైడ్స్ చేయడం, డ్యాన్సింగ్ లాంటివి చేయలేదు.

## హీరోయిన్‌ను అక్కడ గిల్లిన పోకిరి.. తర్వాత ఏం జరిగిందంటే



సెలబ్రిటీలకు సైతం వేధింపులు తప్పడం లేదు. సోషల్ మీడియా వేదికగా కొందరు ఆకతాయిలు వేధింపులకు గురి చేస్తుంటే.. మరికొందరు నేరుగానే ఇలాంటి పనులకు ఒడిగడుతున్నారు. సెలబ్రిటీలు పబ్లిక్‌లోకి వచ్చినప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. వారు బయటకు వచ్చినప్పుడు ఫ్యాన్స్ చేసే హడావిడి అంతా ఇంత కాదు. ఎంత సెక్యూరిటీ ఉన్న వారిని దాటుకుని వచ్చి మరీ తమ అభిమాన నటీ, నటులను కలవడానికి అభిమానులు ప్రయత్నిస్తుంటారు.స్టార్స్ ఎలాంటి పరిస్థితుల్లో ఉన్న వారితో ఫొటోలు, వీడియోలు తీసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. అయితే దీనిని కొందరు ఆకతాయిలు తమకు అను కూలంగా మార్చుకుంటున్నారు. ముఖ్యంగా హీరోయిన్స్ విషయంలో ఆకతాయిలు రెచ్చి పోతున్నారు. కొందరు ఆకతాయిలు హీరో యిన్స్‌తో అసభ్యంగా ప్రవర్తించిన ఘటనలు మనం చాలానే చూశాం.ఇటీవలే హైదరా బాద్‌లోని ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు వచ్చిన హీరోయిన్ కాజల్ ఆగర్వాల్‌కు ఇలాంటి అనుభవమే ఎదురైంది. కాజల్ దగ్గరకు వెళ్లి తన నడుము పట్టుకుని ఫొటో దిగడానికి ఓ ఆకతాయి ప్రయత్నించాడు. వెంటనే అప్రమత్తమైన కాజల్ ఏం చేస్తున్నావ్ అంటూ అతనిపై అసహనం వ్యక్తం చేసింది. ఈ ఘటన మరువక ముందే ఇలా ంటిదే మరొకటి చోటు చేసుకుంది. మలయాళ బ్యూటీ మంజు వారియర్‌కు చేదు ఘటన ఎదురైంది.మంజు వారియర్ ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్ చేయడానికి వెళ్లింది. హీరో యిన్ వస్తుందని భారీగా ప్రచారం చేయడంతో జనం పెద్ద సంఖ్యలో మాల్ దగ్గరకు వచ్చారు. కార్యక్రమం ముగించుకుని తిరిగి వెళుతున్న సమయంలో ఆమె కారు వద్దకు భారీగా అభిమానులు చేరుకున్నారు. ఆ సమయంలో కొందరు గిల్లారు.

# నాది అది కూడా తిను..నటి దివి వద్య షాకింగ్ కామెంట్స్

సోషల్ మీడియా వచ్చిన తరువాత తారతమ్యాలు లేకుండా పోయాయి. ఎక్కడ నుంచైనా ఎవరితోనైనా నేరుగా మాట్లాడే సౌలభ్యం అందరికి దక్కింది. ముఖ్యంగా సెలబ్రిటీలతో డైరెక్టుగానే కనెక్ట్ అయ్యే అవకాశం అభిమానులకు దక్కుతుంది. అయితే సోషల్ మీడియా ద్వారా తమ అభిమాన హీరో, హీరోయిన్లతో మాట్లాడే వారు కొందరైతే.. మరి కొందరు సోషల్ మీడియాను మిస్ యూజ్ చేస్తున్నారు. ఇలాంటి వారి వల్ల హీరోయిన్లు, సీనియర్ యాక్టర్స్ ఇబ్బంది పడిన సందర్భాలు చాలానే ఉన్నాయి.

తాజాగా ఇలాంటి ఘటనే యాక్టర్ అయిన నటి దివి వద్యకు ఎదురైంది. దీనిపై పూర్తి వివరాల్లోకి వెళ్తే.. నటి దివి వద్య అందే గుర్తు పట్టని వారుండరు. బిగ్‌బాస్ రియాల్టీ షోతో ఫుల్ పాపులారిటీని సొంతం చేసుకుంది. ముందు కొన్ని సినిమాలు చేసినప్పటికి రాని గుర్తింపు బిగ్‌బాస్ ఒక్క షోతో వచ్చింది. మహేష్ బాబు మహర్షి, చిరంజీవి గాడ్ ఫాదర్ వంటి సినిమాల్లో నటించింది. మంచి హైట్ ,ఫిజిక్ దివి సొంతం. హీరోయిన్ మెటీరియల్ అయినప్పటికీ పెద్దగా అవకాశాలు రావడం లేదు. బిగ్ బాస్ ఇచ్చిన పాపులారిటీతో దివి కొన్ని వీడియో సాంగ్స్, వెబ్ సిరీస్‌లో నటించింది.అయితే ఏవి కూడా అనుకున్న రేంజ్‌లో మాత్రం గుర్తింపు తీసుకురాలేదు. ఇప్పటికీ సరైనా బ్రేక్ కోసం చూస్తోంది




ఈ తెలుగు అందం. దివి ఆ మధ్య నటించిన లంబసింగి సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రస్తుతం ఫొటో షూట్‌లతో హల్ చల్ చేస్తుంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫొటోలపై ఓ నెటిజన్ అసభ్యకరంగా మాట్లాడాడు. ఏం ఉన్నావే బాబు, ఒకసారి అయినా నీ ఉలిలి తాగాలని కామెంట్ పెట్టాడు. ఈ కామెంట్‌పై ఘాటుగా రియాక్ట్ అయినా దివి , అయితే నా షిట్ కూడా తిను అంటూ కౌంటరిచ్చింది.దీనిపై రియాక్ట్ అయిన నెటిజన్ అది కూడా ఇష్టమే అంటూ స్పందించాడు. దీనిని బట్టి సెలబ్రిటీలకు సోషల్ మీడియాలో వేధింపులు ఎలా ఉంటున్నాయో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం దివి వద్య చేసిన కామెంట్ నెట్టింట వైరల్‌గా మారింది.

# పట్టాలెక్కనున్న వెంకీ త్రివిక్రమ్ మూవీ.. రిలీజ్ డేట్ ఎప్పుడంట

టాలీవుడ్ సీనియర్ హీరో, విక్టరీ వెంకటేష్ ప్రస్తుతం ఫుల్ జోష్ లో ఉన్నారు. రీసెంట్ గానే అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఆయన నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా రిలీజ్ అయ్యి భారీ హిట్ అందుకుంది. రీజనల్ ఫిల్మ్ గానే వచ్చి ఏకంగా 300 కోట్ల రూపాయిల గ్రాస్ వసూళ్లను రాబట్టింది ఆ మూవీ. దీంతో ఫ్యామిలీ ఆడియన్స్ లో తన స్టామినా ఏంటో మరోసారి నిరూపించాడు వెంకీ. ఈ మూవీలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్ గా నటించారు. దీంతో మళ్లీ సంక్రాంతికి సంక్రాంతికి మళ్లీ వస్తున్నాం అనే పేరుతో సినిమా చేస్తామని కూడా ప్రకటించారు.అయితే సినీ వర్గాల్లో నడుస్తున్న డిస్కషన్ ప్రకారం.. స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ తో వెంకటేశ్ సినిమా చేయబోతున్నారని అంటున్నారు. గతంలో వెంకటేష్ హీరోగా నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి వంటి చిత్రాలకు త్రివిక్రమ్ స్టోరీ, స్క్రీన్ ప్లే అందించారు. ఆ చిత్రాలు బ్లాక్ బాస్టర్స్ గా నిలిచాయి. దాంతో వీరి కాంబినేషన్



లో మళ్లీ ఎప్పుడూ మూవీ ఉంటుందా అని అభిమానులు తెగ ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు మాత్రం ఓ సినిమాని సెట్స్ మీదకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారట. త్రివిక్రమ్ శ్రీనివాస్ అల్లు అర్జున్ తో సినిమా చేయాల్సి ఉండగా.. స్క్రిప్ట్ చాలా వరకు పూర్తి కాకపోవడంతో ముందుగా అట్లీ సినిమాని మొదలు పెట్టబోతున్నాడు బన్నీ. ఆ చిత్రం పూర్తి అయ్యే లోపు.. వెంకటేష్ తో సినిమా పూర్తి చేయడానికి ప్లానింగ్ చేస్తున్నాడట మాటల మాంత్రికుడు. ఇప్పటికే వీళ్లిద్దరు రెండు మూడు సార్లు స్టోరీ సిట్టింగ్స్ కూడా వేశారని.. నువ్వు నాకు నచ్చావ్' లాంటి సబ్జెక్టు ని సిద్ధం చేశారని టాక్ నడుస్తోంది. ఒక ఎంటర్టైన్మెంట్ స్క్రిప్టును రెడీ చేశారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఇక ఈ స్క్రిప్ట్ కూడా వెంకటేష్ కు నచ్చిందని దాంతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలుస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ జూన్ లో మొదలు పెట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అంతే కాకుండా ఆ సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయబోతున్నట్లు ప్రచారం నడుస్తోంది. వెంకటేష్ కు ఉన్న ఫ్యామిలీ ఫ్యాన్ ఫాలోయింగ్ దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు.

## విజయ్‌కు బిగ్ షాక్..ఆ హీరోతో పెళ్లికి సిద్ధమైన త్రిష



హీరోయిన్ త్రిష క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 20 ఏళ్లుగా హీరోయిన్‌గా నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో త్రిష నటించింది. ముఖ్యంగా తెలుగులో టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. మహేష్ బాబు, ప్రభాస్, చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ వంటి టాప్ హీరోల సరసన నటించి తన పాపులారిటీని మరింత పెంచుకుంది. యంగ్ హీరోయిన్స్ ఎంట్రీ ఇవ్వడంతో త్రిష హవా తగ్గిపోయింది.అయితే త్రిష ఇటీవలే మళ్లీ వరుస సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా మారింది. పొన్నియర్ సెల్వం రెండు పార్ట్‌ల్లో అలరించిన త్రిష, తమిళ స్టార్ హీరో విజయ్ , లోకేష్ కనకరాజ్ కాంబినేషన్‌లో తెరకెక్కిన లియో సినిమాలో హీరోయిన్‌గా నటించింది. లియో సినిమా సక్సెస్ తో త్రిష డిమాండ్ పెరిగిపోయింది. ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో బిజీ బిజీ అయిపోయింది బ్యూటీ. సౌత్ స్టార్ హీరోలుగా వెలుగు వెలుగుతున్న చిరంజీవి, విజయ్, అజిత్, కమల్, మోహన్ లాల్ సినిమాలలో నటిస్తూ బిజీ అయిపోయింది త్రిష. చిరుతో విశ్వంభర సినిమాలో నటిస్తోంది బ్యూటీ.సూర్య కొత్త సినిమాలో కూడా త్రిషనే హీరోయిన్‌గా తీసుకున్నారు. త్రిష తన అందంతో ప్రేక్షకులను మంత్రముగ్దులను చేస్తోంది. 41 ఏళ్ల వచ్చినప్పటికీ తన అందంతో ప్రేక్షకులను మంత్రముగ్దులను చేస్తోంది. ఇదిలా ఉంటే త్రిష పెళ్లికి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. తమిళ స్టార్ హీరో విజయ్‌ను త్రిష పెళ్లి చేసుకోబోతున్నారంటూ గత కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి.దానికి తగ్గట్టుగా వీరిద్దరు కలిసి పలుమార్లు దర్శనం ఇచ్చారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861